WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
గురువారం, 15 మే 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 136
పేజీలు: 08 | వెల: రూ.2:00




## నీరజ్ చోప్రాకు విశిష్ట గౌరవం

టెరిటోరియల్ ఆర్మీలో లెఫ్టినెంట్ కల్నల్ హెూదా

న్యూఢిల్లీ, మే14 (సాక్ష్యం): భారత జావెలిన్ త్రో స్టార్, ఒలింపిక్ స్వర్ణ పతక విజేత నీరజ్ చోప్రా అరుదైన గౌరవం దక్కింది. భారత ప్రాదేశిక సైన్యం (టెరిటోరియల్ ఆర్మీ) అతడికి గౌరవ లెఫ్టినెంట్ కల్నల్ హెూదాను ప్రదానం చేసింది. ఈ నియామకం ఏప్రిల్ 16 నుంచి అమల్లోకి వచ్చినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. భారత

మిగతా 2 లో..



## కెసిఆర్ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం

కాంగ్రెస్‌లో విలీనం కానున్న బీఆర్ఎస్
జూన్ 2 లేదా 9న ముహూర్తం
ఎన్‌విఎస్ ప్రభాకర్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,మే14(సాక్ష్యం): కెసిఆర్ సిఎంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడబోతోందని తెలంగాణ బిజెపి ఉపాధ్యక్షుడు, మాజీ ఎంఎల్ఎ ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య డీల్

మిగతా 2 లో..



## 52వ సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్

ప్రమాణ స్వీకారం చేయించిన రాష్ట్రపతి

పాల్గొన్న ఉపరాష్ట్రపతి, మాజీ రాష్ట్రపతి, ప్రధాని

2005లో శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి

### సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా గవాయ్ విశేష సేవలు

న్యూఢిల్లీ, మే14 (సాక్ష్యం): న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయ్ భారత ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. మాజీ సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా స్థానంలో బుధవారం 52వ సీజేఐ బీఆర్ గవాయ్ బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జస్టిస్ బీఆర్ గవాయ్ చేత ప్రమాణం చేయించారు. సీజేఐగా బీఆర్ గవాయ్ ప్రమాణ స్వీకారం

మిగతా 2 లో..

## బీఎస్ఎఫ్ జవాన్ అప్పగింత

- ఇండియన్ ఆర్మీ హుంకారానికి తలొగ్గిన పాక్
- గొప్ప మనసు చాటుకున్న భారత్..
- పాక్ రెంజర్‌ను వదిలేసిన ఇండియన్ ఆర్మీ

న్యూఢిల్లీ, మే14 (సాక్ష్యం): భారత్, పాక్ ల మధ్య కాల్పుల విరమణ అంగీకారం



నడుస్తుంది. ఈ క్రమంలో.. భారత్ జవాన్..పూర్ణమ్ కుమార్ షా.. 2025 ఏప్రిల్ 23న అనుకోకుండా బోర్డర్ దాటడంతో పాక్ రేంజర్స్ పూర్ణమ్ షాను అదుపులోకి తీసుకున్నారు. అప్పటి నుంచి ఇండియన్ ఆర్మీ పాక్ తో చర్చలు జరుపుతుంది. ఈ నేపథ్యంలో.. పాక్ రేంజర్ల అదుపులో ఉన్న %దీూఖీ% జవాన్ పూర్ణమ్ కుమార్ షాను భారత్ కు అప్పగించారు. బీఎస్ఎఫ్.. జవాన్ పూర్ణమ్ సాహును అటారీ బార్డర్ వద్ద సరిహద్దు దళాలకు పాక్ అప్పగించింది. దీన్ని బీఎస్ఎఫ్ అఫిషియల్ గా తెలిపింది. బీఎస్ఎఫ్ 182 క బెటాలియన్ కు చెందిన పూర్ణమ్.. పంజాబ్ లోని ఫిరోజ్ పూర్ సెక్టార్ లో.. విధులు నిర్వర్తిస్తున్నారు. ఆయన ఏప్రిల్ 23న సరిహద్దు వద్ద కొంత మంది రైతులతో కలిసి గస్తీ కాస్తుండగా.. అస్వస్థతకు గురయ్యాడు.

మిగతా 3 లో..

# పేకమేడల్లా కూలుతున్న ప్రాజెక్టులు

గత పాలకుల తప్పిదాలతో తీరని నష్టం

తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వామ్యులు కండి

సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

జలసౌధలో ఇంజనీర్లకు నియామక పత్రాల అందజేత



హైదరాబాద్,మే14(సాక్ష్యం): గత పాలకుల తప్పిదాల వలన ప్రాజెక్టులు పేకమేడల్లా కూలుతున్నాయని, ఏ ప్రాజెక్టు ఎప్పుడు కూలుతుందో అర్థం కాని పరిస్థితి ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కానీ కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టులు ఇప్పటికీ చెక్కు చెదరడం లేదని తెలిపారు. నీళ్లకోసం ఎంత పరితపించామో తెలుసని.. తెలంగాణ ప్రజల అతి పెద్ద సెంటిమెంట్ నీళ్లేనని, యుద్ధ ప్రాతిపదికన ప్రాజెక్టులన్నీ పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీళ్లందిస్తామని చెప్పారు. జలసౌధలో ఏర్పాటు- చేసిన కొలువుల జాతర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం.. 400 మంది ఇంజనీర్లకు నియామక పత్రాల అందజేశారు. ఈ, జేటీవో పోస్టులకు ఎంపికైన వారికి సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఉద్యోగాలు సంపాదించిన అందరికీ అభినందనలు తెలిపిన సీఎం.. ఈ ఉద్యోగాలు నెల నెలా జీతాలు తీసుకునే ఉద్యోగాలు కావని అన్నారు. ఎంపికైన ఉద్యోగులు తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఉద్యోగాలకు ఎంపికైన వారు వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చినవారేనని, రైతులను ఆత్మ గౌరవంతో బతికేలా చూస్తున్నామని చెప్పారు. చిత్తశుద్ధితో పని చేసి తెలంగాణ పునర్నిర్మాణంలో కీలక భాగస్వామ్యం కావాలని సూచించారు.

మిగతా 2 లో..



## వరంగల్‌లో అందాల అతివల సందడి

సంప్రదాయ చీరకట్టులో బతుకమ్మ ఆడిన మగువలు

వరంగల్‌లో చారిత్రక కట్టడాల సందర్శన

వరంగల్,మే14(సాక్ష్యం): మిస్ వరల్డ్ కంటెస్టంట్లు- వరంగల్‌లో సందడి చేశారు. వివిధ దేశాలకు చెందిన సుందరాంగులు బుధవారం వరంగల్ చేరుకున్నారు. బుధవారం సాయంత్రం వరంగల్ చేరుకున్న వీరికి అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. వరంగల్ హరిత హోటల్‌లో బస చేసిన వీరు, సంప్రదాయ చీరకట్టులో హోటల్ ముందు బతుకమ్మ.. బతుకమ్మ ఉయ్యాలో..బంగారు బతుకమ్మ ఉయ్యాలో..అని పాటలుపాడుతూ బతుకమ్మ ఆడారు. ప్రపంచ సుందరీమణుల రాకతో వరంగల్ లో కోలాహలం

మిగతా 2 లో..

## చైనా మ్యాపులో అరుణాచల్

- పలు గ్రామాలకు చైనా పేర్లు
- డ్రాగన్‌కు భారత్ ఘాటు హెచ్చరిక

న్యూఢిల్లీ,మే14(సాక్ష్యం): అరుణాచల్ ప్రదేశ్ అంశంలో చైనా వ్యవహరిస్తున్న తీరును భారత్ మరోసారి ఖండించింది. ఆ రాష్ట్రాన్ని తమ మ్యాప్‌లో చైనా చూపించుకుంటున్నది. ఇక అరుణాచల్‌లోని పేర్లను కూడా చైనా మార్చేసింది. కొత్తగా పేర్లు పెట్టడాన్ని భారత్ తీవ్రంగా వ్యతిరేకించింది. దీనిపై కేంద్ర విదేశాంగ శాఖ స్పందించింది. ఇదో వ్యర్థ ప్రయత్నమని పేర్కొన్నది. అరుణాచల్ ప్రదేశ్ తమ దేశ భూభాగమని ఇండియా

మిగతా 3 లో..

## నేటినుండి కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు..

- 12 ఏళ్ల తరువాత జరుగుతున్న పుష్కరాలు
- పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి
- రూ.25 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం
- హారతి కార్యక్రమాన్ని ప్రారంభించనున్న సిఎం
- పుణ్యస్నానం చేయనున్న సిఎం రేవంత్
- సరస్వతి పుష్కరాలకు ఆర్టీసీ సన్నద్ధం



కాళేశ్వరం, మే14 (సాక్ష్యం): జయశంకర్ భూపాలపల్లి కాళేశ్వరంలో నేటి నుంచి ఈ నెల 26వ తేదీ వరకు సరస్వతి నది పుష్కరాలు జరగనున్నాయి. 12 ఏళ్లకోసారి నిర్వహించే ఈ పుష్కరాలు ఈ ఏడాది నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పుష్కరాలకు తెలంగాణతో పాటు ఏపీ, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్ణాటక నుంచి కూడా ఆ భక్తులు అధిక సంఖ్యలో

మిగతా 2 లో..




## 21రోజుల్లో 31మంది మావోయిస్టులు మృతి

- కర్రెగుట్టలో కొనసాగుతున్న ఆపరేషన్ కగార్
- సీఆర్‌పీఎఫ్ డీజీ, ఛత్తీస్‌గఢ్ డీజీపీ వెల్లడి

హైదరాబాద్, మే14 (సాక్ష్యం): ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దు కర్రెగుట్టలో జరిగి భారీ నక్సల్ ఆపరేషన్స్‌లో మావోయిస్టులకు భారీగానే ఎదురుదెబ్బ తగిలింది. ఆపరేషన్ కగార్ పేరుతో చేపట్టిన ఆపరేషన్‌లో భద్రతా దళాలు 31మంది నక్సలైట్లను హతమార్చినట్లు ఛత్తీస్‌గఢ్ పోలీసులు, సీఆర్‌పీఎఫ్ అధికారులు తెలిపారు. బుధవారం బీజాపూర్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆపరేషన్‌కు సంబంధించిన విషయాలు వెల్లడించారు. ఈ సమావేశంలో సీఆర్‌పీఎఫ్ డీజీ, ఛత్తీస్‌గఢ్ డీజీపీ పాల్గొన్నారు.'కర్రెగుట్ట కొండలు చుట్టూ ఏప్రిల్ 21న ఆపరేషన్ కగార్ పేరుతో దీనిని ప్రారంభించాం. దాదాపు 21 రోజులు పాటు జరిగిన భారీ ఆపరేషన్‌లో దాదాపు 20,000మంది సిబ్బంది పాల్గొన్నారు. ఛత్తీస్‌గఢ్ పోలీసులు, సీఆపీఎఫ్ సిబ్బంది ఉన్నారు. మే 11న ఆపరేషన్‌ను విరమించుకున్నాం. ఈ భారీ ఆపరేషన్‌లో మొత్తం 21 ఎన్ కౌంటర్లు జరిగాయి. 16మంది

మిగతా 3 లో..

## మరో సెమీ కండక్టర్ యూనిట్‌కు కేంద్ర క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్

- ఉత్తరప్రదేశ్ లోని జెవార్‌లో ఆరో యూనిట్ ఏర్పాటు
- ఫాక్స్‌కాన్ , హెచ్‌సీఎల్ సంయుక్తంగా ప్లాంట్ ఏర్పాటు
- కేంద్ర మంత్రి అశ్వినీ వైష్టవ్ వెల్లడి

న్యూఢిల్లీ, మే14 (సాక్ష్యం): సెమీ కండక్టర్ల విషయంలో దేశ స్వావలంబన సాధించే దిశగా కేంద్రం ముందుడు వేసింది. మరో సెమీ కండక్టర్ యూనిట్ ఏర్పాటుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రూ.3,707 కోట్ల పెట్టుబడితో ఉత్తరప్రదేశ్ లోని జెవార్‌లో ఆరో యూనిట్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.



ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి రంగంలో ప్రపంచ ప్రసిద్ధి గాంచిన హెూన్ హాయ్ టెక్నాలజీ గ్రూప్‌నకు చెందిన ఫాక్స్‌కాన్ , హెచ్‌సీఎల్ సంయుక్తంగా ఈ సెమీకండక్టర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నాయని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్టవ్ తెలిపారు. ఇది మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ఆటోమొబైల్స్ ఇతర పరికరాల కోసం డిస్‌ప్లే డ్రైవర్ చిప్‌లను తయారు చేస్తుందని పేర్కొన్నారు. సెమీ కండక్టర్ల రంగాన్ని మరింత ప్రోత్సహించే క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఈ సెమీకండక్టర్ యూనిట్ నిర్మాణంతో దాదాపు 2 వేల మందికి ఉపాధి లభిస్తుందని అన్నారు. సెమీ కండర్టర్ యూనిట్లలో నెలకు 3.6 కోట్ల చిప్‌లను ఉత్పత్తి చేస్తామని పేర్కొన్నారు. కండక్టర్లకు వాడే పరికరాలు కూడా భారత్‌లో తయారు చేయడానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం దాదాపు 60 శాతం సెమీకండక్టర్ల పరికరాలను అమెరికా కంపెనీలే ఉత్పత్తి చేస్తున్నట్లు తెలిపారు.

## టర్కీ మార్బుల్స్ దిగుమతి నిలిపివేత

న్యూఢిల్లీ, మే14 (సాక్ష్యం): భారత-పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో, పాకిస్థాన్‌కు మద్దతుగా నిలుస్తున్న టర్కీకి వాణిజ్యపరంగా గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే పుణేలోని వ్యాపార వర్గాలు టర్కీ నుంచి యాపిల్స్ దిగుమతులను నిలిపివేయగా... అదే కోవలో రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ మార్బుల్ వ్యాపారులు టర్కీ

మిగతా 3 లో..

## సింధూ జలాల ఒప్పందంపై పునఃపరిశీలించండి

చర్చలకు సిద్ధమని భారత ప్రభుత్వానికి పాక్ లేఖ

న్యూఢిల్లీ, మే14 (సాక్ష్యం): సింధూ నదీ జలాల ఒప్పందం విషయంలో ఇదివరకు దూకుడుగా వ్యవహరించిన పాకిస్థాన్ వైఖరిలో మార్పు వచ్చినట్లు కనిపిస్తోంది. ఒప్పందాన్ని నిలిపివేస్తే ఎదురయ్యే తీవ్ర

మిగతా 3 లో..

## పేదల జీవితాలతో చెలగాటమా!?

- రాహుల్‌జీ.. మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుందా?
- మిస్ వరల్డ్ పోటీదారుల కోసం మూర్ఖపు చర్య
- నిరుపేదల గుడిసెలు, షాపులు కూల్చివేయడం ఏంటి??
- బుల్డోజర్లతో పేదల ఇండ్లు కూల్చివేస్తున్నారు
- మీకు బుల్డోజర్ కంపెనీలతో రహస్య ఒప్పందం ఉందా?
- 200 కోట్ల రూపాయలకు పైగా ప్రజా ధనాన్ని వృథా ఖర్చు
- కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్, మే14 (సాక్ష్యం): మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ వరంగల్, ములుగు జిల్లాల పర్యటనకు రానున్నారని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన చర్యలు ప్రజాగ్రహానికి గురిచేస్తున్నాయి. ప్రతిపక్ష బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి బుల్డోజర్ కంపెనీలతో రహస్య ఒప్పందం ఉందా? అని రాహుల్ గాంధీని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. రోజువారీ కూలి పనులు చేసుకుని జీవించే నిరుపేద ప్రజల ఇండ్లతో పాటు వారి జీవనోపాధిని నాశనం చేయడానికి నిరంతర



మిగతా 2 లో..

# సంపాదకీయం

## కాల్పుల విరమణతో మోడీ ఇమేజ్ పెరిగిందా?.. తగ్గిందా!

పాకిస్తాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం ప్రధాని మోడీ రాజకీయ ఇమేజ్‌ను ప్రభావితం చేసిందా అన్న చర్చ దేశ ప్రజల మధ్య తీవ్రంగా సాగుతోంది. ఆపరేషన్ సిందూర్, బాలాకోట్ దాడులతో ఉగ్రవాద వ్యతిరేక యోధుడుగా ఇమేజ్‌ని సొంతం చేసుకున్న మోడీ ఇప్పుడు ఎందుకిలా చేశారు అనే ప్రశ్న అందరి మదిలో మెదులుతోంది. ఆపరేషన్ సిందూర్ తో పాకిస్తాన్ ఎంతగానో బెదిరిపోయింది. అది అనివార్యంగా చర్చలకు వచ్చేలా చేసింది. అయితే, యుద్ధ క్షేత్రంలో దాయది పై పూర్తిగా పై చేయి సాధించిన భారత్.. మరోమారు అది వికృత చేష్టలకు పాల్పడకుండా ఎలాంటి ఒప్పందాలు లేకుండానే కాల్పుల విరమణకు ఎందుకు ఒప్పుకుంది అనేది ప్రశ్న. ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్తాన్‌ని భయపెట్టగలిగాము..కానీ అది ఎంత కాలం అనే ప్రశ్న అనివార్యంగా వస్తుంది. ఒకవైపు, కాల్పుల విరమణ.. మరోవైపు పాకిస్తాన్ ఎప్పటిలాగే ఎల్ఓసీ వద్ద తన కుక్కబుద్ధి ప్రదర్శన. అది మళ్లీ భారత్ వైపు కన్నెత్తి చూడకుండా చేసేందుకు అందివచ్చిన అవకాశాన్ని భారత్ ఎందుకు వదులుకుంది? ఏ ఒత్తిడులకు తలొగ్గి కాల్పుల విరమణకు ఒప్పుకుందో ప్రధాని మోడీ ప్రజలకు చెప్పాలంటూ ప్రతిపక్షాలు నిలదీస్తున్నాయి. కాల్పుల విరమణ ఒప్పందం రాజకీయ రాజీగా విమర్శలు ఎదుర్కొంటోంది. అయితే ఈ నిర్ణయం మోడీ దీర్ఘకాల వ్యూహాత్మక దృష్టిని ప్రతిబింబిస్తుందని అధికార వర్గాలు అంటున్నాయి. కానీ దీనిని అర్థం చేసుకునే స్థితిలో ఇప్పుడు భారత ప్రజలు ఉన్నారా? విమర్శకులు కూడా ఈ నిర్ణయాన్ని మోడీ స్ట్రాంగ్ మ్యాన్ ఇమేజ్‌కు ఎదురుదెబ్బగా చూస్తున్నారు. పాకిస్తాన్ బలహీనత, అంతర్జాతీయ ఒత్తిడి ఈ ఒప్పందానికి దారితీశాయనేది బహిరంగ రహస్యం. ఏదేమైనా, ఆపరేషన్ సిందూర్ తో ప్రధాని మోడీ ఇమేజ్ ఒక్కసారిగా పైకెళ్లి, ఆ తర్వాత ఆయన భక్తులు కూడా ఉస్సూరుమనే పరిస్థితి ఏర్పడిందనేది కళ్లముందు కనిపిస్తున్న నిజం. వారే కాదు, రాజకీయ నాయకులు, విద్యావేత్తలు, మేధావులు, రక్షణ రంగ నిపుణులు, కళాకారులు, జర్నలిస్టులు ఇలా ప్రతీ ఒక్కరూ తీవ్ర నిరాశకు లోనయ్యారు. దీంతో ఆత్మరక్షణలో పడిన ప్రధాని మోడీ డ్యామేజీ కంట్రోల్‌కు దిగినట్టు కనిపిస్తోంది. సోమవారం జాతినుద్దేశించి ప్రసంగించడం, ఆ మరుసటి రోజే పంజాబ్‌లోని ఆదంపూర్ ఎయిర్‌బేస్‌ను సందర్శించడం ఇందులో భాగమేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ‘కాల్పుల విరమణ’పై ఆగ్రహంతో ఉన్న వారిని తన ప్రసంగంతో దారికి తెచ్చుకోవాలని ప్రధాని మోడీ ఎంతో ప్రయత్నించారు. భావోద్వేగపూరిత సంభాషణలతో స్పీచ్‌ను కొనసాగించారు. అయితే, ప్రజలు, మేధావులు మోడీ నోటివెంట వినాలనుకొన్నది సెంటిమెంట్ స్పీచ్ కాదు. ‘కాల్పుల విరమణ’ నిర్ణయాన్ని ఎందుకు, ఏ పరిస్థితుల్లో అంగీకరించాల్సి వచ్చిందన్న దానిపైనే అందరి ఆసక్తి నెలకొంది. అయితే, తన ప్రసంగంలో ఆ విషయాన్నే మోడీ దాటవేశారు. ‘ట్రంప్ వాణిజ్య బెదిరింపుల వ్యాఖ్యల’పై కూడా ఆయన స్పందించలేదు. దీంతో మోడీ వైఖరిపై అందరూ మండిపడ్డారు. ప్రసంగం నిస్తేజంగా ఓ ప్రహసనంలా సాగిందని ధ్వజమెత్తారు. జాతినుద్దేశించి మాట్లాడటం పార్లమెంట్ సమావేశాలకు ప్రత్యామ్నాయం కాదని, బాధ్యతల నుంచి ప్రధాని తప్పించుకోలేరని ప్రముఖ జర్నలిస్ట్ రాజు పార్లేకర్ వంటి వారు బహిరంగంగానే విమర్శించారు. ‘ట్రంప్ వాణిజ్య వ్యాఖ్యల’పై తన ప్రసంగంలో ఒక్కమాట కూడా ప్రధాని ఎత్తలేదు. అయితే, ప్రసంగం అయ్యాక.. అమెరికాతో చర్చల్లో వాణిజ్యం ప్రస్తావనే రాలేదంటూ కేంద్ర ప్రభుత్వ వర్గాలు ఓ మొక్కుబడి ప్రకటనను విడుదల చేశాయి. దీంతో నెటిజన్లు మరింతగా మండిపడ్డారు. మొత్తంగా తన ప్రసంగం కూడా ప్రభావం చూపలేదని గ్రహించిన ప్రధాని మోడీ మంగళవారం పంజాబ్‌లోని ఆదంపూర్ ఎయిర్‌బేస్‌ను సందర్శించి జవాన్లతో ముచ్చటించారు. పనిలోపనిగా సైనికుల్లో ధైర్యాన్ని నింపేలా ప్రసంగించారు. భారత ఆడపడుచుల సిందూరం తుడిచిన వారి నట్టింట్లోకి వెళ్లి మరీ నాశనం చేశామంటూ మాట్లాడారు. భారత్‌ను, ప్రజలను రక్షించుకోవడానికి ఎంత పెద్ద నిర్ణయమైనా తీసుకొంటామన్నారు. ఐతే, ఈ పర్యటన కూడా బెడిసికొట్టినట్టే కనిపిస్తోంది. జవాన్లతో మోడీ చేసిన వ్యాఖ్యలపై కూడా నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. ‘పహల్గాం మహిళల సిందూరాన్ని దూరం చేసిన ఉగ్రవాదులను, వారిని ఎగదోసిన పాక్‌ను విడిచిపెట్టడమేనా మీరు చెప్తున్న ఆ పెద్ద నిర్ణయం’ అంటూ నెటిజన్లు మోడీ వీడియోను ట్యాగ్ చేస్తూ ఎద్దేవా చేస్తున్నారు. యుద్ధానికి ముందు లేదా యుద్ధం జరుగుతున్నప్పుడు నాయకుడు అనే వాడు సైన్యంలో ధైర్యాన్ని నూరిపోయడం చూశాంగానీ, యుద్ధం పూర్తయ్యాక వెళ్లడమేంటని మోడీని ఉద్దేశిస్తూ వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. లైవ్ స్ట్రీమింగ్, యూట్యూబ్, ఎఫ్‌బీ, ఎక్స్ లైవ్ వీడియోల్లో మోడీ ప్రసంగాల కు వ్యూయర్‌షిప్ భారీగా తగ్గింది. మరోవైపు, ’కాల్పుల విరమణ’ నిర్ణయంపై నెటిజన్లు మోడీ సర్కారుపై విమర్శలు చేయడం .. ఇంతలో ’మాదే విజయమ’ని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రకటించటం జరిగిపోయాయి. పాక్ సైనికులు మిఠాయిలు పంచుకొంటూ సంబురాలు చేసుకొన్న వీడియోలు వైరల్‌గా మారాయి. దీంతో మోడీ ప్రభుత్వంపై విమర్శల తీవ్రత మరింత పెరిగింది. ఇంటా బయటా ముప్పేట దాడి పెరుగుతుండటం, ఇంతలోనే ’కాల్పుల విరమణ’ నిర్ణయాన్ని పక్కనబెట్టి సరిహద్దుల్లో పాక్ మళ్లీ డ్రోన్ల దాడులతో కవ్వింపులకు పాల్పడుతుండటంతో ఎన్డీయే ప్రభుత్వం ఉక్కిరిబిక్కిరి అయ్యింది. డ్యామేజీ కంట్రోల్ చేసుకోకుంటే పరిస్థితి చేజారే ప్రమాదమున్నదని గ్రహించిన ప్రధాని మోడీ జాతినుద్దేశించి ప్రసంగించారు. అయితే, అంతకు ముందే లైన్‌లోని వచ్చిన ట్రంప్.. వాణిజ్యం ఆపేస్తానని బెదిరించడంతోనే భారత్-పాక్ కాల్పుల విరమణకు ఒప్పుకొన్నాయని బాంబు పేల్చారు. దీంతో మోడీ సర్కారు తీవ్ర ఇరకాటంలో పడింది. మొత్తంగా ’కాల్పుల విరమణ’ ప్రకటన, దాని తదనంతర పరిణామాలపై ప్రధాని మోడీ ఆత్మరక్షణలో పడి ఇమేజ్ మేకోవర్ కోసం ప్రయత్నిస్తున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఆ ప్రయత్నాలు కూడా విఫలమవుతున్నాయని చెప్తున్నారు. రాబోవు రోజులలో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయో వేచి చూడాలి.

# పేకమేడల్లా కూలుతున్న ప్రాజెక్టులు



మొదటిపేజీ తరువాయి..

అలాగే ప్రాజెక్టుల నాణ్యత విషయంలో ఇంజినీర్లు ఎవరి



ఒత్తిళ్లకు లొంగవద్దని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రాజెక్టుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రానికి ఎప్పుడూ ప్రాధాన్యత ఇచ్చింది. స్వాతంత్ర్యం వచ్చిన తొలి నాళ్లలోనే ఏపీలో భారీ ప్రాజెక్టులకు నెహ్రూ శంకుస్థాపన చేశారు. నెహ్రూ శంకుస్థాపన చేసిన నాగార్జునసాగర్, శ్రీశైలంతోనే మనకు నీళ్లు అందుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం 50, 60 ఏళ్ల క్రితం నిర్మించిన ప్రాజెక్టులే ఈనాటికి మనకు నీళ్లు ఇస్తున్నాయి. నాగార్జున సాగర్, శ్రీరామ్‌సాగర్ ఎస్సారెస్పీ వరదలు, ఉపద్రవాలను తట్టు-కుని నిలబడ్డాయి. రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టిన కాళేశ్వరం మాత్రం మూడేళ్లలోనే కూలింది. కట్టిన మూడేళ్లలోనే కూలిన ప్రాజెక్టు ప్రపంచంలో మరెక్కడా లేదు. రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరంతో అదనంగా వెయ్యి ఎకరాలకు కూడా నీరు అందలేదు. కనీసం మట్టి పరీక్షలు కూడా చేయకుండా ప్రాజెక్టు నిర్మించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌దని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఎస్ఎల్‌బీసీ, సీతారామ, దేవాదుల, నెట్టెంపాడు, సమ్మక్క సారక్క ప్రాజెక్టులను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని పూర్తి చేస్తామన్నారు. గ్రూప్-1 నియామకాలు అడ్డుకోవడం వెనుక ఉన్న రాజకీయ నాయకులు ఎవరో ప్రజలకు తెలుసన్నారు. త్వరలోనే గ్రూప్స్ నియామకాలు పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్‌లో అందాల అతివల సందడి



మొదటిపేజీ తరువాయి..

మొదలైంది. హరిత హోటల్ దగ్గర అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు లావణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే వారికి స్వాగతం పలికారు.అనంతరం 22 మంది సుందరీమణులు వేయిస్తంభాల గుడి, ఖిలా వరంగల్ ను సందర్శించారు. ఆ తర్వాత ములుగు జిల్లా రామప్పకు చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర ఎస్పీ శబరిష్ జిల్లా అధికారులు టూరిజం శాఖ అధికారులు ఘన స్వాగతం పలికారు. గుస్సాడీ నృత్య ప్రదర్శన ఒగ్గుడోలు ప్రదర్శన ద్వారా కళాకారులు వారికి ఆత్మీయ




స్వాగతం పలికారు. రామప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టత చరిత్ర ఆలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

# నేటినుండి కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు..



మొదటిపేజీ తరువాయి..

తరలివస్తారు..ప్రధానంగా ఈ కాళేశ్వరం వద్ద త్రివేణి సంగమం సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహిస్తుందని నమ్ముతారు. దక్షిణ భారతదేశంలో సరస్వతి పుష్కరాలు జరిగే ఏకైక పుణ్యక్షేత్రం కాళేశ్వరం కూడా కావడం అత్యంత విశేషం సంతరించుకున్నది. ఇక ఈ ఏడాది 2025 తెలంగాణలోని కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు మే 15వ తేదీ నుంచి 26వ తేదీ వరకు అంటే 12 రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రధానంగా ఈ పుష్కరాల గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల సంఘమం అయిన కాళేశ్వరం వద్ద జరుగుతుంది. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం ఈ పుష్కరాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పిస్తోంది. డ్రైనేజీ వ్యవస్థ, రోడ్డు విస్తరణ అన్ని సౌకర్యాలు చేపట్టింది. ప్రధానంగా ఈ పుష్కరాలకు తెలంగాణ ప్రభుత్వం రూ.25 కోట్లు మంజూరు చేసింది.ఇక్కడ భక్తులు పుష్కర సమయంలో ప్రత్యేక పూజలు అమ్మవారికి నిర్వహిస్తారు. పుణ్యస్నానాలు చేసి హోమం వంటివి నిర్వహిస్తారు. సరస్వతి నదిలో స్నానం చేయటం వల్ల పాపములు నశించిపోతాయని నేను విశ్వసిస్తారు. ఈ సమయంలో ఎక్కువ శాతం మంది భక్తులు దేశం నలుమూలల నుంచి కూడా వచ్చే అవకాశం ఉంది. ప్రధానంగా దక్షిణ భారతదేశంలో సరస్వతి పుష్కర ఇది ఒకటే కావటంతో అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. పుష్కరాల కోసం పోలీసులు పటిష్ట భద్రత ఏర్పాట్లు చేశారు..మొత్తం 3 షిఫ్ట్‌లో సుమారు 3500 మంది పోలీసుల విధులు నిర్వహిస్తారుపుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో మే 15 నుంచి మే 26 వరకు సరస్వతి పుష్కరాలు జరుగనున్నాయి. మే 15 ఉదయం 5 గంటల 44 నిమిషాలకు



సరస్వతీ పుష్కరాలను శ్రీ గురుమదనానంద సరస్వతి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి ఘనంగా ప్రారంభిస్తారు. ఇదే రోజు సాయంత్రం ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా కాళేశ్వరం చేరుకుంటారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. పుష్కరస్నానం ఆచరించిన తర్వాత కాళేశ్వరం ఆలయాన్ని దర్శించుకుంటారు. ఈ సందర్భంగా సరస్వతీ మాత విగ్రహావిష్కరణ, గోదావరి హారతి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. సరస్వతి పుష్కరాలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం హైదరాబాద్ నుంచి కాళేశ్వరానికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలనియాజమాన్యం నిర్ణయించింది. ఉప్పల్, కూకట్ పల్లి, జీడిమెట్ల, మేడ్చల్ సహా నగరంలో పలు ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. 40 మంది కలిసి పుష్కరాలకు వెళ్లాలని అనుకుంటే వారికోం ప్రత్యేక బస్సులను పంపేలా ఏర్పాట్లు చేశామన్నారు.పన్నెండేళ్లకోసారి జరిగే పవిత్రమైన పుష్కరాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సురక్షితంగా వారంతా పుష్కర స్నానం ఆచరించేలా టీజీఎస్ఆర్టీసీ అన్ని ఏర్పాట్లను పూర్తిచేసింది. గ్రేటర్ హైదరాబాద్ జోన్ టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం ఈ నెల 14 బుధవారం నుంచి 24వరకు ప్రత్యేక బస్సులను నడపనుందిభక్తుల రద్దీకి అనుగుణంగా ఈ బస్సులు ప్రధాన పుష్కర ఘాట్లకు అందుబాటులో ఉండేలా ప్రణాళిక రూపొందించారుగ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలోని వివిధ ప్రాంతాలైన జేబీఎస్, ఎంజీబీఎస్, ఉప్పల్, కూకట్ పల్లి, జీడిమెట్ల, మేడ్చల్ నుంచి మెట్రో డీలక్స్ బస్సులు నడపనున్నారు. వివిధ ప్రాంతాల్లో ప్రత్యేకంగా.. ఒకే కాలనీలో 40 మంది ప్రయాణికులు ఉంటే ఆ కాలనీకే బస్సు పంపించే ఏర్పాట్లు చేశారు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులు. ఇలాంటి ప్రత్యేక బస్సుల కోసం 9676671533, 9959226154, 9959226160 నంబర్లు సంప్రదించండి.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి 790 ప్రత్యేక %ఇఞ% బస్సులు ఈ పుష్కరాలను వెళ్లనున్నాయి.

# పేదల జీవితాలతో చెలగాటమా!?

మొదటిపేజీ తరువాయి..

ప్రయత్నం చేయడానికి కారణం ఏంటి ? వరంగల్‌లో కూల్చివేతలు ఎందుకు జరుగుతున్నాయని రాహుల్‌ను కేటీఆర్ ప్రశ్నించారు. ఈరోజు (మే 14న) మిస్



వరల్డ్ పోటీదారులు సందర్శించే మార్గాన్ని ‘అందం’గా చేయడానికి అని ప్రజలకు చెబుతున్నారు. అలాంటి చర్యలు చేస్తున్న మీ కాంగ్రెస్ నేతలు మీది ప్రజా పాలన అని, ప్రజా ప్రభుత్వం అని చెప్పుకోవడానికి సిగ్గుపడాలంటూ ఘాటుగా స్పందించారు. రాజభవనాలలో విలాసవంతమైన విందులు, మరోవైపు 200 కోట్ల రూపాయలకు పైగా ప్రజా ధనాన్ని వృథా ఖర్చు చేశారు. బుల్డోజర్లతో పేదల ఇండ్లు కూల్చివేస్తున్నారు. పేదల జీవితాలను బుల్డోజర్ల కింద ఎందుకు నలిపేయాల్సి వచ్చింది?. మీ సిగ్గులేని కాంగ్రెస్ ప్రభుత్వం మేం అడుగుతున్న ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కేటీఆర్ షేర్ చేసిన వీడియోలో ఏముందంటే.. రోడ్డు పక్కన ఉన్న పేదల గుడిసెలు, వారి చిన్న చిన్న షాపులను సిబ్బంది తొలగిస్తున్నారు. మిస్ వరల్డ్ కాంపిటీషన్ లో పాల్గొనే అందెగత్తెలు నేడు వరంగల్ జిల్లాకు రానున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వెయ్యి స్తంభాల గుడి, రామప్ప టెంపుల్ లాంటి ప్రముఖ కట్టడాలను వారు సందర్శించనున్నారు. దాంతో తమ లాంటి పేదలకు నష్టం కలిగించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు. వారెవరో విదేశాల నుంచి అందగత్తెలు వస్తే మాకు అన్యాయం ఎందుకు చేస్తున్నారు. మా పొట్ట ఎందుకు కొడుతున్నారు. కాంగ్రెస్ కు ఓట్లు వేసింది మేము, లేక మిస్ వరల్డ్ అందెగత్తెలు వచ్చి ఓట్లు వేశారా అని కొందరు పేదలు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

# కెసిఆర్ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి..

కుదిరిందని జోస్యం చెప్పారు. బుధవారం ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ స్థానంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని, కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనం కాబోతోందని, జూన్ 2న లేదా డిసెంబర్ 9 తర్వాత విలీనం ఉంటుందన్నారు. కెటిఆర్ నాయకత్వంలో పని చేస్తానన్న హరీష్‌రావు వ్యాఖ్యలే అందుకు నిదర్శనమని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పేర్కొన్నారు.రేవంత్ ప్రభుత్వంలో పేదలకు సంక్షేమ పథకాలు అందడం లేదని మండిపడ్డారు. ఒక గ్రామంలో కటిక పేద కుటుంబం, వికలాంగుల కుటుంబం, దళిత కుటుంబం కూడా అదేవిన కానీ ఇందిరమ్మ ఇల్లు రాలేదన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వంలో ధనికులకే పథకాలు అందుతున్నాయని ధ్వజమెత్తారు. కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు బిఆర్ఎస్ వాళ్లకు, రేవంత్ ప్రభుత్వంలో కాంగ్రెస్ కు చెందిన వ్యక్తులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని ప్రభాకర్ విమర్శలు గుప్పించారు. రెండు ప్రభుత్వాలలో పేదవారికి సంక్షేమ పథకాలు అందడం లేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనం ఖాయమంటూ బీజేపీ నేత చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. తెలంగాణ రాజకీయాల్లో ఈ అంశం హాట్‌టాపిక్‌గా మారింది. గతంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒకటే అంటూ చాలా సార్లు బీజేపీ ఆరోపణలు చేసింది. బీజేపీకి కాంగ్రెస్‌కు మధ్య అంతర్గత ఒప్పందం ఉందంటూ బీఆర్ఎస్ పార్టీ కూడా ఆరోపణలు గుప్పించిన విషయం తెలిసిందే. అయితే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు కొంత బలాన్ని చేకూర్చిన-ట్లు-టెంది. గత కొద్ది రోజులుగా తెలంగాణలో పాలన స్తంభించింది. అనుకున్న స్థాయిలో వెల్ఫేర్ స్కీమ్స్ ముందుకు తీసుకువెళ్లడం లేదు. తెలంగాణ అప్పుల కుప్పగా మారిపోయిందని, తెలంగాణలో పూర్తి స్థాయి వెల్ఫేర్ స్కీమ్స్‌ను ముందుకు తీసుకుపోలేని పరిస్థితి ఉందని, ఉద్యోగ సంఘాలు ప్రభుత్వ నిర్ణయాన్ని, ప్రభుత్వాన్ని, అర్థం చేసుకుని ముందుకు వెళ్లాల్సిందిగా స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ చేసిన వ్యాఖ్యలను విశ్లేషించుకుని ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ పెద్ద ఎత్తున విమర్శలు గుప్పిస్తోంది.తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి పాలించే దమ్ము, ధైర్యం లేనప్పుడు వదిలేస్తే తాము అధికారంలోకి వస్తామంటూ సీఎం రేవంత్ వ్యాఖ్యలకు మాజీ మంత్రి కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఇకపై తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ పూర్తి స్థాయిలో అధికారంలోకి రాబోతోందని, ఈ మేరకు విలీనం చేయాలని బీఆర్ఎస్ నాయకత్వం అంతా కూడా డిసైడ్ అయ్యిందని, అందుకు సంబంధించిన తేదీలు కూడా ఖరారైందంటూ బీజేపీ నేత ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సంచలనంగా మారాయి.

# నీరజ్ చోప్రాకు విశిష్ట గౌరవం

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వ అధికారిక పత్రిక అయిన 'ది గెజిట్ ఆఫ్ ఇండియా' ఈ నియామకానికి సంబంధించిన వివరాలను ప్రచురించింది. "టెరిటోరియల్ ఆర్మీ రెగ్యులేషన్స్, 1948లోని పారా-31 ద్వారా సంక్రమించిన అధికారాలను అనుసరించి, రాష్ట్రపతి మాజీ సుబేదార్ మేజర్ నీరజ్ చోప్రా, పీవీఎస్ఎం, పద్మశ్రీ, వీఎస్ఎం (గ్రామం %దె% పోస్ట్ ఆఫీస్ ఖాంద్రా, పానిపట్, హర్యానా) గారికి 2025 ఏప్రిల్ 16 నుంచి ఈ గౌరవ హోదాను ప్రదానం చేస్తున్నారు" అని మినిస్ట్రీ వ్యవహారాల శాఖ జాయింట్ సెక్రెటరీ, మేజర్ జనరల్ జీఎస్ చౌధరి పేరిట విడుదలైన ప్రకటనలో స్పష్టం చేశారు.గతంలో పలువురు ప్రముఖ క్రీడాకారులకు కూడా ఇటువంటి గౌరవ హోదాలు లభించాయి. భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్లు మహేంద్ర సింగ్




ధోనీ, కపిల్ దేవ్‌లకు టెరిటోరియల్ ఆర్మీలో గౌరవ హోదాలు దక్కాయి. అదేవిధంగా, 2008 బీజింగ్ ఒలింపిక్స్ స్వర్ణ పతక విజేత, షూటర్ అభినవ్ బింద్రాకు 2011లో టెరిటోరియల్ ఆర్మీలో గౌరవ లెఫ్టినెంట్ కల్నల్ హోదాను, క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్‌కు 2010లో భారత వైమానిక దళం (%ఐఏఎఫ్%) గ్రూప్ కెప్టెన్ గౌరవ హోదాను ప్రదానం చేశారు.నీరజ్ చోప్రా 2016 ఆగస్టు 26న భారత సైన్యంలో నాయబ్ సుబేదార్ హోదాతో జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్ (జేసీఓ)గా చేరారు. జావెలిన్ త్రో క్రీడాంశంలో తన ప్రతిభతో భారత్ కు అంతర్జాతీయంగా గుర్తింపు అందించాడు. టోక్యో ఒలింపిక్స్ లో స్వర్ణంతో చరిత్ర సృష్టించాడు. అతడి సేవలకు గుర్తింపుగా 2018లో అర్జున అవార్డు, 2021లో విశిష్ట సేవా పతకం లభించాయి. అదే సంవత్సరంలో చోప్రా సుబేదార్‌గా పదోన్నతి పొందాడు. 2022లో భారత సాయుధ దళాల అత్యున్నత శాంతి సమయ పతకం అయిన పరమ విశిష్ట సేవా పతకం స్వీకరించిన అనంతరం, రెండేళ్ల తర్వాత సుబేదార్ మేజర్‌గా పదోన్నతి పొందారు.

# బీఎస్ఎఫ్ జవాన్ అప్పగింత

మొదటిపేజీ తరువాయి..

వెంటనే చెట్టు కన్పించడంతో.. అక్కడ విశ్రాంతి తీసుకున్నాడు. అది పాక్ భూభాగంలో ఉన్న విషయం గుర్తించలేకపోయాడు. దీంతో పాక్ రేంజర్స్ పూర్ణమ్ ను కస్టడీలోకి తీసుకున్నాయి.ఈ క్రమంలో జవాన్ విడుదల కోసం.. రెండు దేశాల మధ్య భద్రత దళాలు చర్చలు జరిపాయి. ఈ క్రమంలో ప్రెగ్నెంట్ అయిన జవాన్ భార్య..కేంద్రాన్ని తన భర్తను విడిపించాలని అభ్యర్థించింది. ఈ క్రమంలో ఇండియన్ ఆర్మీ పలు పర్యాయాలు పాక్ తో సంప్రదింపులు జరిపింది. ఈ నేపథ్యంలో దిగొచ్చిన పాక్.. పూర్ణమ్ ను విడుదల చేసింది. ప్రస్తుతం పూర్ణమ్ షాను అప్పగించడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే.. ప్రస్తుతం మనదేశ జవాన్ కు ఇండియన్ ఆర్మీ వెంటనే సీక్రెట్ ప్రదేశంలో తీసుకెళ్లి పలు మెడికల్ టెస్టులు చేయిస్తుందని తెలుస్తోంది.గతంలో భారత వైమానిక దళం వింగ్ కమాండర్ అభినందన్ వర్థమాన్ భారత్ బార్డర్ దాటి పాక్ భూభాగంలోకి విమానం లాండ్ చేశాడు. దీంతో పాక్ రేంజర్ లు..అభినందన్ వర్థమాన్ ను అదుపులోకి తీసుకున్నారు. అప్పుడు కూడా ఇండియా.. దాయాదితో చర్చలు జరిపింది. 10 రోజుల తర్వాత వింగ్ కమాండర్ అభినందన్ వర్తమాన్ ను పాక్ విడుదల చేసింది. ఆయనకు నిర్వహించిన టెస్టులే ఇప్పుడు బీఎస్ఎఫ్ జవాన్ కు కూడా నిర్వహిస్తారు.ముఖ్యంగా బీఎస్ఎఫ్ జవాన్ శరీరంలో ఏదైన బగ్ లేదా మరేదైన గూఢాచార్య పరికరాలు, చిప్ లు అతని శరీరంలో అమర్చారా..? అన్నదానిపై ఇండియన్ ఆర్మీ మెడికల్ అధికారులు నిర్వహిస్తారు. కొన్నిరోజుల పాటు.. బీఎస్ఎఫ్ జవాన్ ను సీక్రెట్ గా అబ్జర్వేషన్ లో ఉంచి, అతని కదలికల్ని ప్రత్యేకంగా అబ్జర్వ్ చేస్తారు. అప్పటి వరకు ఆయనను ఇతరులతో మాట్లాడటానికి కూడా అధికారులు అనుమతించరు.ముఖ్యంగా పాక్ అదుపులోకి తీసుకున్న తర్వాత జరిగిన పరిణామాలు.. మొదలైన విషయాలపై ఇండియన్ ఆర్మీ అధికారులు జవాన్ తో లోతుగా విచారించనున్నారు. ఆయన చెప్పే విషయాలు, బాడీ మూవ్ మెంట్ అన్నింటిని కూడా సిబ్బంది పరిగణలోకి తీసుకుంటారు. కొన్ని సీక్రెట్ టెస్టుల్ని నిర్వహించి.. అతని శరీరం అంతా స్కాన్ చేసి.. ఆ తర్వాత మాత్రమే మరల అతనిని విధుల్లోకి తీసుకుంటారని తెలుస్తోంది. మరోవైపు ఇండియా,పాక్ ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతుంది. అయిన కూడా ఈ వివాదం మాత్రం ప్రస్తుతం నివురుగప్పిన నిప్పులా ఉందని చెప్పుకొవచ్చు. ఇప్పటికే భారత్ ప్రధాని మోదీ.. ఇక మీద పాక్ నుంచి ఏచిన్న దాడి జరిగిన పాక్ పైయుద్ధం ప్రకటించి నామరూపాల్లేకుండా చేస్తామన్నారు. పాక్ తమను పదే పదే అణుదాడులతో భయపెట్టాలని చూస్తుందన్నారు.తమ వద్ద ఉన్న అణుబాంబులు దీపావళి కోసం దాచుకొలేదని మోదీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పరిధి దాటితో పరిస్థితులు ఘోరంగా ఉంటాయని హెచ్చరించారు. ఇప్పటికే ప్రధాని మోదీ.. త్రివిధ దళాలకు ఫ్రీహ్యాండ్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఇండియా, పాక్ ల మధ్య సీజ్ ఫైర్ వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. పాక్ దేశానికి చెందిన ఒక రెంజర్.. బార్డర్ దాటి మన దేశం భూభాగంలోకి ప్రవేశించాడు. ముహమ్మద్ అల్లాహ్ మన భూభాగంలోకి అక్రమంగా ప్రవేశించాడు.వెంటనే అతడ్ని ఇండియన్ ఆర్మీ అరెస్ట్ చేసింది. మరొవైపు గతంలో మన దేశానికి చెందిన బీఎస్ఎఫ్ జవాన్ పూర్ణమ్ కుమార్ షా.. పాక్ భూభాగంలోకి అనుకొకుండా వెళ్లాడు. దీంతో ఇరు దేశాల మధ్య చర్చలు జరిగాయి. ఈ క్రమంలో మనం పాక్ రెంజర్ ను, పాక్ మన బీఎస్ఎఫ్ జవాన్ ను వదిలిపెట్టాయి.ముఖ్యంగా దౌత్యంతో ఈ సమస్య పరిష్కారం అయ్యింది. ఈ మేరకు పాక్ ఆర్మీ అధికారులు ఒక ప్రకటన కూడా విడుదల చేశారు. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ, ఈ మార్పిడి దౌత్య సంబంధాలలో సానుకూల మార్పును సూచిస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## లీగల్ పోస్టులను మహిళలకు ఎందుకు ఇవ్వడం లేదు?

### కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు సూటి ప్రశ్న

న్యూఢిల్లీ, మే14 (సాక్ష్యం): ఇండియన్ ఆర్మీలోని జడ్జి అడ్వొకేట్ జనరల్ (లీగల్) బ్రాంచీ పోస్టుల్లో మహిళా అధికారులు తక్కువగా ఉండటంపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఆ పోస్టులకు స్త్రీ-పురుష నిష్పత్తి వర్తించదని నిబంధన ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం దీనిని ఎందుకు అనుసరించడం లేదని అడిగింది. రఫేల్ లాంటి అత్యాధునిక యుద్ధ విమానాలనే అమ్మాయిలు నడుపుతున్నప్పుడు, మరి వారికి లీగల్ పోస్టులను ఎందుకు ఇవ్వడం లేదని కేంద్రాన్ని సూటిగా ప్రశ్నించింది.భారత సైన్యంలోని జడ్జి అడ్వొకేట్ జనరల్ లీగల్ పోస్టుల కోసం ఇటీవల నిర్వహించిన పరీక్షల్లో అష్నూర్ కౌర్, ఆస్థ త్యాగీ అనే ఇద్దరు మహిళా అధికారులు వరుసగా 4, 5వ ర్యాంకులు సాధించారు. అయినప్పటికీ వారిని విధుల్లోకి తీసుకోలేదు. దీనితో వాళ్లిద్దరూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పురుష అభ్యర్థులకన్నా తమకు మెరిట్ ఎక్కువగా ఉన్నా, మహిళల కోటాల్లో ఖాళీలు లేవంటూ తమను ఎంపిక చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే మొత్తం 6 పోస్టులు మాత్రమే ఉన్నాయని, అందులో మహిళలకు 3 పోస్టులు మాత్రమే కేటాయించామని, అందుకే మెరిట్ ఉన్నప్పటికీ తమను ఎంపిక చేయలేదని ఉన్నతాధికారులు చెప్పారని వారిద్దరూ అన్నారు.వీరి పిటిషన్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. "భారత వాయుసేనలో మహిళలు రఫేల్ యుద్ధ విమానాలను నడిపేందుకు అనుమతి ఉన్నప్పుడు, ఇండియన్ ఆర్మీలోని లీగల్ బ్రాంచీల్లో పురుషుల కంటే మహిళలను ఎక్కువ సంఖ్యలో విధుల్లోకి తీసుకోవడంలో కష్టం ఏముంది? స్త్రీ-పురుష భేదంతో సంబంధం లేకుండా అవి తటస్థ పోస్టులను కేంద్రం చెబుతోంది. అలాంటప్పుడు మెరిట్ సాధించిన మహిళలకు ఎందుకు పోస్టులను కేటాయించడం లేదు? స్త్రీ-పురుష సమానత్వం అంటే మహిళలకు, పురుషులకు సమాన అవకాశాలు కల్పించడం కాదు. అబ్బాయిలైనా, అమ్మాయిలైనా అర్హత ఉంటే అవకాశం ఇవ్వడమే" అని సుప్రీంకోర్ట్ వ్యాఖ్యానించింది. అనంతరం దీనిపై తీర్పును రిజర్వ్ చేసింది.

## రాజీవ్ యువవికాసం దరఖాస్తులను బ్యాంకులకు అందించండి

### టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్

హైదరాబాద్, మే14 (సాక్ష్యం): రాజీవ్ యువవికాసం పథకం ఆన్‌లైన్ దరఖాస్తుల్ని 15వ తేదీలోగా పరిశీలించి, సంబంధిత బ్యాంకులకు పంపాలని హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం సంబంధిత మండల కన్వీనర్లు, వివిధ కార్పొరేషన్ల అధికారులు, జీహెచ్ఎంసీ, ఎల్‌డీఎం, అధికారులతో కలెక్టరేట్ ఆఫీస్ నుంచి ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం కింద ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న సంబంధిత డాక్యుమెంట్లను నేటికీ సమర్పించని వారు తమ వార్డు కార్యాలయాల్లో సత్వరమే సమర్పించాలని ఆయన సూచించారు. ఈ పథకానికి ఇప్పటివరకూ 1,28,763 దరఖాస్తులు అందాయని అనుదీప్ తెలిపారు. ఇందులో 1,11,536 దరఖాస్తుల మండల స్థాయి పరిశీలన పూర్తయిందని వివరించారు. ఇప్పటికి 40,994 దరఖాస్తుల వివరాలను ఆయా బ్యాంకులకు పరిశీలన నిమిత్తం పంపామని తెలిపారు. ఈ టెలికాన్ఫరెన్స్ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ యూడీ అడిషనల్ కమిషనర్ చంద్రకాంత్ రెడ్డి, అదనపు కలెక్టర్ ముకుంద రెడ్డి, ఎల్‌డీఎం సుబ్రహ్మణ్యం, డీబీసీడీవో ఆశన్న, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఆర్డీఓ రామకృష్ణ, మండలాల కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు. రాజీవ్ యువవికాసం పథకంలో భాగంగా బీసీ, మైనారిటీ, ఎస్సీ, ఎస్టీ, నిరుద్యోగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం చేయనుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చినటువంటి ఈ పథకానికి ప్రజల నుంచి అనూహ్యస్పందన లభించింది.

# 21రోజుల్లో 31మంది మావోయిస్టులు మృతి

మొదటిపేజీ తరువాయి..

మహిళ కేడర్స్‌తో సహా 31మంది మావోయిస్టులు మరణించారు. వారి నుంచి %ూూ=, ×చీూూూ%, ఇతర ఆటోమేటిక్, సెమీ ఆటోమేటిక్ సహా 35 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాం' అని ఛత్తీస్‌గఢ్ డీజీపీ అరుణ్ దేవ్‌గౌతమ్ తెలిపారు.ఇక మృతుల్లో 28మందిని గుర్తించినట్లు సీఆర్పీఎఫ్ డీజీ జ్ఞానేంద్ర ప్రతాప్ సింగ్ పేర్కొన్నారు. వారిలో రూ. 1.75 కోట్ల రివార్డ ఉన్న మావోయిస్టు కూడా చనిపోయినట్లు తెలిపారు. 'కర్రెగుట్టలో 214 బంగర్లు గుర్తించి ధ్వంసం చేశాం. 450 ఐఈడీలు, 818 బారెల్ గ్రెనేడ్ లాంచర్ల షెల్స్, 899 కార్డ్ టెక్స్ డిటోనేటర్లు, భారీ మొత్తం పేలుడు పదార్థలను స్వాధీనం చేసుకున్నాం. అంతేకాకుండా దాదాపు 12,000 కిలోల ఆహార పదార్థాలను కూడా స్వాధీనం చేసుకున్నాం. దేశంలోని 6 జిల్లాలు నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలుగా ఉన్నాయి. అందులో ఛత్తీస్‌గఢ్‌లో నాలుగు, మహారాష్ట్ర, ఝార[illegible]ండ్‌లో ఒక్కొక్కటి ఉన్నాయి. ఛత్తీస్‌గఢ్‌లో సుక్మా, బీజాపూర్, నారాయణపూర్, కాంకేర్ జిల్లాలు నక్సల్స్ ప్రభావిత జిల్లాలు. 2026 మార్చి 31 నాటికి నక్సలిజం పూర్తిగా అంతమవుతుంది. నక్సలిజాన్ని ఎలాగైనా నిర్మూలించాలి. ఇదే మా ప్రతిజ్ఞ. ఇక ఈ ప్రాంతంలో మా కదలికను తిరిగి ప్రారంభించడానికి ప్రయత్నిస్తున్నాం. పూర్వం, ప్రజలు ఆలయంలో పూజలు చేయడానికి ఇక్కడికి వచ్చేవారు. ఇక్కడ నక్సలైట్ శిబిరాలు ఏర్పాటు చేసినప్పటీ నుంచి ఈ కార్యకలాపాలు ఆగిపోయాయి. మేం దాన్ని మళ్లీ ప్రారంభించేందుకు ప్రయత్నిస్తున్నాం' అని డీజీపీ తెలిపారు.

# చైనా మ్యాపులో అరుణాచల్

మొదటిపేజీ తరువాయి..

వెల్లడించింది. దీనిపై వృథా ప్రయాసలు మానాలని హితువు చెప్పింది. అరుణాచల్‌ను జాంగ్‌నాన్‌గా చైనా రిఫర్ చేస్తున్నది. టిబెట్‌కు దక్షిణ భాగంగా తన మ్యాప్‌లో ప్రదర్శిస్తున్నది. డ్రాగన్ చేస్తున్న ఆ ప్రయత్నాలు ఇండియా కొట్టివేసింది. పేర్లు మార్చే పక్రియపై చర్యలు తీసుకోవాలని గతంలో రెండు దేశాల ప్రభుత్వాలు ఆదేశాలు ఇచ్చాయి. భారత్‌లో అరుణాచల్ ప్రదేశ్ భూభాగం అని, ఆ రాష్ట్రాన్ని తమ నుంచి



వేరు చేయలేరని విదేశాంగ శాఖ తెలిపింది. చైనా పేర్లను సృష్టిస్తోందని విదేశాంగ శాఖ తన ప్రకటనలో పేర్కొన్నది. ఇండియాలో అరుణాచల్ అంతర్గతమని, విడదీయలేదని విదేశాంగ శాఖ తెలిపింది. గత ఏడాది ఏప్రిల్‌లో రెండు దేశాలు అనేక ప్రాంతాలకు పేర్లు పెట్టాయి. అరుణాచల్ ప్రదేశ్‌లో ఉన్న కొన్ని పట్టణాలక చైనా పేర్లు పెట్టింది. దీనికి బదులుగా టిబెట్‌లో ఉన్న 30 ప్రాంతాలకు ఇండియా పేర్లు పెట్టిన విషయం తెలిసిందే. పేర్లు పెట్టే పక్రియతో చైనా రాజకీయం చేస్తున్నట్లు ఇండియా ఆరోపించింది. అంతర్జాతీయ చట్టాలు, ద్వైపాక్షి ఒప్పందాల ప్రకారం ఆ పక్రియ నిలవదన్నారు.

## 52వ సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్

మొదటిపేజీ తరువాయి..

చేసిన కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన[illegible]ర్, మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. తాజా ప్రమాణ స్వీకారంతో భారతదేశంలో ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన తొలి బౌద్ధుడిగా చరిత్ర సృష్టించారు. ఈ ఏడాది నవంబర్ 23న గవాయ్ పదవి విరమణ చేయనున్నారు.

1960 నవంబరు 24న మహారాష్ట్రలోని అమరావతిలో జన్మించారు బీఆర్ గవాయ్. ఆయన తండ్రి రామకృష్ణ గవాయ్ రాజ్యసభ మాజీ సభ్యుడు. మహారాష్ట్రలో ప్రముఖ నేత. బీఆర్ గవాయ్ నాగ్‌పూర్ యూనివర్శిటీలో లా డిగ్రీ పొందారు. 25 ఏళ్ల వయసులో 1985 మార్చి 16న న్యాయవాదిగా కెరీర్ మొదలుపెట్టారు. వృత్తిలో రాణిస్తూ అంచెలంచెలుగా ఎదిగిన ఆయన 2003 నవంబరులో బాంబే హైకోర్టులో అడిషనల్ జడ్జిగా నియమితులయ్యారు. 2005 నవంబర్ నెలలో శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ముంబై, నాగ్‌పూర్, ఔరంగాబాద్, పనాజీ



ధర్మాసనాల్లో బీఆర్ గవాయ్ న్యాయమూర్తిగా సేవలందించారు. ఈ క్రమంలో 2019 మే 24న సుప్రీంకోర్టు జడ్జిగా పదోన్నతి పొందారు. దాదాపు గత ఆరేళ్ల కాలంలో ఆయన కొన్ని వందల ధర్మాసనాల్లో భాగస్వామ్యం పంచుకొని ఎన్నో రాజ్యాంగ, సివిల్, క్రిమినల్ చట్టాలు, ఆర్బిట్రేషన్, వాణిజ్య వివాదాలు విద్య, పర్యావరణం లాంటి పలు కేసుల విచారణ చేపట్టారు. తెలంగాణలో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లోకి ఫిరాయించిన పిటిషన్లను గవాయ్ బెంచ్ విచారిస్తున్న విషయం తెలిసిందే. 51వ సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవి విరమణ చేయడం, తన తరువాత బీఆర్ గవాయ్ పేరును సిఫార్సు చేశారు. 52వ సీజేఐగా ఇటీవల నియమితులైన జస్టిస్ బీఆర్ గవాయ్ బుధవారం నాడు రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. సుప్రీంకోర్టులో జస్టిస్ భూషణ్ గవాయ్ కీలక తీర్పులు ఇచ్చారు. 2023లో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నోట్ల రద్దు నిర్ణయాన్ని సమర్థించిన సుప్రీంకోర్టు ధర్మాసనంలో గవాయ్ సభ్యులు. నోట్ల రద్దు కేసు గురించి జస్టిస్ గవాయ్ తీర్పు చెబుతూ.. 'భారతీయ రిజర్వ్ బ్యాంక్ చట్టంలోని సెక్షన్ 26(2) కింద ఇచ్చిన అధికారాలను ఉపయోగించి అన్ని రకాల నోట్లను నిషేధించవచ్చు. ఈ విభాగంలో ఉపయోగించిన 'ఏదైనా' అనే పదాన్ని పరిమితంగా కాకుండా విస్తృత కోణంలో అర్థం చేసుకోవాలి' అని వ్యాఖ్యానించారు. షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) రిజర్వేషన్ ఫ్రేమ్‌వర్క్‌లో ఉప-వర్గీకరణ రాజ్యాంగబద్ధంగా అనుమతించొచ్చని 2024లో సుప్రీంకోర్టు ఏడుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పు ఇచ్చింది. జస్టిస్ భూషణ్ గవాయ్ ఈ ధర్మాసనంలో భాగం. ఈ కేసులో భాగంగా ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో క్రీమీలేయర్ నిబంధనను ప్రవేశపెట్టాలని తీర్పు చెప్పిన వారిలో జస్టిస్ గవాయ్ ఒకరు. ఈ కేసు తీర్పులో భాగంగా జస్టిస్ గవాయ్ మాట్లాడుతూ 'రాజ్యాంగంలో పొందుపరిచినట్లుగా ప్రతి ఒక్కరినీ సమానంగా చూసేలా ఈ దశ సహాయపడుతుంది. అయితే, ఇతర వెనుకబడిన తరగతుల(ఓబీసీలు) మాదిరిగానే షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) కోసం కూడా క్రీమీలేయర్‌ను అమలు చేయడానికి ప్రభుత్వం నిర్దిష్ట ప్రమాణాలను రూపొందించాలి. ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రమాణాలు భిన్నంగా ఉండవచ్చు' అని అన్నారు.

జమ్మూ కశ్మీర్‌కు ప్రత్యేక హోదాను కల్పించే ఆర్టికల్ 370ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసినప్పుడు, ఆ నిర్ణయాన్ని కొందరు సుప్రీంకోర్టులో సవాలు చేశారు. అయితే, కేంద్ర ప్రభుత్వ చర్యను సమర్థిస్తూ సుప్రీంకోర్టు డిసెంబర్ 2023లో తీర్పును వెలువరించింది. ఈ తీర్పు ఇచ్చిన రాజ్యాంగ ధర్మాసనంలో జస్టిస్ భూషణ్ గవాయ్ కూడా ఒకరు.'ఎలక్టోరల్ బాండ్ స్కీం' రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించిన సుప్రీంకోర్టు ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలోనూ గవాయ్ సభ్యులు. దాతల వివరాలు చెప్పకపోవడమనేది రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(జీ) కింద పౌరుల సమాచార హక్కును ఉల్లంఘిస్తోందని ఈ ధర్మాసనం అభిప్రాయపడింది.ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో నిందితుల ఇళ్ల కూల్చివేతను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను విచారించిన ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనానికి జస్టిస్ గవాయ్ నాయకత్వం వహించారు. కూల్చివేతలను ధర్మాసనం తీవ్రంగా తప్పుబట్టింది, తగిన పక్రియను పాటించకుండా ఆస్తులను ధ్వంసం చేయడం చట్టవిరుద్ధమని పేర్కొంది. నిందితుల ఇళ్లపై ఇటువంటి చర్యలు తీసుకునే ముందు అనుసరించాల్సిన విధానపరమైన చర్యలను కోర్టు నిర్దేశిరచింది. ఈ మార్గదర్శకాలను దేశవ్యాప్తంగా వర్తింపజేయడం జరిగింది. ఈ నియమాలను అమలు చేయడానికి తగిన సర్క్యులర్‌లను జారీ చేయాలని అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులను కూడా సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. రాహుల్ గాంధీపై దాఖలైన పరువు నష్టం కేసులో సూరత్ సెషన్స్ కోర్టు ఆయనకు రెండేళ్ల జైలు శిక్ష విధించింది. అయితే, గరిష్ఠ శిక్ష విధించడానికి దిగువ కోర్టు నిర్దిష్ట కారణాలను అందించలేదని పేర్కొంటూ సుప్రీంకోర్టు శిక్షను నిలిపివేసింది. జస్టిస్ భూషణ్ గవాయ్ నేతృత్వంలోని బెంచ్ ఈ కేసును విచారించింది. అయితే, విచారణ సమయంలో జస్టిస్ గవాయ్ తన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీతో ఉన్న దీర్ఘకాల అనుబంధాన్ని పేర్కొంటూ స్వచ్ఛందంగా కేసు నుంచి తప్పుకునేందుకు ముందుకొచ్చారు. చివరికి, కేసును గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనమే విచారించింది. జస్టిస్ భూషణ్ గవాయ్ నేతృత్వంలోని ప్రత్యేక ధర్మాసనం 2023లో సామాజిక కార్యకర్త తీస్తా సెతల్వాద్‌కు బెయిల్ మంజూరు చేసింది. 2002లో గుజరాత్ అల్లర్లకు కుట్ర పన్నారనే ఆరోపణలు తీస్తాపై ఉన్నాయి. 'లిక్కర్ స్కాం' కేసులో అరెస్టయిన దిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు 2024లో సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. న్యాయమూర్తులు భూషణ్ గవాయ్, కె.వి. విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ముందు సిసోడియా బెయిల్ విచారణ జరిగింది. సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో, 17 నెలలు కస్టడీలో గడిపిన సిసోడియా జైలు నుంచి విడుదలయ్యారు. భారత ప్రధాన న్యాయమూర్తికి సంబంధించి సోషల్ మీడియా ఎ÷-లాట్‌ఫాం 'ఎక్స్'లో ఒక పోస్ట్ చేసి సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కోర్టు ధిక్కారానికి పాల్పడ్డారని సుప్రీంకోర్టు భావించింది. ఈ విషయాన్ని కోర్టు సుమోటోగా స్వీకరించింది. ఈ కేసును న్యాయమూర్తులు అరుణ్ మిశ్రా, భూషణ్ గవాయ్, కృష్ణ మురారిలతో కూడిన ధర్మాసనం విచారించింది. ప్రశాంత్ భూషణ్ పోస్టు కోర్టు ధిక్కారమని బెంచ్ తేల్చింది.

# టర్కీ మార్బుల్స్ దిగుమతి నిలిపివేత

మొదటిపేజీ తరువాయి..

నుంచి మార్బుల్ దిగుమతులను పూర్తిగా నిలిపివేయాలని సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఈ చర్య ద్వారా భారత ప్రభుత్వానికి తమ సంఘీభావాన్ని ప్రకటించడంతో పాటు, దేశీయ మార్బుల్ పరిశ్రమకు ఊతమివ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.ఆసియాలోనే అతిపెద్ద మార్బుల్ ఎగుమతి కేంద్రంగా పేరుగాంచిన ఉదయ్‌పూర్‌లో, మార్బుల్ ప్రాసెసర్స్ కమిటీ ఈ మేరకు కీలక తీర్మానం చేసింది. కమిటీ అధ్యక్షుడు కపిల్ సురానా ఈ విషయాన్ని వెల్లడిస్తూ, "పాకిస్థాన్‌కు టర్కీ అందిస్తున్న మద్దతును నిరసిస్తూ, మా కమిటీ సభ్యులందరూ ఏకగ్రీవంగా టర్కీతో వ్యాపార సంబంధాలను తెంచుకోవాలని నిర్ణయించారు" అని తెలిపారు. భారతదేశానికి దిగుమతి అయ్యే మొత్తం మార్బుల్‌లో దాదాపు 70 శాతం టర్కీ నుంచే వస్తుందని ఆయన గుర్తుచేశారు.ఈ నిర్ణయం కేవలం ఉదయ్‌పూర్‌కే పరిమితం కాకూడదని సురానా ఆకాంక్షించారు. "దేశంలోని అన్ని మార్బుల్ సంఘాలు టర్కీతో వాణిజ్యాన్ని నిలిపివేస్తే, అది ప్రపంచానికి ఒక బలమైన సందేశాన్ని పంపుతుంది. భారత ప్రభుత్వం ఒంటరి కాదని, దేశంలోని పరిశ్రమలు మరియు యావత్ భారతీయులు ప్రభుత్వానికి అండగా నిలుస్తారని స్పష్టమవుతుంది," అని ఆయన అభిప్రాయపడ్డారు.టర్కీతో వాణిజ్యం నిలిచిపోవడం వల్ల భారతీయ మార్బుల్‌కు డిమాండ్ గణనీయంగా పెరుగుతుందని, తద్వారా దేశీయ పరిశ్రమ అభివృద్ధి చెందుతుందని కపిల్ సురానా ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ 'బాయ్‌కాట్ టర్కీ' పిలుపు ఇతర రంగాలకు కూడా విస్తరించే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ చర్య టర్కీ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపడంతో పాటు, అంతర్జాతీయ వేదికలపై పాకిస్థాన్‌కు మద్దతిచ్చే దేశాలకు ఒక హెచ్చరికగా నిలుస్తుందని పలువురు పేర్కొంటున్నారు. ఇటీవల పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం టర్కీ అధ్యక్షుడు తయ్యిప్ ఎర్డోగాన్ పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ను కలిసి మద్దతుగా నిలిచారు. అంతేకాదు, ఓ సైనిక రవాణా విమానం నిండా డ్రోన్లను పాక్ కు అందించినట్టు కథనాలు వచ్చాయి. భారత్ కూల్చిన డ్రోన్లలో టర్కీ తయారీ అసిస్ గార్డ్ సోంగర్ డ్రోన్ల శకలాలు కనిపించడం పాక్ కు టర్కీ సైనిక సాయం నిజమేనని నిర్ధారిస్తోంది. ఈ పరిణామం టర్కీ పట్ల భారత్ లో తీవ్ర వ్యతిరేకతను రాజేస్తోంది.

## సింధూ జలాల ఒప్పందంపై పునఃపరిశీలించండి

మొదటిపేజీ తరువాయి..

పరిణామాలను గ్రహించిన ఆ దేశం, ఈ అంశంపై తన నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని భారత్‌ను అభ్యర్థించింది. సింధూ జలాల విషయంలో తగ్గేది లేదని భారత్ పదేపదే తేల్చి చెప్పడంతో పాకిస్థాన్ తానే వెనక్కి తగ్గింది. ఈ మేరకు భారత ప్రభుత్వానికి లేఖ రాసింది. సింధూ నదీ జలాలను భారత్ నిలిపివేస్తే తమ దేశంలో తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులు తలెత్తుతాయని ఆందోళన వ్యక్తం చేస్తూ పాకిస్థాన్ జలవనరుల మంత్రిత్వ శాఖ, భారత జలశక్తి మంత్రిత్వ శాఖకు ఒక లేఖ రాసినట్లు సమాచారం. ఈ సున్నితమైన అంశంపై చర్చలు జరిపేందుకు పాకిస్థాన్ సిద్ధంగా ఉందని ఆ లేఖలో పేర్కొంది. నిబంధనల ప్రకారం, ఈ లేఖను భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు పంపినట్లు తెలుస్తోంది. అయితే, ఈ విషయంలో భారత్ తన వైఖరిని ఇదివరకే స్పష్టం చేసింది. "రక్తం, నీరు రెండూ ఏకకాలంలో ప్రవహించలేవు" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గతంలోనే తేల్చిచెప్పారు. పాకిస్థాన్‌తో చర్చలు జరిగితే అవి కేవలం ఉగ్రవాదం నిర్మూలన, పీవోకేకు సంబంధించిన అంశాలపైనే ఉంటాయని స్పష్టం చేశారు. సింధూ జలాల ఒప్పందం విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని భారత ప్రభుత్వం పలుమార్లు స్పష్టం చేసింది.

# పాకిస్థాన్ మాకు నిజమైన మిత్ర దేశం..

### భవిష్యత్తులోనూ అండగా ఉంటాం: టర్కీ అధ్యక్షుడు ఎర్డోగాన్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మే14 (సాక్ష్యం): నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్న తరుణంలో, ఆ దేశ అధ్యక్షుడు ఎర్డోగాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ తమకు నిజమైన మిత్రదేశమని, భవిష్యత్తులోనూ ఆ దేశానికి అండగా ఉంటామని ఆయన స్పష్టం చేశారు.కాల్పుల విరమణకు సంబంధించి టర్కీకి పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ధన్యవాదాలు తెలిపిన నేపథ్యంలో, ఎర్డోగాన్ ఆయనను అభినందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు."నా విలువైన మిత్రుడు షెహబాజ్ షరీఫ్.. టర్కీ-పాకిస్థాన్‌ల మధ్య సోదరభావం అనేది నిజమైన స్నేహానికి నిదర్శనం. ప్రపంచంలో కొన్ని దేశాలు మాత్రమే దీన్ని కొనసాగిస్తాయి" అని ఎర్డోగాన్ పేర్కొన్నారు. టర్కీలో శాంతి, స్థిరత్వాన్ని కోరుకున్నట్లే పాకిస్థాన్‌లో కూడా కోరుకుంటున్నామని ఆయన తెలిపారు. వివాదాల పరిష్కారంలో చర్చలు, రాజీకి ప్రాధాన్యం ఇస్తున్న పాక్ ప్రభుత్వ విధానాన్ని తాము అభినందిస్తున్నట్లు చెప్పారు."గతంలో మంచి, చెడు సమయాల్లో అండగా నిలిచినట్లే.. భవిష్యత్తులోనూ పాక్‌కు అండగా ఉంటాం. పాకిస్థాన్-టర్కీ దోస్తీ జిందాబాద్!" అంటూ ఎర్డోగాన్ ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా పాక్ ప్రధానిని 'విలువైన మిత్రుడు'గా ఆయన అభివర్ణించడం గమనార్హం.మరోవైపు, పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలను లక్ష్యంగా చేసుకుని భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టినప్పుడు, ప్రతిగా పాకిస్థాన్ డ్రోన్ దాడులకు పాల్పడింది. ఈ సమయంలో పాకిస్థాన్‌కు టర్కీ పూర్తిస్థాయిలో మద్దతు తెలిపింది. డ్రోన్లతో పాటు యుద్ధనౌకను కూడా పంపించినట్లు వార్తలు వచ్చాయి. సైనిక సాయం కూడా చేసిందని సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో, శత్రుదేశానికి సాయం చేస్తున్న టర్కీపై భారత్‌లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. 'బాయ్‌కాట్ టర్కీ' నినాదంతో సామాజిక మాధ్యమంలో విస్తృత ప్రచారం సాగుతోంది.


ICICI Home Finance | కార్పొరేట్ ఆఫీస్: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ICICI HFC టవర్, అంధేరి - కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబై- 400059, ఇండియా

బ్రాంచ్ కార్యాలయం: సరయు ప్లాజా, షాప్ నం. 2-10-874/2/సి, మొదటి అంతస్తు, వడ్డేపల్లి విలేజ్, బ్యాంక్ కాలనీ, హనుమకొండ, వరంగల్, తెలంగాణ-506001

[రూల్ 8(6)కి సంబంధించిన నిబంధనను చూడండి]

స్థిరాస్తుల విక్రయానికి నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002రూల్ 8(6)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 అనుసరించి స్థిరాస్తుల విక్రయం కోసం ఇ-వేలం విక్రయ ప్రకటన.
దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖాగా/ఛార్జ్ చేయబడిందని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకోవడం జరిగింది, ఇవ్వబడిన సంక్షిప్త వివరాల ప్రకారం, **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితే ఉందో అది"** అనే వాటిపై విక్రయించబడతాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టపరమైన వారసుల పేరు లోన్ అకౌంట్ నం. | సెక్యూర్డ్ అసెట్(లు)కు తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్, ఇంకా ఏవైనా | మొత్తం బకాయి | రిజర్వ్ ధర / ఎర్నెస్ట్ మని డిపాజిట్ | ప్రాపర్టీ తనిఖీ తేదీ మరియు సమయం | వేలం తేదీ & సమయం | వేలం తేదీకి ఒక రోజు ముందు | SARFAESI స్టేజి |
|---|---|---|---|---|---|---|---|---|
| (ఎ) | (బి) | (డి) | (సి) | (ఇ) | (ఎఫ్) | (జి) | (హెచ్) | (ఐ) |
| 1. | మద్దెల రమేష్ బాబు (రుణగ్రహీత) మద్దెల సమ్మక్క (సహ-రుణగ్రహీత) లోన్ అకౌంట్ నెం. LHWNL00001328802 | రెసిడెన్షియల్ హౌజ్ జిడబ్ల్యుఎంసి ఇం.నం. 30-3-105 పార్ట్(పాత జి పి.హెచ్.నం.3-82), అంబేద్కర్ స్ట్రీట్, మడికొండ రెవెన్యూ విలేజ్, ఖాజిపేట మండలం, వరంగల్, తెలంగాణ | రూ. 16,78,701.00/- మే 06, 2025 | రూ. 59,42,160/- / రూ. 5,94,216/- | మే 23, 2025 ఉ॥ 11:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | మే 31, 2025 మ॥ 02:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | మే 30, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |

ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ వాల్యూట్రస్ట్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (URL Link-https://BidDeal.in) లో నిర్వహించబడుతుంది. తనఖాదారులు/ నోటీసుకు మే 30, 2025 సాయంత్రం 05:00 గంటలలోపు వరకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలు చెల్లించడానికి చివరి అవకాశం ఇవ్వబడింది. లేనట్లయితే ఈ సెక్యూర్డ్ అసెట్స్ పై షెడ్యూల్ ప్రకారం విక్రయించబడతాయి.
కాబోయే బిడ్డర్(లు) ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో మే 30, 2025 సా॥ 4:00 గం॥లలోపు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) RTGS/డిమాండ్ డ్రాఫ్ట్ (DD) (కాలమ్ (ఇ) ని చూడండి) సమర్పించాలి. కాబోయే బిడ్డర్(లు) తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఫారమ్ & బిడ్ నిబంధనలు మరియు షరతుల ఫారమ్ యొక్క సంతకం కాపీని కూడా ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో ఏప్రిల్ 08, 2025న సాయంత్రం 05:00 గంటలలోపు సమర్పించాలి. ఆర్టికల్ పైన పేర్కొన్న బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో చెల్లించవలసిన "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్. - వేలం"కు అనుకూలంగా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ డిమాండ్ డ్రాఫ్ట్ (DD) ఉండాలి.
తనిఖీ, వేలం లేదా టెండర్ల సమర్పణ యొక్క నిబంధనలు మరియు షరతులకు సంబంధించి ఏవైనా మరిన్ని వివరణల కోసం, దయచేసి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ని 9920807300లో సంప్రదించండి.
అధీకృత అధికారికి ఇతర కారణాలను అందించకుండా ఏదైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు ఉంది. విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://www.icicihfc.comని సందర్శించండి.

తేదీ : మే 15, 2025
ప్రదేశం : వరంగల్

అధీకృత అధికారి,
ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
CIN Number:- U65922MH1999PLC120106

# ఈనెల 16న ఐఎఫ్ డబ్ల్యూజే అధ్యక్షుడు దివంగత విక్రమ్ రావు సంతాప సభ

హైదరాబాద్,(సాక్ష్యం):
సీనియర్ పాత్రికేయుడు, ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) జాతీయ అధ్యక్షుడు దివంగత కోటంరాజు విక్రమ్ రావు సంతాపసభ ఈనెల 16న శుక్రవారం ఉదయం 10 గంటలకు చిక్కడపల్లి లోని త్యాగరాయ గాన సభలో జరుగుతుందని ఐఎఫ్ డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, బసవపున్నయ్య తెలిపారు. దాదాపు నలభై ఏళ్ళుగా ఢిల్లీలో పలు ఆంగ్ల దినపత్రికల్లో పాత్రికేయుడిగా పనిచేసి జర్నలిస్టుల సమస్యలపై దేశవ్యాప్తంగా ఉద్యమం చేసిన విక్రమ్ రావు ఈనెల 12న లక్నోలో అకాల మరణం చెందారని వారు తెలిపారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే), తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో ఈనెల 16న జరిగే విక్రమ్ రావు సంతాప సభలో పలువురు సీనియర్ పాత్రికేయులు, జర్నలిస్టు సంఘాల నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ సంతాప సభలో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విక్రమ్ రావుకు నివాళులర్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## విక్రమ్ రావుకు ఘన నివాళులు

### సంతాపం తెలిపిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు

మహబూబ్ నగర్ ప్రతినిధి సాక్ష్యం మే 14:
సుప్రసిద్ధ జర్నలిస్టు ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షులు విక్రమ్ రావు అకాల మరణం పట్ల మహబూబ్ నగర్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సంతాపం తెలిపింది. బుధవారం జిల్లా కేంద్రంలోని ఫెడరేషన్





కార్యాలయం ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ లు రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం పత్రికా రంగంలో అనేక హొదాలు నిర్వర్తించి జర్నలిస్ట్ లకు ఎన్నో రకాల సేవలు అందించిన విక్రం రావు తెలుగువాడు కావడం మన అదృష్టమని ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు. అదేవిధంగా వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలపై సుదీర్ఘ పోరాటం చేసి జాతీయస్థాయిలో ఇండియన్ ఫెడరేషన్ వర్కింగ్ జర్నలిస్ట్ ను స్థాపించి దేశ నలుమూలల నుండి ఫెడరేషన్ జర్నలిస్టుల ఐక్యతను చాటారని తెలిపారు. ఆయన పలు పత్రికలలో బ్యూరో చీఫ్ గా వ్యవహరించారని ప్రతిక రంగం లో ఆయన చేసిన సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బండి విజయ్ కుమార్. తాటికొండ కృష్ణ, ఫెడరేషన్ జిల్లా ఫౌండర్ మంగళగిరి యాదగిరి ,రాష్ట్ర కమిటీ సభ్యులు మొహమ్మద్ రఫీ , జిల్లా ఫెడరేషన్ అధ్యక్షులు వాకిట అశోక్ కుమార్, జిల్లా నాయకులు సుకుమార్ జంగం దిలీప్ కుమార్, వేణుగోపాల్ గౌడ్ రామకృష్ణ పసుపుల శ్రీను ఎంవి రమణ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకర్లు రుణాల లక్ష్యాలను చేరుకోవాలి

**జిల్లా కలెక్టర్ బి.విజయేందిర బోయి**

**2025-26 జిల్లా వార్షిక రుణ ప్రణాళిక విడుదల చేసిన కలెక్టర్**

మహబూబ్ నగర్ ప్రతినిధి సాక్ష్యం మే 14:
బ్యాంకర్లు ప్రజలకు అందించే రుణాల్లో నిర్దేశంచబడిన లక్ష్యాలను సకాలంలో చేరుకోవాలని జిల్లా కలెక్టర్ బి.విజయేందిర బోయి అన్నారు. బుధవారం సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో 2024–25 ఆర్థిక సవత్సరంలో జరిగిన ప్రగతిపై బ్యాంకర్లతో డిసిసి , డి ఎల్ ఆర్ సి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సదర్భంగా ఆమె మాట్లాడుతూ 2024–25 ఆర్థిక సంవత్సరంలో 2025 మార్చి 31 ముగింపు నాటికి జిల్లా వార్షిక రుణ ప్రణాళిక లో 8390.57 కోట్ల రుణ లక్ష్యం కు గాను 7223.68 కోట్ల రుణాలను మంజూరు చేసి 86.10 శాతం సాధించినట్లు తెలిపారు.. ఇందులో భాగంగా వ్యవసాయం



మరియు వ్యవసాయ అనుబంధ రంగాలకు గాను రూ.3512 కోట్లు, ఎం.ఎస్.ఎం.ఈ రంగానికి 969 కోట్ల రుణాలను,ప్రాధాన్యత రంగానికి 4603 కోట్ల రూ.లు, ప్రాధాన్యేతర రంగాలకు 2121 కోట్ల రూ.లు మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం లో పి.ఎం.ఈ.జి.పి కింద యూనిట్ లు స్థాపించడానికి అర్హులైన వారికి రుణాలు అందించాలని ఆదేశించారు.గత సంవత్సరం పెడింగ్ లో ఉన్న దరఖాస్తులను బ్యాంకర్ లు మంజూరు చేయాలని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా ఎస్.హెచ్.జి మహిళా సంఘాల సభ్యులకు వ్యక్తిగత,గ్రూప్ ద్వారా వివిధ కార్యకలాపాలకు బ్యాంక్ ల ద్వారా రుణం మంజూరు చేయాలని కోరారు.జిల్లాకు నిర్ణయించిన ఆయా కార్యక్రమాల లక్ష్యం ప్రకారం రుణం మంజూరు చేయాలని సూచించారు. జిల్లాలో బ్యాంకర్లు, జిల్లా అధికారులు అందరూ సమిష్టిగా కృషి చేసి జిల్లా అభివృద్ధి కోసం పని చేయాలన్నారు. వ్యవసాయ,ప్రాధాన్యత రంగాలకు ప్రాధాన్యత నివ్వాలని ఆమె సూచించారు. సమావేశం లో 10,772 కోట్ల 71 లక్షల రూ. ల అంచనాతో రూపొందించిన జిల్లా వార్షిక రుణ ప్రణాళికను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. వ్యవసాయ,అనుబంధ రంగాలకు 5906.93 కోట్ల రూ.లు,%మీవీజు% రంగాలకు 2268 కోట్ల 95 లక్షల రూ.లు,ప్రాధాన్యత రంగాలకు 8353 కోట్ల 02 లక్షల రూ.లు కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్ర్యమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ కల్వ భాస్కర్, ఆర్బీఐ లీడ్ జిల్లా అధికారి ఎం.జడ్.రహమాన్, నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్ పి.షణ్ముఖ చారి తదితరులు పాల్గొన్నారు.

# మే 20న సార్వత్రిక సమ్మె, గ్రామీణ బందును జయప్రదం చేయండి

### అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి పిలుపు

నారాయణ పేట ప్రతినిధి సాక్ష్యం మే 14 :
ఈనెల 20న నిర్వహించే సార్వత్రిక సమ్మె, గ్రామీణ బంద్ విజయవంతం చేయాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం పిలుపు ఇచ్చింది.ఈ మేరకు బుధవారం నారాయణపేట మండలం కమిటీ సమావేశం జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లో సంఘం అధ్యక్షులు బి నారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మే 20న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మె- గ్రామీణ బంద్ సందర్భంగా మే 15న జిల్లా కేంద్రంలో సన్నాహక సదస్సు, మే 16, 17, 18 గ్రామాలలో ప్రచారం నిర్వహించుటకు కమిటీ చర్చించి నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి, మండల కార్యదర్శి బాలకృష్ణ పాల్గొని మాట్లాడుతూ దేశంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం రైతు, కార్మిక వ్యతిరేక విధానాలైన కార్పొరేట్ వ్యవసాయ నల్ల చట్టాలు, నూతన జాతీయ మార్కెట్ విధాన బిల్లు, కార్మిక చట్టాల రద్దు చేసి, 4 లేబర్ కోడ్స్ ను తీసుకురావడాన్ని నిరసిస్తూ వాటి రద్దుకై రైతు,కార్మిక సంఘాల జాతీయస్థాయి పిలుపులో భాగంగా మే 20న జరిగే సార్వత్రిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. 2014 లో బిజెపిపార్టీ తాము అధికారంలోకి వస్తే స్వామినాథ సిఫారసులకు అనుగుణంగా రైతులు పండిస్తున్న పంటలకు మద్దతు ధరలు నిర్ణయించి వాటి అమలుకై మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేస్తామని, 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేసి రైతులను ధనవంతులుగా మారుస్తానని చెప్పారు. రైతులు తమ పంటలను నిలువ చేసుకొని మార్కెట్లో తమకు గిట్టుబాటు ధరకు అమ్ముకునే వెసులుబాటు కల్పించి మార్కెట్లో దళారీ వ్యవస్థను లేకుండా చేస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే కార్పొరేట్ వ్యవసాయ నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతులకు గుదిబండగా మార్చారు. దేశ రైతాంగం కార్పొరేట్ వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఢిల్లీ కేంద్రంగా ఉద్యమించి సాక్షాత్తు దేశ ప్రధాని నరేంద్ర మోడీ క్షమాపణ కోరుతూ నల్ల చట్టాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారన్నారు. వీటి స్థానంలో దొడ్డిదారిన మళ్లీ కార్పొరేట్ అనుకూలమైనటువంటి నూతన జాతీయ మార్కెట్ విధాన బిల్లును ఆమోదింప చేసుకోవడం జరిగిందన్నారు. దేశంలో దాదాపు 54 శాతం ఉపాధి కల్పిస్తున్న వ్యవసాయ రంగాన్ని మరింత సంక్షోభంలో నట్టే విధంగా నరేంద్ర మోడీ విధానాలు ఉన్నాయని వీటిని వెంటనే ఉపసంహరించుకొని దేశ రైతాంగాన్ని తాము పండించిన పంటలకు మద్దతు ధరలు నిర్ణయిస్తూ గ్యారెంటీ చట్టం చేయాలన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం రద్దుచేసి కార్పొరేట్లకు, బడా పెట్టుబడిదారులకు అనుకూలమైనటువంటి 4 లేబర్ కోడ్స్ ను తీసుకురావడం కార్మికుల హక్కులను కాలరాయడమేనన్నారు. కార్మిక, కర్షక,వ్యవసాయ కూలీల, అసంఘటిత కార్మిక ల నష్టం చేసే విధానాలకు వ్యతిరేకంగా జరిగే మే 20న సార్వత్రిక సమ్మెను, గ్రామీణ బంద్ ను కార్మికులు, రైతులు, ప్రజలు,ప్రజాస్వామ్యవాదులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) మండల కమిటీ సభ్యుల కొత్తకుంట వెంకటయ్య, కొత్త కృష్ణ, ఎం హనుమంతు,బి కనకప్ప, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం తొందరపాటుతో రాష్ట్ర ఖజానాకు నష్టం!!

**ఓపిక పట్టండి... తొందరపడకండి**

**గత పాలకులు చేసిన తప్పులు నేను చేయను**

**నియమ నిబంధనలు కచ్చితంగా పాటిస్తా..**

**ఇండ్ల స్థలాల మంజూరిపై ఎమ్మెల్యే యెన్నం వ్యాఖ్య**

**నిరుపేద జర్నలిస్టుల ఇండ్ల విషయంలో న్యాయం జరగకపోతే రిలే దీక్షలు చేస్తాం**

**తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు**

మహబూబ్ నగర్ ప్రతినిధి, సాక్ష్యం మే 14:
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొందరపడి 400 ఎకరాల్లో బుల్డోజర్లు పెట్టడంతో పదివేల కోట్ల నిధులు రాష్ట్రానికి రాకుండా పోయాయని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ప్రభుత్వ సంక్షేమ పథకాల నిధులకు గండి పడిందని ఆయన విచారం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులతో ఎమ్మెల్యే భేటీ అయ్యారు. నిరుపేద జర్నలిస్టులకు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఎమ్మెల్యేను కోరడానికి క్యాంపు కార్యాలయానికి వెళ్లిన ఫెడరేషన్ జర్నలిస్టులతో మాట్లాడుతూ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఓపిక పట్టండి తొందరపడవద్దు రాష్ట్రానికి



జరిగిన నష్టం వలే జర్నలిస్టులకు నష్టం జరగరాదన్నారు. జర్నలిస్టులు అందరికీ న్యాయం జరిగేలా తాను ప్రయత్నం చేస్తానన్నారు. అయితే నియమ నిబంధనల ప్రకారం కచ్చితంగా అమలయ్యేలా తాను వ్యవహరిస్తానన్నారు. గత పాలకులు చేసిన తప్పులను నేను చేయనని తెలిపారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ జర్నలిస్టులు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల మేరకు ప్రభుత్వం జర్నలిస్టులకు ఇండ్లు ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అయిందని కాలయాపన జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. మరో వారం పది రోజుల్లో జర్నలిస్టుల ఇండ్ల సమస్యను పరిష్కరించకుంటే రిలే నిరాహార దీక్షలు చేస్తామని నాయకులు తెలిపారు. ఇదివరకే 87 మంది ఇండ్లు రాని జర్నలిస్టుల జాబితాను మీకు కలెక్టర్ కు ఇచ్చామని గుర్తు చేశారు. ఎస్వీఎస్ గుట్టపై కొంతమంది జర్నలిస్టులకు కేటాయించిన ఇండ్లలో అనేక అక్రమాలు జరిగాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అక్కడ కేటాయించిన స్థలం కన్నా అధిక స్థలం కబ్జా చేసుకుని ఇల్లు నిర్మించారని ఫిర్యాదు చేయగా ఎమ్మెల్యే వాటి గురించి మర్చిపోండి. ఎస్వీఎస్ గుట్ట వద్ద కబ్జాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోకుండా తానే అధికారులను ఆపానని లేకుంటే అక్కడ పరిస్థితి మరోలా ఉండేదని ఎమ్మెల్యే అన్నారు. ఎస్వీఎస్ గుట్ట పైన ఇండ్లు నిర్మాణం చేసిన వారు ఒక్కరు కూడా బిలోపావర్టీ లైన్ కింద రారని తనకు తెలుసునని ఎమ్మెల్యే అన్నారు.

జర్నలిస్ట్ కోట అంటూ ఏదీ లేదు కేవలం బిపిఎల్ పైనే ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాల్సి వస్తుందని తన నియోజకవర్గ పరిధిలో వేలాదిమంది ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని మీరు ఒక్కరే ఉన్నారా అని జర్నలిస్టులను ప్రశ్నించారు. జర్నలిస్టుల ఇండ్ల సమస్యలపై కోర్టులో ఉన్న కేసుల వ్యవహారంపై ఎమ్మెల్యే స్పందిస్తూ పది సంవత్సరాలు కూడా పట్టవచ్చు అని అన్నారు. సమస్యల పరిష్కారానికి ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా కూడా ఎవరైనా పోరాటం చేయవచ్చునని అదేవిధంగా న్యాయస్థానాన్ని, ఆశ్రయించవచ్చని తెలిపారు. నాపై నమ్మకం లేకుంటే హైదరాబాదులో నైనా మహబూబ్ నగర్ లో అయిన ధర్నాలు చేసుకోవచ్చని తెలిపారు. ఎమ్మెల్యే ని కలిసిన వారిలో రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బండి విజయకుమార్, తాటికొండ కృష్ణ, ఫెడరేషన్ ఫౌండర్ మంగళగిరి యాదగిరి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మహమ్మద్ రఫీ, జిల్లా అధ్యక్షులు వాకిడా అశోక్ కుమార్, కార్యనిర్వాహక కార్యదర్శి సుకుమార్ , దామోదర్ , రామకృష్ణ ,ఖాజా తదితరులు ఉన్నారు.

# దటీజ్ రెవెన్యూ పవర్

### అక్కరకు రాని మెజిస్టీరియల్ అధికారాలు.!!
### అక్రమార్కుల పాలిట వరాలు...!! అవినీతి కూపంలో అధికారులు .!!

మహబూబ్ నగర్ ప్రతినిధి, సాక్ష్యం మే 14:
ప్రజాజీవనంలో ఎంతో కీలకంగా ఉన్న రెవెన్యూ వ్యవస్థ కొందరు అవినీతి అధికారుల కారణంగా గాడి తప్పుతుంది. అక్రమ పద్ధతులలో పనులు చేసుకునే వారికి రెవెన్యూ కార్యక్రమాలు అడ్డాలుగా మారాయి. ముటేషన్లు, రిజిస్ట్రేషన్లు, సర్వేలు , ఇతరాత్ర సర్టిఫికెట్ల జారి, భూదాన్ భూములు ప్రతి పనిలో అవినీతి మార్క్ కనిపిస్తుంది. ఏ తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లిన సకాలంలో పని జరగడం లేదు అధికారుల వద్దకు ప్రజలు బాధితులు నేరుగా వెళ్దామంటే అక్కడ దళారులే దర్శనమిస్తున్నారు. దళారులను




తప్పుడు పనులు పైరవీ లు చేసుకునే వారికి అవినీతి అధికారులు అండగా నిలుస్తున్నారు. ఫలితంగా మెజిస్ట్రేరియల్ అధికారాలు అక్కరకు రాకుండా పోతున్నాయి. నిజమైన బాధితులకు మెజిస్టీరియల్ అధికారాల వల్ల ప్రయోజనం చేకూరాలి కానీ కొంతమంది అవినీతి అధికారుల వల్ల ఈ అధికార పవర్స్ ను పక్కదారి పడుతున్నాయి. సాధ్యం కాని పనులు కూడా సుసాధ్యం చేసేలా అధికారులే తెరవెనుక ఉండి బ్రోకర్లతో చేయిస్తూ ఉంటే దీనిని అరికట్టేది ఎవరని ప్రజలు ముక్కున వేలేసుకొని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు , భూ రికార్డులు కలిస్తే చిటికెలో పనులు జరుగుతాయని వాతావరణం సృష్టించారు. మరో పక్క రియల్ ఎస్టేట్ వెంచర్లు ఏర్పాటు చేసుకున్న నిర్వాహకులు వారికి అవసరమైన పనులు అవినీతి అధికారుల ద్వారా సులువుగా చక్కబెడుతున్నారు.

ఆ భూమి ఎక్కడిది చెరువుల కుంటల వాగుల పట్టా భూమ్యా దేవుని భూమి ఆ ఇవేమీ పట్టించుకోకుండానే ఇష్టం వచ్చినట్లు అనుమతులు ఇస్తున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిలో తాసిల్దార్లు కిందిస్థాయి సిబ్బందిపై భూ వివాదాల సంబంధించి పిటిషన్లు రావడం కోసమెరుపు. మండల స్థాయిలో మెజిస్టీరియల్ అధికారాలు కలిగిన తాసిల్దారులు వీటి జోలికి వెళ్లకుండా సాధారణ పరిపాలన కొనసాగిస్తున్నారని విమర్శలను ఉన్నాయి. ఎన్నికలవేళ బైండోవర్లు చేస్తూ తర్వాత పూచికత్తు ఇవ్వడం వీరివంతయింది... నాళాలు కాలువలు బ్రిడ్జిలు చెరువులు కుంటలు కబ్జాలు చేసినట్లయితే ఇరిగేషన్ పోలీసుల కన్నా రెవెన్యూ శాఖ దే కీలకపాత్ర ఉంటుంది. 188 జీవో ప్రకారం కాలువలు చెరువులపై ఆక్రమనలు తొలగించాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులకే ఉందని కోర్టు కూడా స్పష్టం చేసింది అయితే రెవెన్యూ అధికారులు తాము పనులు చేయకుండా అసమర్థత కప్పిపుచ్చుకునేందుకు ఇతర శాఖలపై నేపం వేస్తూ అక్రమార్కులకు కొమ్ముకాస్తున్నారని విమర్శలు కోకోల్లలుగా ఉన్నాయి. గతంలో పనిచేసిన అధికారులు ఏ కారణం చేతనో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను బిస్కెట్లల లాగ పంచి పెట్టారు .ఇప్పుడు వాటి విచారణ కొనసాగించాలని ప్రజాప్రతినిధులు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది కానీ ఇప్పుడున్న అధికారులు వేరు గతంలో మంజూరు చేసి బదిలీ అయిపోయి వెళ్లిన అధికారులు వేరు ఇక్కడ విషయం గమనించాల్సింది ఏమిటంటే అప్పటి పాలకులకు అడుగులకు మడుగులొత్తిన అధికారులు దర్జాగా విధులు నిర్వహిస్తున్నారు. జిల్లా కలెక్టర్ గాని జిల్లా మంత్రి గానీ ఎమ్మెల్యేలు గానీ ఒక్కరంటే ఒక్కరు వారిపై చర్యలు తీసుకోలేదు పైగా కొత్తగా వచ్చిన తాసిల్దార్ లపై విచారణ పేరిట కాలయాపన చేస్తుండటం వల్ల ఎవరికి లాభం అనే ప్రశ్న ఉ త్పన్నమవుతుంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో భారీ అవినీతి జరిగినట్లు రెవెన్యూ అధికారులు గుర్తించారు. అయితే ఇదే రెవెన్యూ అధికారులు చేసిన తప్పిదాన్ని మాత్రం బయటికి చెప్పడం లేదు దీనిని బట్టి చూస్తే దట్ ఇస్ రెవెన్యూ పవర్ అన్నట్లు కనిపిస్తుంది.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు త్వరగా చేయండి

### జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి

మహబూబ్ నగర్ ప్రతినిధి సాక్ష్యం మే 14:
ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన వాటిని గ్రౌండింగ్ త్వరగా చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి





సూచించారు. బుధవారం నవాబ్ పేట్ మండలంలో దేపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కలెక్టర్ పరిశీలించారు. దేపల్లి గ్రామం లో 93 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా ఇందులో 40 ఇండ్ల గ్రౌండింగ్ కాలేదని,త్వరగా చేయాలని ఆదేశించారు ఇందిరమ్మ కమిటీ లు ఇండ్లు మంజూరైన లబ్ధి దారులు నిర్మాణం చేసుకునేలా ప్రోత్సహించాలని అన్నారు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారుల తో కలెక్టర్ మాట్లాడారు ఇండ్లు ఎప్పటివరకు పూర్తి చేస్తారు ఇంటి నిర్మాణం ననుసరించి దశల వారీగా డబ్బులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు ఇల్లు నిర్మాణానికి మొత్తం ఖర్చు ఎంత వస్తుంది మేస్త్రీలకు ఎంత చెల్లిస్తున్నారని కలెక్టర్ అడిగారు.ప్రభుత్వ డిజైన్ ప్రకారం ఇందిరమ్మ .ఇంటి నిర్మాణం చేసుకోవాలని సూచించారు పేద వాళ్లు ఇండ్లు తక్కువ ఖర్చుతో నిర్మాణం చేయాలని సూచించారు తర్వాత ఇందిరమ్మ కమిటీ లతో మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ చేసిన కలెక్టర్: నవాబ్ పేట్ మండలంలో చౌడూర్ గ్రామంలో ఐ.కె.పి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను కలెక్టర్ తనిఖీ చేశారు.రైతులతో మాట్లాడారు. నిర్ణీత తేమ శాతం పరిశీలించి కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్స్ , గన్ని సంచులు, కావలసిన అన్ని సౌకర్యాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం సూచించిన విధంగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు.

## సీబీఎస్సీ ఫలితాల్లో పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ హవా..

సికింద్రాబాద్, సాక్ష్యం

హైదరాబాద్... గండిపేటలోని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు 2024%-%25 విద్యా సంవత్సరం సీబీఎస్సీ బోర్డు పరీక్షలలో అసాధారణ ప్రతిభను ప్రదర్శించారు. ఈ బ్యాచ్ పాఠశాల మొట్టమొదటి గ్రేడ్-12 బ్యాచ్ కావడంతో యాజమాన్యం ఆనందాన్ని వ్యక్తం చేస్తోంది. విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత రేటు, 79.7 శాతం సగటు స్కోరుతో





అధిక బెంచ్‌మార్క్‌ను నెలకొల్పారు. 10వ తరగతి విద్యార్థులు కూడా పాఠశాల విద్యాపరమైన అత్యుత్తమ సంప్రదాయాన్ని కొనసాగించారు. 100 శాతం ఉత్తీర్ణత, 85.4 శాతం అత్యుత్తమ సగటును సాధించడంతో విద్యార్థులను చూసి ఉపాధ్యాయులు గర్వపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హేమ మాడభూషి ఫలితాలను అధికారికంగా ప్రకటించారు. విద్యార్థుల పట్టుదల, క్రమశిక్షణను ఆమె అభినందించారు. 12వ తరగతి టాపర్లలో స్నేహ కుమారి (96 శాతం), దివిజత్ సోమాని (95శాతం), ఎం. భగవి రెడ్డి (94శాతం) ఉన్నారు. 10వ తరగతిలో టాపర్లుగా డోంగిషరపు రిషభ్ (98.2శాతం), కీర్తి కుప్ప (97.6శాతం), గౌరీ కుమారి (97శాతం) నిలిచారు. పాఠశాల ఛైర్మన్ మల్కా కొమరయ్య విద్యార్థుల విజయాలను ప్రశంసించారు. వారి విజయాన్ని కేంద్రీకృత కృషి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల అచంచలమైన మద్దతును అభినందించారు.

## హెల్మెట్ ఒక వస్తువు కాదు..

### ప్రాణాలను కాపాడే ఆయుధం
### ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటి%శీ%చాలి
### ఏసీపి శంకర్ రాజు

సికింద్రాబాద్, సాక్ష్యం..

టిటిఐ బేగంపేట్ ఆధ్వర్యంలో అమీర్‌పేటలోని టాటా ఏఐజి ఇన్సూరెన్స్ సిబ్బందితో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. హైదరాబాద్ కమీషనర్ సి.వి. ఆనంద్, ట్రాఫిక్ జాయింట్ సి.పి. జోయల్ డేవిస్, రాహుల్ హెగ్డే డి.సి.పి. ట్రాఫిక్-1 ఆదేశాల మేరకు బుధవారం, నార్త్ జోన్ ఏసిపి జి.శంకర్ రాజు, బేగంపేట టి టి ఐ నాగుల అశోక్ అమీర్పేట్ లోని టాటా ఏఐజి ఇన్సూరెన్స్ సిబ్బందికి రోడ్డు ప్రమాదాల గురించి సమాచారం





అందించారు. నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి వేగం అంతిమ ప్రయాణం అవుతుందని తెలిపారు. అందరు రహదారులపై ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలి. ట్రిపుల్ రైడింగ్, ఓవర్ స్పీడ్, సిగ్నల్ జంపింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ మొదలైన ట్రాఫిక్ ఉల్లంఘనలు చేయడం వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. దాని వల్ల వారి అమూల్యమైన ప్రాణాలు పోగొట్టుకోవడమే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా హాని కలిగించడం వలన వారి యొక్క కుటుంబాలలో విషాదఛాయలు నెలకొంటున్నాయన్నారు.డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదు ఇది చట్టరీత్యా నేరం. ప్రతి ఒక్కరు వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలి. మద్యం సేవించి వాహనం నడపడం అతి ప్రమాదకరం అని చెప్పారు. వాహనాలు ఎప్పుడు కూడా నిర్లక్ష్యంగా నడపరాదు అన్నారు. వారికి కలిగిన సందేహాలను కూడా వివరించారు.ఈ కార్యక్రమంలో దాదాపు 1000 మంది సిబ్బంది మరియు డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్ ఎ. గోపాల్ రావు, డిప్యూటీ మేనేజర్ డి. సురేష్ బాబు మరియు బేగంపేట టిటిఐ సిబ్బంది అయాన్ మరియు కృష్ణ పాల్గొన్నారు.

## శ్రీ షిర్డీ సాయిబాబా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఖేడ్ శాసనసభ్యులు అనుపమ సంజీవరెడ్డి దంపతులు

**నారాయణఖేడ్ నియోజకవర్గంబిమే 14( సాక్ష్యం న్యూస్ ):**

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో



నా రా య ం ణ ఖే డ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి జన్మదిన సందర్భంగా శ్రీ షిర్డీ సాయిబాబా స్వామివారికి ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే ని ఆలయ కమిటీ సభ్యులు గజమాలతో సన్మానించి జన్మదిన వేడుకలు ఆలయంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో వారితోపాటు ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే గారి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోని ఇందిరమ్మ రాజ్యంలోనే పేద ప్రజల కలలు సాకారం

### మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ :

జనగామ జిల్లా చిల్పూర్ మండలం గార్లగడ్డ తండా గ్రామంలో మార్చి 16న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన ఇందిరమ్మ ఇళ్ల శిలాఫలకాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి బుధవారం రోజున ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఎన్నో ఏళ్ళుగా ఎదురుచూస్తున్న పేద ప్రజల స్వంత ఇంటి కల సాకారం అవుతోందని అన్నారు. నియోజకవర్గంలో మండలానికి ఒక గ్రామం చొప్పున పైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక చేసినట్లు అందులో భాగంగా చిల్పూర్ మండలంలో ప్రత్యేక ప్రేమతో గార్లగడ్డ తండా గ్రామాన్ని ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. అందుకే గ్రామంలోని అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని వెల్లడించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు వాళ్ళు వెంటనే పనులు ప్రారంభించాలని, ఇప్పటికే పనులు ప్రారంభించిన లబ్ధిదారులకు లక్ష రూపాయలు జమ అయిందని తెలిపారు. లబ్ధిదారులు ఇంటి నిర్మాణాన్ని 600అడుగులు మించకుండా కట్టుకోవాలని సూచించారు. అప్పుడే బిల్లులు తొందరగా వస్తాయని, 600అడుగుల పైన నిర్మాణం చేస్తే బిల్లు రాక ఇబ్బంది పడాల్సి వస్తుందని తెలిపారు. గార్లగడ్డ తండాకుమల్లన్న గండి వల్ల రెండు పంటలకు సాగు నీరు అందుతుంది తెలిపారు. నేను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాతనే గార్లగడ్డ తండాకు బీటి రోడ్డు మంజూరు అయిందని, ఇల్లు వచ్చాయని, మల్లన్న గండి రిజర్వాయర్ వచ్చిందని, గ్రామంలో త్రాగు నీటి సమస్యను వెంటనే





పాఠశాల, గుడి నిర్మాణం చేసుకున్నామని గుర్తు చేశారు. పని చేసే వారిని ఎన్నుకుంటే అభివృద్ధి జరుగుతుందని, తాగి తినే వారిని ఎన్నుకుంటే 15ఏళ్లలో ఏం అభివృద్ధి జరిగిందో మీరే చూశారని అన్నారు. పరిష్కరిస్తానాని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డీఈ, తహసీల్దార్, ఎంపిడివో, మహిళలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు సంక్షేమ ఫలాలు

జనగామ జిల్లా బ్యూరో, సాక్ష్యం న్యూస్ :





చిల్పూర్ మండల కేంద్రంలోని కొత్తపల్లిలో 30 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డు బుధవారం రోజున ప్రారంభిత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగాహాజరయ్యారు ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే గారికి ఘన స్వాగతం పలికారు. సిసి రోడ్డు ప్రారంభోత్సవ అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఏ నియోజకవర్గానికి రానన్ని అభివృద్ధి నిధులు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి తీసుకువచ్చానని అన్నారు. అలాగే తీసుకువచ్చిన అభివృద్ధి నిధులను వేగంగా పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని తెలిపారు. కొత్తగా ఏర్పాటైన చిల్పూర్ మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. మండల కేంద్రంలోనే మండల కార్యాలయాల నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు. మల్లన్న గండి ఎత్తిపోతల పనులను పూర్తి చేసి వచ్చే జులై వరకు రెండు పంటలకు సాగు నీరు అందిస్తాని వెల్లడించారు. కొత్తపల్లిలో ఈ రోజు 30లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించుకున్నామని, త్వరలోనే మరో 25లక్షల సిసి రోడ్డు పనులకు మంజూరు ఇస్తానని అలాగే స్మశాన వాటిక సిసి రోడ్డు పనులకు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు. వచ్చే 3ఏళ్లలో ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నెలబెట్టుకుంటానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి అత్యధిక నిధులు తీసుకురావడంతో పాటు నియోజకవర్గ ప్రజల గౌరవం పెంచే విధంగా పని చేస్తానని స్పష్టం చేశారు. అందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల ఆశీర్వాదం, ఆశీస్సులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా, వైద్యం ప్రభుత్వ ప్రధాన ఎజెండా

మెదక్ జిల్లా ప్రతినిధి, సాక్ష్యం న్యూస్ 14 మే:

బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల సన్మాన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఇంటర్మీడియట్ అధికారిని మాధవి, సంబంధిత కళాశాల ప్రిన్సిపల్స్, విద్యార్థినీ విద్యార్థులతో మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో కార్పొరేట్ స్థాయికి దీటుగా విద్యా బోధన జరుగుతుందని, కష్టపడి చదువుకుని ఈరోజు ఉన్నత స్థానంలో మంచి ఫలితాలు సాధించి ప్రతిభా పురస్కారాలు అందుకోవడం అభినందనీయమని తెలిపారు. ప్రభుత్వం విద్యా వైద్యం ప్రధాన అజెండాగా ముందుకు పోతుందని, శాసనసభ్యులుగా గెలుపొందిన 14 నెలల్లో క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పాఠశాలలు పరిశీలించినప్పుడు బాలికలు మరుగుదొడ్లు లేక చాలా ఇబ్బంది పడే వారిని అన్ని పాఠశాలల్లో మరుగుదొడ్లు వసతిని కల్పించామని తెలిపారు. విద్యా శాఖలో సమూల మార్పులు చోటు చేసుకునే విధంగా రామాయంపేట లో 200 కోట్ల రూపాయలతో 20 ఎకరాలలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలను మంజూరు చేసుకున్నామన్నారు,

విద్య వైద్య రంగాలలో మౌలిక వసతులు కల్పించుకుంటూ ప్రభుత్వ విద్యను బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మెదక్ లో ఇంటర్మీడియట్ స్పాట్ వాల్యూషన్ సెంటర్స్ తీవ్ర సమస్యగా గుర్తించి ఇంటర్మీడియట్ వ్యాల్యూషన్ సెంటర్ మంజూరు చేయించిన ఘనత మాదేనని తెలిపారు. పిల్లలకు స్కాలర్షిప్ ఆగిపోయిందని గుర్తించి మూడు కోట్ల రూపాయల స్కాలర్షిప్ మంజూరు చేయించామని చెప్పారు. మెదక్ నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలో ఉన్నత విద్య నాభ్యసించడానికి ప్రభుత్వం తరఫున అన్ని సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసిస్తూ ఉత్తమ ఫలితాలు సాధించడం గర్వించదగ్గ విషయం అన్నారు ఈ ప్రతిభా పురస్కారాల సన్మాన కార్యక్రమం ఇది మీ ఒక్కరికే సన్మానం కాదని మీ కాలేజీల్లో చదువుకున్న ప్రతి ఒక్కరికి సన్మానం లాగా భావించాలని కలెక్టర్ అన్నారు. ఎంతోమంది తల్లిదండ్రులు అధిక ఫీజులు వెచ్చించి కార్పొరేట్ కళాశాలలో చేర్పిస్తారని, ఈరోజు ప్రైవేట్ కాలేజీలకు దీటుగా మన ప్రభుత్వ కళాశాలలు రూపుదిద్దుకొని ఉత్తమ ఫలితాలు సాధించుకోవడం జరిగిందన్నారు. ఇంటర్మీడియట్ తర్వాత కూడా పై చదువుల్లో లెక్చరర్స్ గైడెన్స్ తో ప్రణాళిక బద్ధంగా ముందుకు పోవాలన్నారు. అనంతరం ఇంటర్మీడియట్లో ఉత్తమ ఫలితాలు సాధించిన (200) మంది విద్యార్థినీ విద్యార్థులను, 50 కళాశాల ప్రిన్సిపాల్ ను మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సన్మానించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్స్, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు




## బాలవికాస సంస్థ సహకారంతో కారల్ మార్క్స్ కాలనీలో చేతి పంపు ప్రారంభం

**నర్సంపేట మే14(సాక్ష్యం న్యూస్ ) :**

నర్సంపేట పట్టణంలోని మాదన్నపేట రోడ్డు ఒకటవ వార్డు పరిధిలోని కారల్ మార్క్స్ కాలనీలో బాలవికాస సహకారంతో బాలవికాస ప్రతినిధులు చేతి పంపును ప్రారంభించారు. కారల్ మార్క్స్ కాలనీలో గత 14 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న పేదలకు మంచినీటి సౌకర్యం లేకపోవడంతో కాలనీవాసులు కందికట్ల వీరేష్ న్యాయవాది సహకారంతో బాలవికాస వారిని కలిసి దరఖాస్తు చేశారు. అందుకు స్పందించిన బాలవికాస సంస్థ కారల్ మార్క్స్ కాలనీలో బోరు వేసి పైపు కలెక్షన్ ద్వారా బోరింగ్ ను ఏర్పాటు చేశారు. బాలవికాస వాటర్ ప్లాంట్ రాష్ట్ర కమిటీ సభ్యులు పుచ్చకాయల కృష్ణారెడ్డి , బాలవికాస చేతి పంపుల జిల్లా ఇంచార్జ్ మామిడాల ప్రశాంత్ గౌడ్ , కందికట్ల వీరేష్ (న్యాయవాది) తో పాటుగా దొమ్మటి సంతోష్ చేతి పంపను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా బాలవికాస ప్రతినిధులు పుచ్చకాయల కృష్ణారెడ్డి ప్రశాంత్ గౌడ్ లు మాట్లాడుతూ బాల వికాస ఫౌండర్ అయిన బాల అక్క కృషితోటి దేశవ్యాప్తంగా పేదలు బడుగు



బలహీన వర్గాలు వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోని ఏరియాలలో బాలవికాస సహకారంతోటి చేతిపంపులు వాటర్ ట్యాంకులు వాటర్ ప్లాంట్లు మరుగుదొడ్లు ఆర్థికంగా వెనుకబడిన చదువుకుంటున్న పిల్లలకు ఆర్థిక సహాయం పుస్తకాలు నోట్స్ లు లాంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు రాజకీయాలకు మతాలకు ప్రాంతాలకు అతీతంగా సేవలు నిర్వహిస్తున్నామని అన్నారు. బాలవికాస సేవలను పేద ప్రజలు మరింత వినియోగించుకోవాలని భవిష్యత్తులో బాలవికాస స్వచ్ఛంద సేవ కార్యక్రమాలలో ప్రజలందరూ పాల్గొని అభివృద్ధికి బాటలు వేసుకోవాలని అన్నారు. కారల్ మార్క్స్ కాలనీలో నివాసం ఉంటున్న పేదల కోసం ఈ బోరింగ్ ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు బాలవికాస చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఆరిఫ్, గుజ్జుల శివ ,పెండ్యాల మల్లేష్, పులిపాక రాజేష్ రవళి ,ముప్పారపు రాజు, బాబా, ఈసంపల్లి మల్లేష్, కుక్కల నరసమ్మ శ్రీను ,కోటి, చాంద్ బి, హసీనా గుజ్జుల వెంకన్న ,సాంబార్ సునీత ,పోశాలు ,మైరూ నిషా,జ్యోతి, నాగమణి ,గణేష్ తదితర కాలనీవాసులు పాల్గొన్నారు.

## శిక్షణ ద్వారా నైపుణ్యత అభ్యసన సామర్థ్యం పెంపందించుకోవాలి

### గుణాత్మక విద్య నైపుణ్యత శిక్షణా తరగతులు పరిశీలించిన, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 14 (సాక్ష్యం న్యూస్):

గుణాత్మక విద్య శిక్షణ ద్వారా విద్యార్థులకు తరగతి గదుల్లో అభ్యాసన భయం పోగొట్టి మరింత ఫలితాలు, ప్రతిభ చాటుకునేలా విద్యార్థులను తయారు చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు బుధవారం అనంతరం మోడల్ స్కూల్లో 274 మంది ఉపాధ్యాయులతో జరుగుతున్న ఉపాధ్యాయ నైపుణ్యత శిక్షణ తరగతులను. కలెక్టర్ పరిశీలించి, పలువురు ఉపాధ్యాయులను





పాఠశాలలో జరుగుతున్న బోధన అంశాలపై సవివరంగా ప్రశ్నించారు. ఉపాధ్యాయులు ఏ విధంగా పనిచేస్తే మరింత మెరుగైన విద్య అందించవచ్చు అడిగి తెలుసుకున్నారు. ఏజెన్సీ ప్రాంతాల విద్యార్థులపై ఉపాధ్యాయులు మరింత శ్రద్ధ వహించాలన్నారు. కొత్తగూడ మండలంలోని ఓ పాఠశాల ఉపాధ్యాయిని విద్యార్థులు స్కూల్స్ కు సరిగా హాజరు కాకపోవడంతో గణితం, ఆంగ్ల బాషా నైపుణ్యత సాధించలేకపోతున్నారని తెలిపారు. దీనిపై కలెక్టర్ మాట్లాడుతూ ఆంగ్ల భాష,గణితం సబ్జక్ట్స్ పై విద్యార్థులకు మక్కువ పెంచేలా చర్యలు తీసుకోవాలని, తరగతి గదుల్లో లెర్నింగ్ లెవెల్ పెంపొందించాలని ప్రత్యేక తరగతులు తీసుకోవాలని తెలిపారు.తెలుగు లాంటి లాంగ్వేజ్ పరీక్షల్లో విద్యార్థులు వెనుక పడకుండా చూసుకోవాలి తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు సాధించిన అత్యుత్తమ ఫలితాలకు అనుసరించిన పద్ధతులు 7,8,9 తరగతులలో అనుసరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్జేడి సత్యనారాయణ,జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రవీందర్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, శ్రీరాములు, ప్రోగ్రాం అధికారులు చంద్రశేఖర్ ఆజాద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జీవన్ రెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట..

న్యూఢిల్లీ, మే14 (సాక్ష్యం):

ఆర్మూర్ మాజీ శాసనసభ్యుడు జీవన్ రెడ్డికి సర్వోన్నత న్యాయస్థానంలో ఊరట లభించింది. మొయినాబాద్ ప్రాంతంలో ప్రైవేటు భూమిని ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టారన్న ఆరోపణలకు సంబంధించిన కేసులో సుప్రీంకోర్టు ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది.

ఈ వ్యవహారంలో దర్యాప్తునకు పూర్తిగా సహకరించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. గతంలో ఇదే భూ వివాదానికి సంబంధించి జీవన్ రెడ్డి దాఖలు చేసుకున్న పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. దర్యాప్తు ప్రక్రియకు సంపూర్ణంగా సహకరించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ జీవన్ రెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

## పండుగ వాతావరణంలో మహానాడు నిర్వహించాలి

**మంత్రి, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్**

**తెదేపా మహానాడుకు ఏర్పాట్లు**

**మే 27 నుంచి కడపలో నిర్వహణ**

**మే 29న బహిరంగ సభ**

**ఏర్పాట్ల గురించి నేతలతో సుదీర్ఘంగా చర్చ**

అమరావతి, మే14 (సాక్ష్యం): మంగళగిరి తెలుగుదేశం పార్టీ మహానాడుకు ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.. మహానాడును మే 27 నుంచి 28 వరకు కడపలో పండుగ వాతావరణంలో నిర్వహించనున్నట్లు మంత్రి, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తెలిపారు. మహానాడు ఏర్పాట్లపై పొలిట్ బ్యూరో సమావేశానికి ముందు ఆయన మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మహానాడు కమిటీల కన్వీనర్లు, కో కన్వీనర్లతో సమావేశమయ్యారు. మహానాడు ఏర్పాట్ల గురించి నేతలతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా పలువురు మంత్రులు, సీనియర్ నేతలకు బాధ్యతలు అప్పగించారు. పొలిట్ బ్యూరో సమావేశంలో మహానాడు ఏర్పాట్లపై మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలోని మంత్రుల కమిటీ నివేదిక ఇవ్వనుంది. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. "ఏటా మహానాడును పండుగ వాతావరణంలో నిర్వహిస్తున్నాం. పార్టీ కష్టకాలంలో ఉన్నా. అధికారంలో ఉన్న మహానాడును నిర్వహించాం. గత ప్రభుత్వంలో మహానాడుకు అడుగడుగునా ఇబ్బందులు పెట్టారు. అయినా ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేశారు. పార్టీ ఆవిర్భావం తర్వాత చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా తిరుగులేని మెజార్టీ సాధించాం. మహానాడుకు వచ్చే కార్యకర్తలకు వసతి, రవాణాకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి" అని నేతలకు దిశానిర్దేశం చేశారు. మూడు రోజుల పాటు జరిగే ఈ మహానాడులో.. మొదటి రోజు తెదేపా విధి విదానాలు, సిద్ధాంతాలు, కార్యాచరణపై చర్చించనున్నారు. రెండో రోజు రాష్ట్రం కోసం కూటమి ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై రూపొందించిన తీర్మానాలు చేయనున్నారు. మూడో రోజు బహిరంగ సభ నిర్వహించనున్నారు. పార్లమెంట్ మహానాడు, నియోజకవర్గ మహానాడు నిర్వహణపైనా ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, సవిత, పి. నారాయణ, గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డోలా బాలవీరాంజనేయ స్వామితో పాటు సీనియర్ నేతలు బీద రవిచంద్ర యాదవ్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, దామచర్ల సత్య. రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డి, వీరంకి వెంకట గురుమూర్తి, మంతెన రామరాజు, సి.భూపేష్ రెడ్డి, ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, ఆర్. మాధవి రెడ్డి, జీవీ ఆంజనేయులు, మంతెన సత్యనారాయణ రాజు, చింతకాయల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దిరెడ్డి, కుటుంబసభ్యులపై క్రిమినల్ కేసులు పెట్టండి

### మంత్రి పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు

అమరావతి, మే14 (సాక్ష్యం): చిత్తూరు జిల్లాలో అటవీ భూముల్ని ఆక్రమించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన కుటుంబసభ్యులపై క్రిమినల్ కేసులతో పాటు అటవీ చట్టాల ప్రకారం కూడా కేసులు నమోదు చేయాలని ఆ శాఖ ఉన్నతాధికారులను ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. పెద్దిరెడ్డి కుటుంబం అటవీ భూముల్ని ఆక్రమిస్తుంటే అడ్డుకోలేకపోయిన అధికారులను గుర్తించి వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. పెద్దిరెడ్డి కుటుంబం చిత్తూరు జిల్లాలో అటవీ, ప్రభుత్వ, బుగ్గ మఠం భూముల్ని ఆక్రమించినట్లు వచ్చిన ఆరోపణలపై విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీ విచారణ చేసి పవన్ కల్యాణ్‌కు నివేదిక అందజేశారు. ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులు పెట్టాలని, భూములు ఆక్రమణలకు గురవుతుంటే రక్షించలేని అధికారులను బాధ్యుల్ని చేయాలని డీజీ సిఫార్సు చేశారు. నివేదికను పరిశీలించిన పవన్ కల్యాణ్ అటవీ భూముల ఆక్రమణలపై ఆ శాఖ ఉన్నతాధికారులతో చర్చించారు. అనంతరం విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీ సిఫార్సులకు అనుగుణంగా చర్యలకు ఉపక్రమించాలని అధికారులను ఆదేశించారు.వ చిత్తూరు జిల్లా మంగళంపేటలో వైఎస్సార్సీపీ నేత, మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబ అటవీ, ప్రభుత్వ, బుగ్గ మఠం భూముల్ని ఆక్రమణ నిజమేనని త్రిసభ్య కమిటీ ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిన విషయం తెలిసిందే. అటవీ ప్రాంతంలో 27 ఎకరాల భూ ఆక్రమణకు



పాల్పడినట్లు జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఫారెస్ట్ కన్జర్వేటర్లతో కూడిన జాయింట్ కమిటీ తేల్చింది. అనుమతి లేకుండా అటవీ ప్రాంతంలో బోరు తవ్వి, వ్యక్తిగత అవసరాలకు ఉపయోగించుకున్నారని కమిటీ పేర్కొంది. పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, ఇందిరమ్మ, ద్వారకానాథ్‌రెడ్డి పేర్లతో 75.74 ఎకరాలకే రిజిస్ట్రేషన్ దస్తావేజులుండగా, పట్టాదారులు 103 ఎకరాలకు కంచె వేసినట్లు కమిటీ గుర్తించింది. అంటే 27.98 ఎకరాల అటవీ భూమిని ఆక్రమించినట్లు పేర్కొంది. 1968 సెప్టెంబరు 16 నాటి మంగళంపేట అటవీ గెజిట్ ప్రకారం 2.413 కిలో మీటర్ల మేర 30 అడుగుల వెడల్పుతో 2.0574 హెక్టార్ల విస్తీర్ణంలో దారికి అనుమతించారు. పెద్దిరెడ్డి కుటుంబీకులు 2.50 కిలో మీటర్ల రహదారి నిర్మించారు. అనుమతించిన దాని కన్నా 87 మీటర్లు అధికంగా దారి వేసినట్లు కమిటీ గుర్తించింది. మంగళంపేటలోని 295, 299 సర్వే నంబర్లలో 75.75 ఎకరాలకు రైత్వారీ పట్టా ఉండగా, 2001, 2002 సంవత్సరాల్లో 295, 296 సర్వే నంబర్ల పేరుతో రిజిస్ట్రేషన్ లావాదేవీలు, 2017లో అడంగల్ సవరణలు ఎందుకు జరిగాయో అర్థం కావడం లేదని కమిటీ పేర్కొంది. ఫిబ్రవరి 11వ తేదీన ప్రభుత్వానికి కమిటీ నివేదిక ఇచ్చింది.

## 20 వరకు గోవిందప్ప బాలాజీకి రిమాండ్

**విజయవాడ ఏసిబి కోర్టు ఆదేశాలు**

**సిట్ విచారణకు ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి**

విజయవాడ,మే14 : ఏపీ మద్యం కేసలో 33వ నిందితుడిగా ఉన్న గోవిందప్ప బాలాజీకి విజయవాడ ఏసీబీ కోర్టు ఈనెల 20వరకు రిమాండ్ విధించింది. దీంతో గోవిందప్పను అధికారులు విజయవాడ జైలుకు తరలించారు. ఈ కేసులో అతడిని మైసూరులో గుర్తించి అరెస్ట్ చేసి బుదశారం కోర్టులో ప్రవేశ పెట్టారు. వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో కొల్లగొట్టిన రూ.వేల కోట్ల ముడుపుల సొత్తును డొల్ల కంపెనీలకు మళ్లించి 'అంతిమ లబ్ధిదారు'కు చేర్చడంలో క్రియాశీలక పాత్ర పోషించిన భారతి సిమెంట్స్ పూర్తికాలపు డైరెక్టర్ గోవిందప్ప బాలాజీని సిట్ అరెస్టు చేసింది. ఈ కేసులో 33వ నిందితుడి (ఏ33)గా ఉన్న ఆయన మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు అత్యంత సన్నిహితుడు. జగన్ సతీమణి భారతి తరఫున ఆర్థిక వ్యవహారాలన్నీ చూస్తుంటారు. నెల రోజులుగా పరారీలో ఉన్న గోవిందప్ప బాలాజీ కోసం మూడు రాష్ట్రాల్లో గాలించిన సిట్ బృందాలు.. కర్ణాటక, తమిళనాడు సరిహద్దుల్లోని చామరాజనగర జిల్లా బీఆర్‌హిల్స్ అటవీ ప్రాంతంలో ఉన్నారని గుర్తించి అక్కడే మాటు- వేశాయి. మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో ఎరకనగడ్డె కాలనీలోని ఓ వెల్‌నెస్ సెంటర్ బయట ఆయన్ను అదుపులోకి తీసుకున్నాయి. ఇదిలావుంటే మద్యం కుంభకోణం కేసులో ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి సిట్ విచారణకు హాజరయ్యారు. వీరిద్దరూ ఈ కేసులో ఏ31, ఏ32 నిందితులుగా ఉన్నారు. ఈ కేసుకు సంబంధించి మే 16 వరకు తదుపరి చర్యలు చేపట్టవద్దని ఇటీవల సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, విచారణకు హాజరుకావాలని పేర్కొంది. ఈ నేపథ్యంలో ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డిని విజయవాడలోని సిట్ కార్యాలయంలో అధికారులు విచారించారు. వైకాపా హయాంలో జరిగిన రూ.వేల కోట్ల మద్యం కుంభకోణంలో.. నాటి సీఎంవో కార్యదర్శి ధనుంజయ్‌రెడ్డి, జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి, భారతి సిమెంట్స్ పూర్తికాలపు డైరెక్టర్ గోవిందప్ప బాలాజీలను ఇటీవల సిట్ నిందితులుగా చేర్చింది.

# టిడిపి పొలిట్ బ్యూరో కీలక నిర్ణయం

**మూడుసార్లు ఒకే పదవిలో ఉన్నవారికి ఉద్వాసన**

**ఆరేళ్లుగా ఉన్న పార్టీ మండల అధ్యక్షుల మార్పు**

**లోకేశ్ ప్రతిపాదనలకు పార్టీలో ఆమోద ముద్ర**

**అమరులైన వారికి సంఘీభావంగా 16, 17, 18ల్లో తిరంగా ర్యాలీలు**

అమరావతి,మే14( : టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధవారం సాయంత్రం అమరావతిలో జరిగిన తెలుగుదేశం పొలిట్ బ్యూరో సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పార్టీకి చెందిన ఒకే పదవిలో మూడుసార్లు కంటే ఎక్కువ ఉండరాదన్న పార్టీ నేషనల్ జనరల్ సెక్రటరీ నారా లోకేష్ ప్రతిపాదనకు తెలుగుదేశం పొలిట్ బ్యూరో ఒకే చెప్పింది. మూడు పర్యాయాలు ఆరు ఏళుగా ఉన్న మండల పార్టీ అధ్యక్షుల్ని మార్చాలని నిర్ణయించారు. మూడు పర్యాయాలు మండల పార్టీ అధ్యక్షులుగా చేసిన వారికి ఆ పైస్థాయి పదవి లేదా ఇతర సమాంతర పదవి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు.

నెలకో సంక్షేమ పథకం అమలు చేసేలా ఏడాది క్యాలెండర్ రూపకల్పనకు పొలిట్ బ్యూరో కీలక నిర్ణయం చేసింది. మే 27, 28, 29 తేదీల్లో మూడు రోజుల పాటు కడపలో మహానాడు నిర్వహణకు పొలిట్ బ్యూరో నిర్ణయం తీసుకుంది.



పార్టీ జాతీయ అధ్యక్ష పదవికి ఈ నెల 27న చంద్రబాబు నామినేషన్ దాఖలు చేయనున్నారు. పహల్గాం ఉగ్రదాడిలో అమరులైన వారికి సంఘీభావం గా 16, 17, 18 తేదీల్లో తిరంగా ర్యాలీలు నిర్వహుచాలని పొలిట్ బ్యూరో నిర్ణయం తీసుకుంది. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కలిసి అన్ని నియోజకవర్గాల్లో తిరంగా ర్యాలీలు చేపట్టాలని నిర్ణయించారు. పార్టీ సభ్యత్వం ఉండి చనిపోయిన వారి కుటుంబాలకు భీమా త్వరగా అందేలా చర్యలకు నిర్ణయం చేశారు. మహానాడు లోగా పార్టీ సంస్థాగత ఎన్నికలు, కమిటీ-లు పూర్తి చేయాలని నిర్ణయించారు. దాదాపు మూడు గంటలపాటు- సాగిన పొలిట్ బ్యూరో సమావేశంలో 12అంశాలపై చర్చుచారు. పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ అమరులకు సంతాపం తెలిపింది. టీడీపీ పోలిట్ బ్యూరో సమావేశ నిర్ణయాలను మంత్రి అచ్చెన్నాయుడు మీడియాకు వెల్లడించారు. ఇటీవల చనిపోయిన పార్టీ నేతలు శ్రేణులకు పొలిట్ బ్యూరో నివాళులర్పించింది. ఆపరేషన్ సిందూర్ విజయవంతంగా నిర్వహించిన ప్రధాని మోదీ, త్రివిధ దళాలకు పొలిట్ బ్యూరో అభినందిస్తూ తీర్మానం చేసింది. పద్మభూషణ్ అందుకున్న పొలిట్ బ్యూరో సభ్యులు నందమూరి బాలకృష్ణకు పొలిట్ బ్యూరో అభినందనలు తెలిపింది. కడపలో తొలిసారి నిర్వహించే మహానాడుకు ఎంతో ఘనంగా ఏర్పాట్లు- చేస్తామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. తక్కువ సమయమే ఉన్నా ఎవరికీ ఏ లోటూ లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు చెప్పారు. శతాబ్దాల రాయలసీమ సమస్యల పరిష్కారానికి మహానాడు వేదిక కానుందన్నారు. కడప గడ్డపై యువగళం పాదయాత్ర సందర్భంగా లోకేష్ ప్రకటించిన రాయలసీమ డిక్లరేషన్ అమలుకు మహానాడు నాంది పలకనుంది. లోకేష్ నేతృత్వంలోని మంత్రుల కమిటీతో మహానాడు నిర్వహణపై ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యి పలు అంశాలపై చర్చించారు. ప్రతి నెలా సంక్షేమం అందేలా ఏడాది క్యాలెండర్ రూపకల్పనకు పొలిట్ బ్యూరో నిర్ణయం తీసుకుందని తెలిపారు. ముందుగానే దీపం పథకం నగదు చెల్లింపులు. లబ్ధిదారుల ఖాతాల్లో సిలిండర్ బుకింగ్ కంటే ముందే నగదు చెల్లించాలని నిర్ణయం తీసుకున్నారు. ఏడాదిలో 3 సిలిండర్ల నగదును ఒకేసారి చెల్లించాలని నిర్ణయించారు. ప్రతి నెలా సంక్షేమం అందేలా ఏడాదికి సరిపడా సంక్షేమ క్యాలెండర్ విడుదలకు నిర్ణయం తీసుకున్నారు. జూన్ 12న ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా లక్ష మంది ఒంటరి మహిళలు, వితంతువులకు ఫించన్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. లక్ష మంది ఒంటరి మహిళలు, వితంతువులకు గత ప్రభుత్వం నిలుపుదల చేసిన ఫించన్లు పునరుద్ధరిం చాలని నిర్ణయించారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు జూన్ 12న ప్రారంభించాలని నిర్ణయించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రెండు నెలల్లో ప్రారంభించేలా చర్యలకు నిర్ణయించారు.

# రాష్ట్రంలో 20 శాతం మేర పశుసంపత్తి వృద్ధి లక్ష్యం

**ఆ లక్ష్యాన్ని చేరుకోవడంలో వ్యాక్సిన్ కీలక పాత్ర**

**వ్యాక్సిన్ అందుబాటులోకి రావడం సంతోషంగా ఉంది**

**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

**బయోలంపివాక్సిన్‌ను ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు**

అమరావతి, మే14 (సాక్ష్యం): భారత్ బయోటెక్ అనుబంధ సంస్థ బయోవెట్ రూపొందించిన లంపీ స్కిన్ డిసీజ్ వ్యాక్సిన్ బయోలంపివాక్సిన్‌ను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లాంఛనంగా ఆవిష్కరించారు. విజయవాడలో పశు సంవర్ధకశాఖ-జీఎఫ్ఎస్టీ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లైవ్‌స్టాక్ టెక్ ఏఐ 2.0 కాన్‌క్లేవ్‌లో ఈ టీకాను ఆవిష్కరించారు. ఈ వ్యాక్సిన్ పశువుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, వ్యాధిలేని పశుపోషణను ప్రోత్సహించడం ద్వారా రైతులకు, పశుసంపత్తి



యజమానులకు మేలు చేస్తుందని బయోవెట్ ప్రతినిధులు సీఎంకు వివరించారు. ప్రపంచంలోనే తొలి, అత్యంత సురక్షితమైన మార్కర్ వ్యాక్సిన్‌గా ఇది గుర్తింపు పొందిందని బయోవెట్ ప్రతినిధులు చంద్రబాబుకు వివరించారు. లంపీ స్కిన్ వ్యాధి నిర్ధారణ, నియంత్రణకు ఇది ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ నుంచి బయోలపివాక్సిన్ ఆమోదం పొందినట్లు చెప్పారు. మన దేశంలో తయారై ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా వ్యాక్సిన్ అందుబాటులోకి రావడం సంతోషంగా ఉందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. పశుపోషణ రంగ అభివృద్ధికి ఇది ఎంతో దోహదం చేస్తుందని చెప్పారు. రాష్ట్రంలో పశుసంపత్తి వృద్ధి లక్ష్యం 20 శాతం మేర ఉందని ఈ వ్యాక్సిన్ ఆ లక్ష్యాన్ని చేరుకోవడంలో కీలక పాత్ర పోషిస్తుందని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ టీకా ప్రతి ఏడాది ఒక్కసారి మూడు నెలల పైబడి ఉన్న పశువులకు ఇవ్వాల్సి ఉంటుంది. బయోవెట్ సంస్థ బెంగళూరులోని తమ ఉత్పత్తి కేంద్రాల ద్వారా 500 మిలియన్ డోసుల ఉత్పత్తి సామర్థ్యం కలిగి ఉంది. ఈ వ్యాక్సిన్ గ్రామాల్లో పశువుల ఆరోగ్యాన్ని కాపాడటంలో, డైరీ రంగ అభివృద్ధి, గ్రామీణ జీవనోపాధిని పరిరక్షించడంలో గణనీయంగా సహాయపడుతుందని సంస్థ ప్రతినిధులు అధికారులకు తెలిపారు. మరోవైపు పశువుల్లో కాప్రిపాక్స్‌వైరస్ కారణంగా లంపీ స్కిన్ వ్యాధి సంభవిస్తుందని నిపుణులు పేర్కొన్నారు. ఇది గోట్‌పాక్స్, షీప్‌పాక్స్ కుటుంబానికి చెందిన వైరస్ అని తెలిపారు. ఇది సోకిన పశువులు జ్వరం బారినపడడమే కాకుండా వాటి చర్మంపై గడ్డలు ఏర్పడుతాయని చెప్పారు. వాటిపై రక్తాన్ని పీల్చే దోమలు, పురుగులు వాలి కుట్టినప్పుడు తీవ్ర రక్తస్రావం అవుతుందన్నారు. ఫలితంగా కొన్ని రోజుల్లోనే అవి బరువు కోల్పోవడంతోపాటు పాల దిగుబడి తగ్గిపోతుందని వెల్లడించారు. దీంతో పాటు శ్వాస, లాలాజల స్రావాలు కూడా మరింత ఎక్కువై పశువుల మరణానికి దారితీస్తుందని తెలియజేశారు.

# 'స్వర్ణాంధ్ర సంకల్పం'..

**ఈ నెల 21, 22, 23లలో పల్లె బాట**

**పాల్గొననున్న ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్, శాఖాధిపతులు**

అమరావతి, మే14 (సాక్ష్యం): ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారులతో పాటు శాఖాధిపతులు ఈ నెల 21, 22, 23 తేదీల్లో పల్లె బాట పడుతున్నారు. స్థానిక సచివాలయంలో కానీ, అంగన్‌వాడీ కేంద్రం/పాఠశాల భవనంలో కానీ రెండు రాత్రులు నిద్ర చేస్తారు. మూడు పగళ్లు అక్కడే ఉంటారు. ప్రజల సాధకబాధకాలు తెలుసుకుంటారు. సివిల్ సర్వీసు అధికారులంతా పల్లె నిద్ర చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా ప్రణాళిక శాఖ ఈ మేరకు కార్యాచరణను సిద్ధం చేస్తోంది.ఈ కార్యక్రమానికి 'స్వర్ణాంధ్ర సంకల్పం' అని పేరు పెట్టారు. దీనికి సంబంధించి ఇప్పటికే ముసాయిదా మార్గదర్శకాల్ని రూపొందించారు. వాటిని సీఎం దృష్టికి తీసుకెళ్లి ఆయన సూచనలకు అనుగుణంగా నిర్ణయం తీసుకోనున్నారు. కార్యక్రమ అమలుకు సంబంధించి త్వరలో అధికారులకు కార్యశాల నిర్వహించనున్నారు. పల్లెలకు వెళ్లే అధికారులు రాజకీయ నేతలకు దూరంగా ఉండాలి. వారి ఇళ్లకు వెళ్లకూడదు. ఉక్కపోతగా ఉందనో, దోమలు కుడుతున్నాయనో రాత్రి సమయాల్లో నేతల ఇళ్లలో బస చేయకూడదు. మొదటి రాత్రి ఎక్కడ నిద్రించాలి, రెండో రాత్రి ఎక్కడ నిద్రించాలో ప్రభుత్వమే సూచిస్తుంది. అక్కడే బస చేసి స్థానికులతో మాట్లాడాలి.స్వర్ణాంధ్ర సంకల్పం కార్యక్రమానికి సివిల్ సర్వీసు అధికారులను మాత్రమే పంపాలని తొలుత అనుకున్నారు. సెలవుల్లో ఉన్న వారిని మినహాయిస్తే రాష్ట్రంలో ఐఏఎస్‌లు 150 మంది, ఐపీఎస్‌లు 90 మంది, ఐఎఫ్ఎస్‌లు 50 మంది కలిపి 290 మంది ఉంటారు. వీరితో పాటు శాఖాధిపతుల్ని కూడా కార్యక్రమంలో భాగస్వాముల్ని చేయాలని తర్వాత నిర్ణయించారు. వీరు సుమారు 100 మంది వరకు ఉంటారు. అంటే దాదాపు 400 మంది వరకు పల్లెనిద్రకు వెళ్లే అవకాశం ఉంది. ఎవరు ఎక్కడికి వెళ్లాలి? అనేదానిపై ప్రణాళికశాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ సారథ్యంలోని ఉన్నతాధికారుల కమిటీ కసరత్తు చేస్తోంది. ప్రభుత్వ పథకాల అమలుపైనా అధికారులు ఇంటింటికీ వెళ్లి వివరాలు తెలుసుకుంటారు. పథకాలు ఎలా అందుతున్నాయి? వాటి అమలులో సాధక బాధకాలేమిటి? ఇంకా ఏమైనా కోరుకుంటున్నారా? ప్రజల అవసరాలేమిటి? పథకాల్లో మార్పులు చేయాలా? అని వారి అభిప్రాయాలు తెలుసుకుంటారు. పొదుపు సంఘాలు, నీటి సంఘాలు, పాఠశాల కమిటీలతోనూ చర్చిస్తారు. స్వర్ణాంధ్ర సంకల్పం కార్యక్రమానికి ప్రత్యేక యాప్ రూపొందించారు. అధికారులు తమ ప్రతి కార్యక్రమానికి సంబంధించిన అంశాన్నీ అందులో నమోదు చేయాలి. పల్లెబాటలో పాల్గొని వచ్చాక తాము గమనించిన అంశాలపై అధ్యయన వివరాలనూ యాప్‌లో పొందుపరచాలి. వాటన్నింటినీ ప్రణాళిక శాఖ క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదిస్తుంది.రెండు రాత్రులు, మూడు పగళ్లు అక్కడే ఉండే అధికారులు స్థానికంగా ప్రభుత్వ సేవలు అందే ప్రతి చోటుకూ వెళతారు. తొలుత గ్రామ/వార్డు సచివాలయానికి వెళ్లి అక్కడి సిబ్బందితో మమేకం అవుతారు. సచివాలయంలో ఎంతమంది ఉంటారు? ఏ బాధ్యతలు చూస్తున్నారు? పని ఒత్తిడి ఏమైనా ఉందా? అని వారితో మాట్లాడతారు. వారి సమస్యలు తెలుసుకుంటారు. గ్రామంలో దీర్ఘకాల సమస్యలు ఏంటి? ఎలాంటి అర్జీలు వస్తున్నాయి? పరిష్కారం అవుతున్నాయా? తదితర అంశాలను వారి నుంచి తీసుకుంటారు.మూడు రోజుల స్వర్ణాంధ్ర సంకల్పంలో భాగంగా అధికారులు గ్రామంలో పాఠశాల, ప్రభుత్వ ఆరోగ్య ఉపకేంద్రం, రైతు సేవా కేంద్రం, అంగన్‌వాడీ, రేషన్ దుకాణం, పశువైద్యశాలలకు వెళ్తారు. అక్కడ ఏర్పాట్లు, ఇబ్బందులు, పౌరులకు అందుతున్న సేవలు తెలుసుకుంటారు. పాఠశాలల్లో విద్యాబోధన, మధ్యాహ్న భోజనం, తాగునీరు, మౌలిక సౌకర్యాలకు సంబంధించి విద్యార్థులతో మాట్లాడతారు.రైతులతో మాట్లాడి గ్రామంలో పండించే పంటలు, చీడపీడలు, వాటి నివారణలో అధికారుల సలహాలు, సూచనలు పంటలకు మద్దతు ధరలపై ఆరా తీస్తారు. రేషన్ దుకాణాలు, వాహనాలు (ఎండీయూ-మొబైల్ డెలివరీ యూనిట్) పనితీరు, నిత్యావసరాల పంపిణీపైనా వివరాలు తీసుకుంటారు. ఆరోగ్య ఉపకేంద్రాలు, ఆసుపత్రుల్లో సేవలు, మందుల లభ్యత పశువైద్య సేవలు, దాణా పంపిణీ, మందుల సరఫరా ఎలా అందుతున్నాయో పరిశీలిస్తారు.

## అనంతపురం జిల్లాలో రెన్యూ ఎనర్జీ కాంప్లెక్స్

అనంతపురం, మే14 (సాక్ష్యం): రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీతో పెద్దఎత్తున పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు ఏపీకి క్యూకడుతున్నాయి. ఇందులో భాగంగా అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం బేతపల్లిలో రెన్యూ సంస్థ రూ. 22వేల కోట్లతో భారతదేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ రెన్యువబుల్ పవర్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయనుంది. ఈ నెల 16వ తేదీన రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఈ భారీ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నారు. దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో మంత్రి లోకేశ్, రెన్యూ ఛైర్మన్ సుమంత్ సిన్హా నడుమ జరిగిన వ్యూహాత్మక చర్చలు ఫలించడంతో ఆరేళ్ల తర్వాత రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు రెన్యూ పవర్ ముందుకు వచ్చింది. రెన్యూ ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టు భారతదేశంలోనే అతిపెద్ద పునరుత్పాదక ఇంధన పెట్టుబడులలో ఒకటిగా నిలవనుంది. ఈ ప్రాజెక్టు తొలిదశలో రెన్యూ సంస్థ 587 మెగావాట్ల సోలార్, 250 మెగావాట్ల విండ్, 415 మెగావాట్ల సామర్థ్యం గల బ్యాటరీ స్టోరేజి యూనిట్లపై రూ.7 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. వివిధ దశల్లో 1800 మెగావాట్ల సోలార్, 1 గిగావాట్ విండ్, 2000 మెగావాట్ల సామర్థ్యం గల బ్యాటరీ స్టోరేజి యూనిట్లపై మొత్తంగా రూ. 22 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్టు దేశంలోనే అతిపెద్ద రెన్యువబుల్ పవర్ కాంప్లెక్స్‌గా ఆవిర్భవించడమే గాక ఏపీ క్లీన్ ఎనర్జీ కెపాసిటీ, గ్రిడ్ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతుంది. 2019కి ముందు 777 మెగావాట్ల సామర్థ్యంతో ఏపీ పునరుత్పాదక ఇంధనరంగంలో ప్రధాన పెట్టుబడిదారుగా ఉన్న రెన్యూ... ఆ తర్వాత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ అరాచక విధానాలతో పెట్టుబడులు పెట్టడం ఆపేసింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక పునరుత్పాదక ఇంధన రంగం మళ్లీ పట్టాలెక్కింది. గతేడాది అక్టోబర్ లో క్లీన్ ఎనర్జీ పాలసీని ప్రభుత్వం విడుదల చేసింది. చంద్రబాబు ప్రభుత్వం అనుసరిస్తున్న ఇండస్ట్రీ ఫ్రెండ్లీ విధానాలు, పెట్టుబడిదారులకు అనుకూలమైన వాతావరణం, రెన్యూవబుల్ ఎనర్జీ పరిశ్రమలకు అందిస్తున్న ప్రోత్సాహకాలను దావోస్ చర్చల్లో మంత్రి లోకేశ్ రెన్యూ పవర్ ఛైర్మన్‌కు వివరించారు. పరిశ్రమల ఏర్పాటుకు ఫాస్ట్-ట్రాక్ అనుమతులు, ఆకర్షణీయమైన ప్రోత్సాహకాలు పునరుత్పాదక ఇంధనరంగంలో పెద్దఎత్తున పెట్టుబడులకు మార్గం సుగమం చేయడమేగాక పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని నింపాయి. దీంతో పునరుత్పాదక ఇంధనరంగంలో పెట్టుబడుల ప్రవాహం మొదలైంది. వచ్చే ఐదేళ్లలో 72 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు రాష్ట్రానికి తీసుకురావడం లక్ష్యంగా పెట్టుకున్న మంత్రి లోకేశ్ ఇప్పటికే పలు కంపెనీలతో చర్చలు జరిపి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పించారు.

## పశు సంవర్ధక శాఖలో కీలక మార్పులు

**ఆధార్ తరహాలో పశువులకు గోధార్**

**తిరుపతి పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టాలని సూచన**

విజయవాడ,మే14 : పశు సంవర్ధక శాఖలో కీలక మార్పులు చెయ్యడానికి ఏపీ ప్రభుత్వం సిద్ధం అవుతోంది. మనుషులకు ఆధార్ తరహాలో పశువులకు గోధార్‌పై కసరత్తు చెయ్యాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. పశు సంవర్ధక శాఖ కాంక్లేవ్‌లో స్టార్టప్ ప్రతినిధులు వివిధ అంశాలను సీఎంకు వివరించారు. బుధవారం ఉదయం విజయవాడలో స్టార్టప్ కంపెనీలతో ముఖ్యమంత్రి ముఖాముఖి నిర్వహించారు. మనుషులకు ఆధార్ లాగా పశువులకు గోదార్‌ను తెస్తున్నట్టు స్టార్టప్ కంపెనీలు సీఎం చంద్రబాబుకు ప్రజెంటేషన్ ఇచ్చాయి. దీనిపై ఆసక్తి చూపిన చంద్రబాబు.. తిరుపతి జిల్లాను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకోవాలని సూచించారు. తిరుపతి జిల్లాలోని అన్ని పశువులకు గోదార్ అనుసంధానం చేయాలన్నారు. కోళ్లకు వచ్చే వ్యాధులను గుర్తించటం, వాటి ఆరోగ్య విషయాలు తెలుపటంపై ప్రత్యేక యాప్ తీసుకురావాలని సీఎం చంద్రబాబు స్టార్టప్ కంపెనీలకు కోరారు. ప్రపంచంలో యువత ఎక్కువగా ఉండేది భారత్‌లోనే అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఆర్థిక సంస్కరణలతో ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం వచ్చిందని చెప్పారు. అప్పుడప్పుడే వస్తున్న ఐటీని సద్వినియోగం చేసుకున్నామన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు- భాగస్వామ్యంతో ఏ పనైనా సులువుగా చేసుకునే పరిస్థితి వచ్చింది. గతంలో ఎక్కడ చూసినా రహదారులు గుంతలతో కనిపించేవి. ప్రభుత్వ, ప్రైవేటు-భాగస్వామ్యంతో రోడ్లను చక్కగా నిర్మించారు. ఇప్పుడు ఎక్కడ చూసినా జాతీయ రహదారుల అభివృద్ధి జరుగుతోంది. సంపద సృష్టించాలి.. ప్రజలకు అందించాలి. పేదరికం లేని సమాజమే లక్ష్యంగా పెట్టుకున్నాం. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తున్నాం. నేను ఎప్పుడూ విద్యార్థిగానే ఉంటా.. అనునిత్యం కొత్త విషయాలు తెలుసుకుంటా. సాంకేతికత ప్రతి ఒక్కరికీ అందుబాటు-లో ఉంది. సాంకేతిక యుగంలో సమర్థత పెంచుకోవాలి. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులు ఉన్నారు.. అందులో తెలుగువాళ్లే అధికం. నా ఆలోచన ఒకటే. మనం బాగుంటేనే చాలదు.. తిరిగి సమాజానికి ఇవ్వాలని చంద్రబాబు అన్నారు.

## అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం ఎప్పుడు కృషి చేస్తుంది

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 14 (సాక్ష్యం న్యూస్):** అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం ఎప్పుడు కృషి చేస్తూ ఉంటుందని వారి సంక్షేమం కోసం అధిక నిధులు పథకాలను మంజూరు చేస్తుందని అన్నారు, ఎమ్మెల్యే మురళి నాయక్, బుధవారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం గీతా కార్మికుల సంక్షేమం కోసం పూర్తిస్థాయి సబ్సిడీతో అందించే కాటమయ్య రక్షణ కవచం కిట్స్ మహబూబాబాద్ పట్టణంలోనీ మహబూబాబాద్ శాసనసభ్యుల





క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓబిసి, అగ్రవర్ణాల పేదలు , ప్రతి ఒక్కరికి ప్రజా సంక్షేమం పై దృష్టి సాధించి వారికి ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తూ నిత్యం వారి తోడుగా ఉంటుందని అన్నారు, గీతా కార్మికులు వృత్తిలో భాగంగా తాటి చెట్లల నుండి ప్రమాదవశాత్తు పడి చనిపోవడం, అంగవైకల్యం జరగడం తరచూ జరుగుతుందని, అలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో ఈ కాటమయ్య కిట్లను (100) పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ కిట్లను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, ఎక్సైజ్ సూపరింటెంట్ కిరణ్ కుమార్, ఎక్సైజ్ స్టేషన్ హౌస్ ఆఫీసర్స్, గీతా కార్మికులు సంబంధిత విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వాయర్ల లైనింగ్ పనులు పూర్తి చేయాలి

### ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్: పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చెన్నూరు, పాలకుర్తి రిజర్వాయర్లపై బుధవారం రోజున సమీక్ష సమావేశం





నిర్వహించిన అనంతరం, శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి అధికారులు, కాంట్రాక్టర్లతో కలిసి నెరుగు పాలకుర్తి రిజర్వాయర్ వద్దకు వెళ్లి పరిశీలన చేశారు.

ఈ సందర్భంగా రిజర్వాయర్‌లో మిగిలి ఉన్న బ్యాలెన్స్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ముఖ్యంగా వర్షాకాలం ప్రారంభానికి ముందే చిన్న చిన్న పనులను ముగించాలనే ఆదేశాలు ఎమ్మెల్యే ఇచ్చారు..రాబోయే వర్షాలకు ముందు రిజర్వాయర్ పనులు పూర్తయితేనే, నీటి నిల్వలు సమర్థంగా వినియోగించుకోవచ్చు. ప్రజలకు మేలు కలగాలంటే ఈ పనుల్లో నిర్లక్ష్యం ఉండకూడదు, అని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సమయంలో వారిని స్థానిక నాయకులు, ఇరిగేషన్ ఇంజినీర్లు, కాంట్రాక్టర్లు కూడా అనుసరించారు. నియోజకవర్గ అభివృద్ధికి శ్రమిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు

### కనీస మద్దతు ధరలకు చట్టబద్దత కష్టం
### లాభసాటి వ్యవసాయం కోసం ప్రభుత్వం కృషి
### భారతీయ కిసాన్ మోర్చా సదస్సులో పురంధేశ్వరి

విజయవాడ,మే14 : వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని భాజపా ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి చెప్పారు. కనీస మద్దతు ధరపై చట్టబద్ధత కష్టం అని అన్నారు. ఒకే పంటను వేర్వేరు రాష్ట్రాల్లో వేర్వేరు పరిస్థితుల మధ్య పండించడమే దీనికి కారణం అన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందన్నారు. ప్రపంచంలో 11వ ఆర్థిక శక్తిగా ఉన్న భారత్.. ప్రధాని మోదీ హయాంలో ఐదో స్థానానికి చేరిందని పురందేశ్వరి అన్నారు. భవిష్యత్తులో జపాన్‌ను అధిగమించి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగనుందని అభిప్రాయపడ్డారు. విజయవాడలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో భారతీయ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర పదాధికారులు, నీటిసంఘాల అధ్యక్షుల సదస్సులో ఆమె మాట్లాడారు. దేశంలో ఇప్పటికీ నూటికి 58 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని చెప్పారు. 70 శాతం మంది గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో ఉన్నారని పేర్కొన్నారు. పర్యావరణ మార్పులు రైతులపై ప్రభావం చూపుతున్నాయని.. వర్షపాతం చూసుకుని అధిక దిగుబడినిచ్చే విత్తనాలు ఎంచుకోవడం ఉత్తమమని వివరించారు. విత్తనాలకు సంబంధించి కేంద్రప్రభుత్వం జీన్ బ్యాంకును ప్రారంభించింది. 100 వెనుకబడిన జిల్లాలపై ప్రత్యేకదృష్టి సారించి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తోంది. కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రూ.3 లక్షల రుణ పరిమితిని రూ.5 లక్షలకు పెంచాం. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను 2006లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఎందుకు అమలు చేయలేదని పురందేశ్వరి ప్రశ్నించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటమే ఏకైక మార్గం..!

### సిపిఐ(ఎం) మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 14 (సాక్ష్యం న్యూస్) కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మభ్యపెడుతున్నారని, ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటమే ఏకైక మార్గమని సిపిఐ (ఎం) మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ అన్నారు. బుధవారం మండలంలోని అబ్బాయిపాలెం గ్రామ శాఖ సమావేశం నందిపాటి వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నా, మధుసూదన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులు లేవని స్వయాన ముఖ్యమంత్రి పదేపదే దివానా తీసే విధంగా మాట్లాడుతున్నారని, ఆయన మాటలు రాష్ట్ర ప్రజలను మోసగించే పద్ధతిలో ఉన్నాయని మధుసూదన్ ఆరోపించారు. గత ఎన్నికల్లో 420



హామీలు ఇచ్చి అందులో ఆరు గ్యారెంటీలు పూర్తి చేయకుండా నిధులు లేవని బుకాయించడం ఏంటని ప్రభుత్వాన్ని నిలదీశారు. ముఖ్యంగా పేద ప్రజలు గత అనేక ఏళ్ల నుండి ఎదురుచూస్తున్న ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ప్రక్రియ పూర్తిస్థాయిలో అమలు కాలేదని, ప్రభుత్వం పెట్టిన ఆంక్షలుతో అసలైన పేదలకు ఇల్లు దక్కని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను క్రమం తప్పకుండా అమలు చేయాలని, లేకుంటే ప్రజా ప్రభుత్వం పై ప్రజలే తిరుగుబాటు చేస్తారని హెచ్చరించారు. దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత స్వాతంత్ర సమరయోధుడు ,తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధుడు ఆదర్శ కమ్యూనిస్టు పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని మే 19న ఘనంగా నిర్వహించాలని, అట్లాగే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని 20న చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నాయకులు జిన్నా లచ్చయ్య,నందిపాటి వెంకన్న, బోడపట్ల రాజశేఖర్, గ్రామ కార్యదర్శి కొండ ఉప్పలయ్య కొండ ఉప్పలయ్య, భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) నాయకురాలు జిన్న మాధవి, నందిపాటి ఉప్పలమ్మ, సీనియర్ నాయకులు ఎర్ర వేంకన్న, తదితరులు ఉన్నారు.

# కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

### మే 20న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి
### సిఐటియు జిల్లా నాయకులు దుండి వీరన్న, బెస్త సంపూర్ణ

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 14 (సాక్ష్యం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక



విధానాలను తీసుకొచ్చిన నేపథ్యంలో దానిని నిరసిస్తూ నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలంటూ అఖిలభారత కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు మే 20న చేపట్టనున్న సార్వత్రిక సమ్మెను బంద్ కార్మికులు, ఉద్యోగ కార్మిక సంఘాలు, జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ పిలుపునిచ్చారు.మహబూబాద్ జిల్లా మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో బుధవారం సార్వత్రిక సమ్మె కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఆవిష్కరణ లో దుండి వీరన్న, బెస్త సంపూర్ణ,పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనాల కోసం భారత ప్రజాస్వామ్యం లో కార్మికులకు కల్పించిన హక్కులను లేకుండా కాలరాస్తుందని వారు కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. గతంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. వాటి స్థానంలో నాలుగు లేబర్ కోట్ల పేరుతో నూతన చట్టం తీసుకొచ్చిందని పేర్కొన్నారు. ఈ చట్టం ద్వారా కార్మికులకు పోరాడే హక్కు సమ్మె చేసే హక్కు మాట్లాడే హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

8 గంటల పని దినాల నుండి 12 గంటల వరకు పెంచిందని దీంతో కార్మికుల శ్రమను దోచుకుని కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతుందని ఆరోపించారు. కార్మికుల ఐక్యతను కోల్పోయే విధంగా కార్మిక సంఘాలపై తప్పుడు అభిప్రాయాలను మోపుతూ కార్మిక సంఘాల పోరాటాలకు విలువ లేకుండా కేంద్ర ప్రభుత్వం పూనుకుందని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని సిఐటియు భావించిందని పేర్కొన్నారు. దేశంలో ఉన్న అన్ని కార్మిక సంఘాల ఐక్యతతో కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే విధంగా మే 20న సార్వత్రిక సమ్మెకు సైరన్ మోగిందని ఈ సమ్మెలో ప్రతి కార్మికుడు ప్రతి ఉద్యోగి ప్రతి శ్రామికుడు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. అసంఘటిత రంగ కార్మికులుగా అమాలీలు ఎన్నో ఏళ్ల నుండి పనిచేస్తున్న వారికి నేటి వరకు సరైన గుర్తింపు లేదని ప్రభుత్వాలు కార్మికుల పేరుతో బడ్జెట్ కేటాయించి ఆ బడ్జెట్ ను కార్మికులకు దక్కకుండా నిధులు దారిమలిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులు ఐక్యంగా ప్రతిఘటించాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు అంగన్వాడి వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు కుమ్మరి గుంట జ్యోతి నాయకురాలు ఉమా సిఐటి బిల్డింగ్ వర్కర్ సీనియర్ అధ్యక్షులు కొండ ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు

## ఆంధ్రప్రదేశ్ గ్రూప్1 పేపర్లను ప్రైవేటు టీచర్లతో దిద్దించారా?

ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన గ్రూప్- 1 పరీక్షల జవాబు పత్రాల వాల్యుయేషన్ కేసుకు సంబంధించి పోలీసులు కోర్టుకు వెల్లడించిన అంశాలు చర్చనీయాంశంగా మారాయి. యూనివర్సిటీ ప్రొఫెసర్లతో దిద్దించాల్సిన గ్రూప్–1 పేపర్లను.. నిబంధనలు పక్కనపెట్టి, ప్రైవేటు టీచర్లతో మొక్కుబడిగా దిద్దించినట్టు తమ విచారణలో తేలిందని పోలీసులు చెబు తున్నారు. ఏపీపీఎస్సీ సమక్షంలో వర్సిటీల్లోని కళాశాలల్లో మూల్యాంకనం చేయాల్సిన పేపర్లను అసలు సంబంధం లేని ఓ థర్డ్ పార్టీతో దిద్దించారని కోర్టుకు నివేదించారు. అయితే, నిబంధనల మేరకే మూల్యాంకనం చేయించామని ఈ కేసులో ఏ- గా ఉన్న ఐపీఎస్ అధికారి, అప్పట్లో ఏపీపీఎస్సీ కార్యదర్శిగా ఉన్న సీతారామాంజనేయులు న్యాయాధికారి వద్ద హాజరు పరిచిన సమయంలో చెప్పారు. ఈ కేసులో ఏ2గా ఉన్న మధుసూదన్.. సీతారామాంజనేయులు ఒత్తిడి చేయడం వల్లే ఈ మూల్యాంకనం కాంట్రాక్టు తీసుకున్నానని చెప్పినట్లు పోలీసులు న్యాయాధికారికి ఇచ్చిన రిపోర్టులో పేర్కొన్నారు. . ఆంధ్రప్రదేశ్‌లో 2018 డిసెంబర్ 31న 169 గ్రూప్–1 పోస్టుల భర్తీకి అప్పటి టీడీపీ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే, 2019 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చింది. అదే ఏడాది మే 26న గ్రూప్–1 ప్రిలిమ్స్ నిర్వహించారు, నవంబర్ 1న ఫలితాలు విడుదలయ్యాయి. 9,679 మంది అర్హత సాధించగా 6,807 మంది 2020 డిసెంబరు 14 నుంచి 20 వరకు జరిగిన మెయిన్స్ పరీక్షలు రాశారు. అప్పట్లో కోవిడ్ ఉధృతంగా ఉండటంతో సంప్రదాయ విధానంలో కాకుండా డిజిటల్ విధానంలో మూల్యాంకనం చేసి ఫలితాలు విడుదల చేస్తామని ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు 2021 ఏప్రిల్ 28న ఏపీపీఎస్సీ ఫలితాలను విడుదల చేసింది.అయితే డిజిటల్ మూల్యాంకనం గురించి నోటిఫికేషన్‌లో పేర్కొనలేదని కొందరు అభ్యర్థులు వేసిన పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు, ఫలితాల వెల్లడిపై స్టే విధించి, సంప్రదాయ విధానంలోనే మూల్యాంకనం చేయాలని ఆదేశాలిచ్చింది. ఆ సమయంలో ఏపీపీఎస్సీ కార్యదర్శిగా పి. సీతారామాంజనేయులు (పీఎస్ఆర్) ఉన్నారు. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో నిబంధనల మేరకు మాన్యువల్‌గా మూల్యాంకనం చేసే సంస్థను టెండర్ ద్వారా ఎంపిక చేయాలి. 'పీఎస్ఆర్ అందుకు విరుద్ధంగా కొటేషన్ ఆధారంగా హైదరాబాద్‌కు చెందిన క్యామ్‌సైన్ సంస్థకు వర్క్ ఆర్డర్ జారీ చేశారు. గతంలో జర్నలిస్టుగా పనిచేసిన పమిడికాల్వ మధుసూదన్‌కు చెందిన క్యామ్‌సైన్ సంస్థకు కనీసం చిన్నపాటి పరీక్షలైనా వాల్యుయేషన్ చేసిన అనుభవం లేదు. కేవలం ఈవెంట్లు,ఫంక్షన్లు ఆర్గనైజ్ చేసే సంస్థకు ఏకంగా గ్రూప్–1 జవాబు పత్రాల




వాల్యుయేషన్ అప్పగించారు. ఆ సంస్థ కూడా నిబంధనలు పాటించలేదని మా విచారణలో తేలింది' అని పోలీసులు చెబుతున్నారు.

వర్క్ ఆర్డర్ ప్రకారం జవాబు పత్రాల వాల్యుయేషన్ చేసే వారిని ఏపీపీఎస్సీ ఎంపిక చేసి, ఆ జాబితాను క్యామ్‌సైన్ సంస్థకి అందించాలి. రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల్లో అనుభవం ఉన్న ప్రొఫెసర్లను ఎంపిక చేసి వారితోనే వాల్యుయేషన్ చేయించాలి. 'ఇక్కడ మాత్రం మూల్యాంకనం కోసం మధుసూదన్ వివిధ స్కూళ్లలో పనిచేసే ప్రైవేటు టీచర్లను, కనీస విద్యార్హత లేని చిన్నపాటి ఉద్యోగాలు చేసే మొత్తం 66 మందిని నియమించుకున్నారు. నిబంధనల మేరకు వాల్యుయేషన్‌ను ఏపీపీఎస్సీ నిర్దేశిరచిన విద్యాసంస్థల్లోనే నిర్వహించాలి. కానీ, క్యామ్‌సైన్ సంస్థ మంగళగిరి సమీపంలోని హాయ్‌ల్యాండ్‌లో ఈ వాల్యుయేషన్ చేపట్టింది. అసలు మాన్యువల్‌గా మూల్యాంకనం చేయకుండా తామిచ్చిన మార్కులను ఓఎంఆర్ షీట్లపై నమోదు చేసి, సంతకం చేస్తే చాలని క్యామ్‌సైన్ ప్రతినిధులు వారికి చెప్పారు' అని పోలీసులు కోర్టుకి అందించిన నివేదికలో పేర్కొన్నారు. అదేవిధంగా హాయ్‌ల్యాండ్‌లో మూల్యాంకనం జరిపిన క్యాంపులో సీసీ కెమెరాలు కూడా లేవని తేలినట్టు పోలీసులు కోర్టుకు తెలిపారు. మొత్తంగా మాన్యువల్ మూల్యాంకనానికి సంబంధించిన ఏ ప్రక్రియనూ పాటించలేదని పేర్కొన్నారు. ఏపీపీఎస్సీ పరీక్షల నిర్వహణలో అవకతవకలు జరిగాయంటూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆరోపణలు చేసిన తెలుగుదేశం.. అధికారంలోకి వచ్చిన తర్వాత విచారణ చేపట్టింది. ఏపీ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నుంచి అందిన నివేదిక మేరకు సీతారామాంజనేయులు, మధుసూదన్‌పై కేసు నమోదు చేసి విచారణ జరపాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ డీజీపీకి ఆదేశాలిచ్చారు. ఈ నేపథ్యంలోనే పి.సీతారామాంజనేయులుపై విజయవాడలోని సూర్యారావుపేట పోలీస్ స్టేషన్‌లో గత నెలాఖరులో కేసు నమోదైంది. మోసం, ప్రభుత్వ నిధుల దుర్వినియోగం, సాక్ష్యాల తారుమారు, నేరపూరిత కుట్ర సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, విచారణాధికారిగా నందిగామ ఏసీపీ ఏడీజీ తిలక్‌కి బాధ్యతలు అప్పగించారు. ప్రత్యేక బృందాలతో విచారణ చేపట్టిన తిలక్... హైదరాబాద్‌లో ఉన్న ఏ?2 పమిడి కాల్వ మధుసూదన్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కి తరలించారు. ఇప్పటికే ముంబయి నటి జత్వానీ కేసులో రిమాండ్‌లో ఉన్న సీతారామాంజనేయులును ఈ కేసులో పీటీ వారెంట్ కింద విజయవాడలోని ఒకటో అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో గత గురువారం హాజరుపరచగా, ఏపీపీ వాదనల తర్వాత న్యాయాధికారి మే 22 వరకు రిమాండ్ విధించారు.

'2021 నవంబర్ 26 వరకు నేను ఏపీపీఎస్సీ ఛైర్మన్‌గానే ఉన్నాను. నేను ఉన్నప్పుడే మెయిన్స్ పరీక్షలు జరిగాయి. నేను ఛైర్మన్‌గా ఉండగానే నాకు సంబంధం లేకుండా అన్నీ చేసేవాళ్లు. ఆ తర్వాత కార్యదర్శిగా పీఎస్ఆర్‌ను నియమించారు. దీంతో అంతా ఆయన ఇష్టారాజ్యమైంది' అని గతంలో ఏపీపీఎస్సీ ఛైర్మన్‌గా పనిచేసిన ఉదయభాస్కర్ అంటున్నారు. గ్రూప్ పరీక్షలు రాసిన అభ్యర్థుల పరిస్థితి ఏమిటన్న ప్రశ్నపై మాట్లాడుతూ.. 'ప్రస్తుతం ఆ విషయం కోర్టులో ఉంది. ఇప్పటికే అపాయింట్‌మెంట్‌లు అయిపోయాయి. మొదట ప్రభుత్వం, సర్వీస్ కమిషన్ అండర్ టేకింగ్ తీసుకుని, అపాయింట్‌మెంట్‌లకు అనుమతిచ్చింది కోర్టు. ఆ తర్వాత విచారణలో నియామకాల్ని రద్దు చేసింది సింగిల్ జడ్జి బెంచీ. దీంతో, తీర్పును డివిజన్ బెంచీలో అప్పీల్ చేసింది ఏపీపీఎస్సీ. విచారణ చేపట్టిన డివిజన్ బెంచ్ తీర్పుపై స్టే విధించింది ' అని వివరించారు.

## రిజర్వాయర్ పనులపై సమీక్ష

### వారంలో చెన్నూరు లైనింగ్ పనులు ప్రారంభించాలి
### ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్: పాలకుర్తి శాసనసభ నియోజకవర్గంలోని అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షను బుధవారం రోజున ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి నేతృత్వంలో పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ శాఖ అధికారులు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.. సమీక్ష



సందర్భంగా చెన్నూరు, పాలకుర్తి రిజర్వాయర్ల పనులపై తక్షణ సమాచారం కోరుతూ, ప్యాకేజ్ 6 కింద జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల వివరాలను ఎమ్మెల్యే అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. చెన్నూరు రిజర్వాయర్ లైనింగ్ పనులు ఇంకా ప్రారంభించకపోవడం బాధాకరం అన్నారు. ప్రజల ఆశలు వృథా కాకుండా ఉండాలంటే పనులు వేగంగా జరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఒక వారంలోగా చెన్నూరు రిజర్వాయర్ లైనింగ్ పనులు ప్రారంభించాలి. నేను స్వయంగా వచ్చి పరిశీలిస్తాను, అంటూ అధికారులను ఆదేశించారు. పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్లు స్థానిక ప్రజలకు నీటి సదుపాయాలను కల్పించేందుకు ముఖ్యమైనవని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొని, అభివృద్ధి పనుల పట్ల తన మద్దతును తెలియజేశారు. ఇలాంటి సమీక్షల ద్వారా అధికారులు, కాంట్రాక్టర్లు తమ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించేలా చేయడం, ప్రాజెక్టులు వేగంగా పూర్తయ్యేలా చేయడం ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## ఆర్యన మల్టీ క్యూసిన్ రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లా

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్: జనగామ జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రికి ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్యన మల్టీ క్యూసిన్ రెస్టారెంట్ ను బుధవారం రోజున జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ యాజమాన్యంకు ఎమ్మెల్యే గారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## 6000 మంది ఉద్యోగులు తొలగింపు

### టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ కీలక నిర్ణయం
### 3 శాతం ఉద్యోగులను తొలగిస్తున్న సంస్థ

న్యూఢిల్లీ, మే14 (సాక్ష్యం): ఇటీవల గూగుల్ లేఆఫ్స్ తర్వాత ఇప్పుడు మరో టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ కూడా ఉద్యోగులను తొలగించనుంది. 6000 మంది ఉద్యోగులు అంటే మొత్తం ఉద్యోగులలో దాదాపు 3 శాతం మందిని మైక్రోసాఫ్ట్ తొలగించనుంది. ఇందులో అన్ని స్థాయిల ఉద్యోగులు ఉ ండనున్నారు. ఇది సంస్థపై విస్తృత ప్రభావం చూపుతుంది. గతంలో 2023లో మైక్రోసాఫ్ట్ 10,000 మంది ఉద్యోగులను తీసివేసింది. కంపెనీ చరిత్రలో అది అతిపెద్ద ఉద్యోగుల తొలగింపు కాగా, తాజాగా తీసుకుంటున్న నిర్ణయం మైక్రోసాఫ్ట్ చరిత్రలో 2వ అతిపెద్ద లేఆఫ్స్ అని చెప్పవచ్చు. కంపెనీ నుంచి తొలగింపునకు గురైన ఉద్యోగులకు మైక్రోసాఫ్ట్ సంస్థ రెండు ఛాయిస్‌లు ఇస్తుంది. ఫస్ట్ ఛాయిస్: ఉద్యోగుల సేవలు నిలిపివేసిన తర్వాత 60 రోజులపాటు జీతం ఇవ్వడం. ఆ ఉద్యోగులు బహుమతులు, బోనస్‌లు పొందడానికి అర్హులు. ఒక ప్రకటనలో మైక్రోసాఫ్ట్ ప్రతినిధి సీఎన్‌బీసీతో మాట్లాడుతూ.. డైనమిక్ మార్కెట్‌లో సంస్థ విజయానికి అవసరమైన నిర్మాణాత్మక మార్పులను ఎప్పటికప్పుడూ మార్పులు చేస్తుంటామని తెలిపారు. పనితీరు ఆధారంగా తొలగించనున్న ఉద్యోగులకు మెరుగు పడేందుకు సంస్థ కొంత సమయం ఇవ్వనుంది. లేదా వారు 16 వారాల వేతనంతో గ్లోబల్ వాలంటరీ సెపరేషన్ అగ్రిమెంట్ సెలక్ట్ చేసుకోవచ్చు. గత సంవత్సరం జూన్ నాటికి మైక్రోసాఫ్ట్‌లో మొత్తం 2,28,000 మంది ఉద్యోగులు ఉండగా, వారిలో వాషింగ్టన్‌లో 1985 మంది ఉద్యోగులు మాత్రమే ఉన్నారు. అందుకే సంస్థ తన మొత్తం ఉద్యోగులలో 3 శాతం మందిని తొలగించాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఖర్చుల నియంత్రణతో పాటు కృత్రిమ మేధస్సు (%ూ×%)లో భారీ పెట్టుబడిని పెట్టాలని మైక్రోసాఫ్ట్ భావిస్తోంది. ఖర్చుల తగ్గింపు, కొత్త టెక్నాలజీ కోసం పెట్టుబడులు మళ్లించాలన్న నిర్ణయాలతో మైక్రోసాఫ్ట్ తన ఉద్యోగుల తొలగింపుపై నిర్ణయం తీసుకుంది. మైక్రోసాఫ్ట్ అన్ని నిర్వహణ నియంత్రణలను మరింత పెంచి, వ్యవస్థీకృత వర్క్ విధానం పాటించడంతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై ఫోకస్ చేస్తోంది. ఏఐపై భారీగా పెట్టుబడులతో కొత్త టెక్నాలజీ ఆవిష్కృతం చేసే దిశగా మైక్రోసాఫ్ట్ అడుగులు వేస్తోంది. కానీ మైక్రోసాఫ్ట్ నిర్ణయం కారణంగా కంపెనీ ఉద్యోగుల్లో 3 శాతం మంది ఉపాధి కోల్పోయి తీవ్ర సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఉందని తెలుస్తోంది.

## పాక్‌పై అంతర్జాతీయ మద్దతు కూడగడుతున్న భారత్!

**ఆస్ట్రియా, ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రులతో జైశంకర్ సంభాషణ**

న్యూఢిల్లీ, మే14 (సాక్ష్యం): పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదంపై భారత్ తన దౌత్యపరమైన కార్యాచరణను ముమ్మరం చేసింది. 'ఆపరేషన్ సిందూర్'లో భాగంగా, పాకిస్థాన్‌పై ద్వైపాక్షికంగా ఒత్తిడి పెంచేందుకు, అంతర్జాతీయ సమాజానికి వాస్తవాలను వివరించేందుకు కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ పలు దేశాల ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నారు. ఉ గ్రవాదాన్ని ఏమాత్రం సహించేది లేదని భారత్ స్పష్టం చేస్తోంది.కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ 'ఆపరేషన్ సిందూర్' గురించి ఆస్ట్రియా విదేశాంగ శాఖ మంత్రి బీట్ మెయిన్ల్-రైసింగర్‌తో ఫోన్‌లో సంభాషించారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై తీసుకున్న చర్యల గురించి వివరిస్తూ, ఉగ్రవాదం విషయంలో భారత్ ఎంతమాత్రం ఉ పేక్షించబోదని స్పష్టం చేశారు. ఉగ్రవాద కార్యకలాపాలు, అణ్వస్త్రపరమైన బెదిరింపులకు వ్యతిరేకంగా పోరాడాలనే అంశంపై ఇరువురు నేతలు ఏకాభిప్రాయానికి వచ్చినట్లు జైశంకర్ సామాజిక మాధ్యమాల ద్వారా తెలియజేశారు.ఈ సందర్భంగా రష్యా-ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న యుద్ధంపై కూడా వారు చర్చించుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఇదే క్రమంలో, మంగళవారం నాడు ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి పెన్నీ వాంగ్‌తో కూడా జైశంకర్ ఫోన్లో మాట్లాడారు. ఉగ్రవాదం విషయంలో భారత వైఖరిని స్పష్టం చేశారు. పాకిస్థాన్‌పై సైనిక చర్య తీసుకోవడానికి గల కారణాలను వివరిస్తూ, ఉగ్రవాద నిర్మూలనలో తమకు మద్దతు కొనసాగించాలని కోరారు.'ఆపరేషన్ సిందూర్' అనంతరం పాకిస్థాన్ విషయంలో భారత్ చేపట్టిన దౌత్యపరమైన చర్యల గురించి చైనా, అమెరికా, జపాన్, జర్మనీ, యూకే, రష్యా వంటి కీలక దేశాలతో సహా సుమారు 70 దేశాల దౌత్యాధికారులకు భారత విదేశాంగ శాఖ ప్రత్యేకంగా వివరించింది. ఉగ్రవాద నిర్మూలనకు భారత్ తీసుకుంటున్న చొరవ, ఆ తర్వాత చోటుచేసుకున్న పరిణామాల గురించి వారికి సమగ్రంగా తెలియజేసింది. ఈ సమావేశాల ద్వారా, పాకిస్థాన్ ఉగ్రవాదానికి అందిస్తున్న ప్రోత్సాహాన్ని అంతర్జాతీయ సమాజం దృష్టికి తీసుకువెళ్లి, ఆ దేశంపై ఒత్తిడి పెంచడమే లక్ష్యంగా భారత్ అడుగులు వేస్తోంది.

## గాజాపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు

### 48 మంది పౌరుల మృతి, భారీ ప్రాణ నష్టం

గాజా, మే14 (సాక్ష్యం): పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్-హమాస్ మధ్య జరుగుతున్న ఘర్షణలతో గాజా ప్రాంతం మరోసారి దాడులతో దద్దరిల్లుతోంది. ఉత్తర గాజాలోని నివాస ప్రాంతాలపై మంగళవారం రాత్రి ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడులు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. ఈ దాడుల్లో పెద్ద సంఖ్యలో పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఉత్తర గాజాలోని జబాలియా ప్రాంతంలో ఇళ్లపై వైమానిక దాడులు జరిగాయి. ఈ దుర్ఘటనలో 48 మంది పౌరులు మరణించగా, వారిలో 22 మంది చిన్నారులు ఉన్నారని స్థానిక ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించారు. అనేక నివాస భవనాలు ఈ దాడుల్లో తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. అమెరికా మధ్యవర్తిత్వంతో జరిగిన ఒప్పందంలో భాగంగా హమాస్ ఒక ఇజ్రాయెల్-అమెరికన్ బందీని విడుదల చేసిన కొద్దిసేపటికే ఈ దాడులు జరగడం గమనార్హం. మరోవైపు, గాజాలో యుద్ధాన్ని ఆపే ప్రసక్తే లేదని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు స్పష్టం చేశారు. దీంతో యుద్ధ విరమణ ఒప్పందంపై నెలకొన్న ఆశలు సన్నగిల్లాయి. ఇటీవల ఇజ్రాయెల్‌పై హూతీలు జరిపిన దాడుల పట్ల నెతన్యాహు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హూతీలను కచ్చితంగా ఎదుర్కొంటామని, గతంలో ఐడీఎఫ్ చేసిన దాడులను వారు గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. ఈసారి దాడులు తీవ్రంగా ఉ ంటాయని, బాంబుల మోతలతో హోరెత్తిస్తామని ఆయన అన్నారు.

## స్వదేశీ కౌంటర్ డ్రోన్ వ్యవస్థ 'భార్గవాస్త్ర'

న్యూఢిల్లీ, మే14 (సాక్ష్యం): దేశ రక్షణ రంగంలో మరో ముందడుగు పడింది. శత్రు డ్రోన్ల సమూహాలను సమర్థంగా ఎదుర్కొనేందుకు పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన 'భార్గవాస్త్ర' కౌంటర్ డ్రోన్ వ్యవస్థను విజయవంతంగా పరీక్షించారు. సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్ (ఎస్‌డీఏఎల్) ఈ అత్యాధునిక వ్యవస్థను అభివృద్ధి చేసింది. ఇటీవలి కాలంలో పెరుగుతున్న డ్రోన్ల ముప్పును ఎదుర్కోవడంలో ఇది కీలక పాత్ర పోషించనుంది.ఒడిశాలోని గోపాల్‌పుర్ వద్ద గల సీవార్డ్ ఫైరింగ్ రేంజ్‌లో ఈ పరీక్షలు జరిగినట్లు ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ అధికారులు తెలిపారు. మొత్తం మూడు దశల్లో ట్రయల్స్ నిర్వహించగా, అన్నింటిలోనూ 'భార్గవాస్త్ర' తన లక్ష్యాలను కచ్చితంగా ఛేదించినట్లు వెల్లడించారు. మొదటి రెండు పరీక్షల్లో ఒక్కో మైక్రో రాకెట్‌ను ప్రయోగించగా, మూడో విడతలో రెండు రాకెట్లను కేవలం రెండు సెకన్ల వ్యవధిలో ప్రయోగించి, డ్రోన్ల సమూహాన్ని విజయవంతంగా నిర్వీర్యం చేశారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో పాటు, డ్రోన్ల ద్వారా ఎదురవుతున్న భద్రతా సవాళ్లను దృష్టిలో ఉంచుకుని ఈ వ్యవస్థను రూపొందించారు. 'భార్గవాస్త్ర' వ్యవస్థ శత్రు డ్రోన్లను సుమారు 2.5 కిలోమీటర్ల దూరం నుంచే గుర్తించి, మైక్రో రాకెట్ల సాయంతో వాటిని కూల్చివేయగలదు. దీనిలోని శక్తివంతమైన రాడార్ వ్యవస్థ 6 నుంచి 10 కిలోమీటర్ల పరిధిలోని గగనతల ముప్పులను పసిగట్టగలదు.

# వైకాపాకు రాజీనామా..బిజెపిలోకి జకియా ఖానమ్

### పురందేశ్వరి సమక్షంలో పార్టీలో చేరిక
### బిజెపికి కులమతాల పట్టింపు లేదన్న పురందేశ్వరి

విజయవాడ,మే14 ): వైసీపీకి,శాసన మండలి వైస్ చైర్‌పర్సన్ పదవికి రాజీనామా చేసిన జకియా ఖానమ్ అనూహ్యంగా బీజేపీలో చేరారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి ఆధ్వర్యంలో ఆమె కాషాయ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన పురంధేశ్వరి.. కీలక కామెంట్స్ చేశారు. బీజేపీ నినాదం సబ్ కే సాత్.. సబ్ కా వికాస్ అని.. పార్టీలో కుల మతాలకు తావు లేదని స్పష్టం చేశారు. ఇది బీజేపీ మూల సిద్ధాంతం అని పేర్కొన్నారు. శాసన మండలి వైస్ చైర్‌పర్సన్ పదవికి రాజీనామా చేసి జకియా ఖానమ్ బీజేపీలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. మైనార్టీలకు బీజేపీపై ఉన్న ప్రేమ, విశ్వాసం జకియా ఖానమ్ చేరికతో మరోసారి రుజువైందన్నారు. మైనార్టీలకు బీజేపీలో మంచి స్థానం ఉ ంటుందని.. జకియా ఖానమ్ కుటుంబం ఎన్నో ఏళ్లుగా రాజకీయాల్లో ఉంటుందన్నారు. జకియా ఖానమ్‌ను మనస్ఫూర్తిగా బీజేపీలోకి ఆహ్వానిస్తున్నామన్నారు. కులమతాలకు అతీతంగా పేదలకు సంక్షేమ ఫలాలు అందించడమే బీజేపీ లక్ష్యం అన్న పురంధేశ్వరి.. ఆ దిశగానే దేశానికి బీజేపీ సుపరిపాలన అందిస్తోందని చెప్పుకొచ్చారు. బీజేపీ మతతత్వ పార్టీ కాదని జకియా ఖానం చేరిక ద్వారా చెపొచ్చని పురంధేశ్వరి పేర్కొన్నారు. కులమతాలకు తావులేకుండా భారతీయులుగా ముందుకెళ్లాలన్నది బీజేపీ నినాదం.. మూల సిద్ధాంతం అని చెప్పారు. 'జకియా ఖానం భర్త టీడీపీ తరఫున పని చేశారు. బీజేపీలోకి జకియా ఖానంను ఆహ్వానిస్తున్నాం. అన్నారు.పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు దిగితే భారత్ గట్టిగానే బుద్ధి చెప్పిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ దృఢమైన నిర్ణయం తీసుకున్నారని కొనియాడారు. 2014 ముందు కళ్ళు మూసుకునే పరిస్థితి ఉండేదని.. 2014 తరువాత పరిస్థితులు మారాయన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ తీసుకునే నిర్ణయాలతో ప్రత్యర్థులు హడలిపోయారని చెప్పారు. ఉ గ్రస్థావరాలను టార్గెట్ చేసి దాడులు చేసిన భారత్ సైన్యం సామర్థం అద్భుతం అని పురంధేశ్వరి కొనియాడారు. మన యుద్ధం ఉ గ్రవాదులపై అనే సందేశం ప్రధాని ప్రపంచానికి తెలియజేశారన్నారు. పాకిస్థాన్ ఉగ్రవాదులకు తర్ఫీదు ఇస్తుందని.. అందుకే మన యుద్ధం పాకిస్తాన్ పౌరులమీద కాకుండా.. ఉ గ్రవాదులపై యుద్ధం చేశామన్నారు. బలమైన నాయకత్వం, సత్తా ఉన్న




నాయకుడు ప్రధాని నరేంద్ర మోదీ అని ప్రశంసించారామె. అటువంటి నాయకత్వాన్ని ప్రధాని మోదీ రూపంలో బీజేపీ ఈరోజు దేశానికి అందించిందని పురంధేశ్వరి చెప్పుకొచ్చారు. ఆపరేషన్ సింధూర్‌తో దృఢమైన నిర్ణయం ప్రధాని మోడీ తీసుకున్నారు. బలమైన నాయకత్వం ఉంటే ఎలాంటి పరిణామాలుంటాయో ప్రస్తుత పరిస్థితులను బట్టి తెలుస్తుంది. ఉరి ఘటనలో దేశ సామర్థ్యాన్ని ప్రతిపక్షం కూడా అవహేళన చేసింది. ఉ గ్రవాదులకు తర్ఫీదు ఇచ్చే స్థావరాలను మాత్రమే టార్గెట్ చేసాం. ఎల్ఓసీ దాటి చేస్తున్న దాడులను ఉపేక్షించేది లేదంటూ ప్రధాని ప్రకటించారు. న్యూక్లియర్ బాంబు లాంటి బెదిరింపులకు భారతదేశం లొంగదు' అని దగ్గుబాటి పురంధేశ్వరి పేర్కొన్నారు.

# ఈ సంవత్సరం కుంభవృష్టి!!

### జోరందుకున్న నైరుతీ రుతుపవనాలు!
### మే 27న కేరళను తాకే అవకాశం
### మే 31లోగా రాష్ట్రంలో విస్తరించే అవకాశం

న్యూఢిల్లీ, మే14 (సాక్ష్యం): నైరుతీ రుతుపవనాలు మే 13న దక్షిణ అండమాన్ సముద్రం, నికోబార్ దీవులు, ఆగ్నేయ బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాల్లోకి ప్రవేశించాయి. ఇంత త్వరగా రావడం గత ఏడు సంవత్సరాల్లో ఇదే తొలిసారి. ఈ కారణంగా.. ఆల్రెడీ అండమాన్ సముద్రం దగ్గర మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ గాలులు ఇప్పుడు కేరళవైపు తమ ప్రయాణం సాగిస్తాయి. ఇవి మే 27 నాటికి కేరళ తీరాన్ని తాకుతాయని అంచనా. ఐతే.. ఇప్పటికే కేరళతోపాటూ.. దక్షిణాది రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్నాయి. నైరుతీ ఆగమన సమయంలో ఇలా వర్షాలు కురుస్తుండటం కలిసొచ్చే అంశం.వాతావరణంలో వచ్చిన మార్పులు.. ఈ సంవత్సరం అతి భారీ, కుండపోత వర్షాలు కురిపించేందుకు అనుకూలంగా ఉ న్నాయి. పైగా నాలుగు రోజులు ముందే వస్తున్నాయి కాబట్టి.. ఈ సంవత్సరం సాధారణంగా కంటే కొంత ఎక్కువగా.. 104 శాతం వర్షం కురిసే అవకాశం ఉ ంది అని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. మామూలుగా జూన్ 1న కేరళను తాకే నైరుతీ రుతుపవనాలు.. ఈసారి 27నే తాకేలా ఉండటం వల్ల.. దక్షిణాది రాష్ట్రాల్లోకి కూడా త్వరగా వచ్చే అవకాశాలు ఉన్నాయి.అంచనాలకు తగినట్లే మే 27న కేరళను తాకితే.. 28, 29 తేదీల్లో కర్ణాటకలో విస్తరించే అవకాశం ఉ ంటుంది. ఆ తర్వాత 30, 31 తేదీల్లో తమిళనాడు, ఏపీలోని రాయలసీమలోకి వచ్చే అవకాశాలు ఉంటాయి. క్రమంగా అవి ఏపీ, తెలంగాణ అంతటా విస్తరించగలవు. ఐతే.. ఇక్కడే ఒక సమస్య ఉంది. ప్రతీ సంవత్సరం నైరుతీ గాలులు ఏపీ, తెలంగాణకు త్వరగా రావట్లేదు. మన రాష్ట్రాలకు వచ్చేసరికి నెమ్మది అయిపోతున్నాయి. ఇందుకు కారణం.. బంగాళాఖాతం నుంచి వ్యతిరేక దిశలో వచ్చే గాలులే. అందువల్ల జూన్ 2వ వారంలో ఏపీ, తెలంగాణలోకి నైరుతీ రుతుపవనాలు వచ్చే అవకాశాలు ఉ ంటాయనుకోవచ్చు.మామూలుగా మనం వర్షాల కోసం నైరుతీ గాలులపై ఆధారపడతాం. ఈసారి ఆ అవసరం



ఎక్కువగా రావట్లేదు. నైరుతీ రాకముందే.. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు రెండు రాష్ట్రాల్లో తరచూ కురుస్తూనే ఉన్నాయి. పగలంతా వేడి ఉంటూ, రాత్రిళ్లు వానలు పడుతున్నాయి. మరో అదృష్టమేంటంటే.. బంగాళాఖాతంలో భారీగా మేఘాలు ఉ న్నాయి. వాటికి తోడు.. ఆగ్నేయ ఆసియా మొత్తం మేఘాలు ఉన్నాయి. అలాగే.. భూమధ్య రేఖ దగ్గర కూడా చాలా మేఘాలు పోగై ఉన్నాయి. ఇవన్నీ అతి భారీ వర్షాలు కురిపించే అవకాశాలు ఉ న్నాయి.అంటార్కిటికా నుంచి వస్తున్న సుడి గాలులు.. ఓ వారంలో.. భూ మధ్య రేఖను తాకే అవకాశాలు ఉన్నాయి. ఈ గాలులు కూడా తోడైతే.. ఇక కుండపోత వర్షాలకు అనుకూల వాతావరణం తయారైనట్లే. అందువల్ల ఈసారి వర్షాకాలంతో జాగ్రత్తగా ఉండాలి. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు ఇప్పటి నుంచి ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టుకోవాలి. గతేడాది విజయవాడలో కొంత భాగం మునిగిపోవడం చూశాం. ఈసారి అలా జరగకుండా ఏపీ, తెలంగాణ రాష్ట్రాల ప్రభుత్వాలు అప్రమత్తం అవ్వాల్సిన పరిస్థితి ఉంది.ఈసారి నైరుతీ రుతుపవనాలు.. రైతులకు బాగా మేలు చేస్తాయి. ఖరీఫ్ సీజన్ పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడి ఉంటుంది. ఈ సంవత్సరం వర్షాలు బాగా పడతాయి కాబట్టి.. రైతులకు మేలు చేస్తుంది. ఐతే.. ఒక సమస్య కూడా ఉంది. భూమధ్య రేఖ దగ్గర ఉన్న మేఘాలను బట్టీ చూస్తే.. కుండపోత వర్షాలు కురిసేలా ఉన్నాయి. అలా కురిస్తే, రైతులకు ఇబ్బందులు తప్పవు. పంటలు నీట మునిగే ప్రమాదం ఉంటుంది. దీనిపై అధికారులు ఫోకస్ పెట్టాల్సిన అవసరం కనిపిస్తోంది. ఐఎండీ అంచనాల ప్రకారం.. ఈ సంవత్సరం నైరుతీ రుతుపవనాలు ఆంధ్రప్రదేశ్‌లోకి జూన్ మొదటి వారంలో ప్రవేశించే అవకాశం ఉంది. %×వీణ% అమరావతి శాస్త్రవేత్త ఎస్.కరుణ సాగర్ ప్రకారం, ఉ త్తర కోస్తాంధ్రలో అధిక వర్షపాతం నమోదవుతుంది. గత సంవత్సరం రాష్ట్రంలో 21 శాతం అధిక వర్షపాతం నమోదైంది, ఈ సంవత్సరం కూడా సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురుస్తాయని అంచనా. ఐతే.. గతేడాది వర్షాకాలం ప్రారంభంలో కొద్దిగా వర్షాలు కురిసి.. తిరిగి వర్షాకాలం చివర్లో భారీగా కురిశాయి. ఈసారి ప్రారంభం నుంచే భారీగా కురిసే అవకాశాలు ఉంటాయి. తెలంగాణలో జూన్ 12 నాటికి నైరుతీ రుతుపవనాలు చేరుకునే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ఈ సంవత్సరం రాష్ట్రంలో సాధారణం కంటే అధిక వర్షం కురిసే అవకాశం ఉ ందనీ, రైతులకు ఇది ప్రయోజనకరంగా ఉ ంటుందని తెలిపింది. ఐతే.. ఇప్పటికే తెలంగాణలో వాతావరణం వర్షాలకు అనుకూలంగా ఉంది. అందువల్ల అనుకున్నట్లే నైరుతీ అదే జోరు కొనసాగిస్తే, తెలంగాణలో కూడా కుండపోత వర్షాలు కురిసే ప్రమాదం ఉంటుంది. అంటే ఈ వర్షాలు కొందరికి కలిసొస్తాయి, కొందరికి కష్టాలు తెస్తాయి అనుకోవచ్చు. పైగా మధ్యప్రదేశ్‌లో అధిక వర్షాలు కురుస్తాయని అంచనా. ఆ నీరు తెలంగాణకు వస్తే, తెలంగాణలో వరదలు వచ్చేందుకు అవకాశాలు ఉంటాయి. అప్రమత్తంగా ఉ ండటమే మేలు. మొత్తంగా ఈ సంవత్సరం అధిక వేడిని తెచ్చే ఎల్‌నినో పరిస్థితులు లేవు. పైగా అంటార్కిటికా.. అనుకూల పరిస్థితులు కల్పించింది. అందువల్ల ఈసారి న్యూట్రల్ %జుచీూా% పరిస్థితులు ఏర్పడ్డాయి.

వీటి కారణంగా ఈ సంవత్సరం మంచి వర్షాలు కురుస్తాయని అంచనా. ఈ వర్షాల వల్ల మన తెలుగు రాష్ట్రాల్లో భూగర్భ జలాలు పెరుగుతాయి. చెరువులు, కుంటలు కూడా నిండుతాయి. నదులు ఉ ప్పొంగి ప్రవహించే పరిస్థితి రానుంది. ఎప్పటికప్పుడు అప్‌డేట్స్ తెలుసుకుంటూ అప్రమత్తంగా ఉందాం. మరోవైపు తెలుగు రాష్ట్రాల్లో మరో మూడు రోజులు పాటు ఉ ష్ణోగ్రతలు మరింత ఎక్కువ అవుతాయని, రానున్న మూడు రోజులు ఎండలకు తీవ్రంగా ఉంటాయని విశాఖపట్నం వాతావరణ కేంద్రం అధికారి జగన్నాథ్ కుమార్ వివరించారు. ఏపీ రాష్ట్రంలో రానున్న రెండు రోజులు భిన్నమైన వాతావరణ పరిస్థితులు నెలకొన్నట్లు వెల్లడించారు. కొన్నిచోట్ల పిడుగులతో కూడిన భారీ వర్షాలు, మరికొన్ని చోట్ల ఎండలు ప్రభావం చూపే అవకాశం ఉ ందన్నారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉ ండాలని, రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.బుధవారం అల్లూరి సీతారామరాజు, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, వైఎస్సార్, శ్రీసత్యసాయి, అన్నమయ్య జిల్లాల్లో పలుచోట్ల మోస్తారు నుంచి భారీ వర్షాలు, శ్రీకాకుళం, పార్వతీపురమన్యం, విజయనగరం, కోనసీమ, పల్నాడు, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. గంటకు 50-60 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నందున హోర్డింగ్స్, చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాలు దగ్గర నిలబడరాదన్నారు.ఇక గురువారం అల్లూరి సీతారామరాజు, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, అనంతపురం, శ్రీసత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో పలుచోట్ల మోస్తారు నుంచి భారీ వర్షాలు, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, వైఎస్సార్, కర్నూలు, తిరుపతి జిల్లాల్లో పలుచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.అలాగే ఉష్ణోగ్రతలు 41-43ీ%జ% మధ్య రికార్డు అయ్యే అవకాశం ఉందన్నారు. విజయనగరం-3, పార్వతీపురంమన్యం-8, తూర్పుగోదావరి-1 మండలాల్లో తీవ్రవడగాలులు (12), మరో 35 మండలాల్లో వడగాలులు ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు తెలిపారు. అటు మంగళవారం తిరుపతి జిల్లా వెంకటగిరిలో 43.2ీ%జ%, అల్లూరి సీతారామరాజు జిల్లా కొండాయిగూడెం 42.9ీ%జ%, నెల్లూరు జిల్లా దగదర్తి, ప్రకాశం జిల్లా దరిమడుగులో 42.8ీ%జ%, ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి, ఏలూరు జిల్లా రాజుపోతెపల్లె, పల్నాడు జిల్లా అమరావతిలో 42.7ీ%జ%, బాపట్ల జిల్లా వల్లపల్లిలో 42.4ీ%జ% చొప్పున అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాలోని 16 ప్రాంతాల్లో, పల్నాడు 10, ఏలూరు 8, ప్రకాశం 8, తిరుపతి 8 సహా ఇతర చోట్ల కలిపి 74 ప్రాంతాల్లో 41ీ%జ% కు పైగా ఉ ష్ణోగ్రతలు రికార్డైనట్లు వివరించారు. ఎండ తీవ్రంగా ఉండి బయటకు వెళ్ళేప్పుడు తలకు టోపీ, కర్చీఫ్ కట్టుకోవాలి, గొడుగు కూడా ఉపయోగించాలి. చెవుల్లోకి వేడి గాలి వెళ్ళకుండా జాగ్రత్త పడాలి. గుండె సంబంధిత వ్యాధులు, షుగర్, బీపీ ఉ న్నవారు ఎండలో తిరగకూడదని, శారీరక శ్రమతో కూడిన కఠినమైన పనులను ఎండలో చేయరాదని సూచించారు.

## చైనా, టర్కీలు భారత్‌కు శత్రుదేశాలే!

### యుద్ధ సమయాన బయటపడిన చైనా, టర్కీ బుద్ధి
### చైనా, పాకిస్థాన్ మధ్య లోతైన సంబంధాలు
### పాకిస్థాన్‌కి అండగా ఉంటామని చైనా ముందే ప్రకటన

న్యూఢిల్లీ, మే14 (సాక్ష్యం): జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్‌లో హిందూ పర్యాటకులపై జరిగిన ఉగ్ర దాడి తర్వాత భారత్ దానికి కారణమైన వారిని శిక్షించేందుకు 'ఆపరేషన్ సిందూర్'ను ప్రారంభించింది. ఈ ఆపరేషన్‌లో భారత సైన్యం పాకిస్థాన్ లోపల ఉగ్రవాద కేంద్రాలపై దాడి చేసి, ప్రపంచానికి తన సైనిక శక్తిని చాటింది. ఈ విజయాన్ని అంతర్జాతీయ వేదికపై పంచుకునేందుకు రక్షణ మంత్రిత్వ శాఖ ఢిల్లీలో 70 దేశాల



రక్షణ ప్రతినిధులను ఒక ప్రత్యేక సమావేశానికి ఆహ్వానించింది. కానీ, ఈ సమావేశానికి చైనాను ఆహ్వానించలేదు. ఎందుకంటే.. చైనా.. పాకిస్థాన్‌కి అండగా ఉంటామని ముందే ప్రకటించింది. ఇక పాకిస్థాన్‌కు సన్నిహితంగా మారిన టర్కీని సమావేశానికి భారత్ ఆహ్వానించినప్పటికీ, ఆ దేశ రక్షణ ప్రతినిధి రావడం అవసరం లేదని భావించారు.

చైనా, పాకిస్థాన్ మధ్య లోతైన సంబంధాలు ఉ న్నాయి. పాకిస్థాన్‌ని నిరంతర స్నేహితుడిలా మారిన చైనా, భారత్‌కు వ్యతిరేకంగా పాకిస్థాన్‌కి ఆయుధాలు సరఫరా చేస్తోంది. అంతేకాదు.. పాక్‌తో కలిసి.. భారత్‌కి వ్యతిరేకంగా చాలా కుట్రలు పన్నుతోంది. అందుకే భారత్ ఈ సమావేశానికి చైనాను పూర్తిగా దూరం పెట్టింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఇండియన్ ఎయిర్ ఫోర్స్, పాకిస్థాన్ సరిహద్దులో చైనా తయారుచేసి, ఇచ్చిన ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌లను ధ్వంసం చేసింది. ఈ సమాచారం చైనా ముందు బహిర్గతం కాకూడదని భారత్ భావించింది. అందుకే ఈ సమావేశానికి చైనాను ఆహ్వానించడం వ్యూహాత్మకంగా సరైనది కాదని నిర్ణయించింది.పాకిస్థాన్‌కు మరో సన్నిహిత స్నేహితుడైన టర్కీని ఈ సమావేశానికి ఆహ్వానించారు, కానీ ఆ దేశ ప్రతినిధి రాకుండా నిరాకరించారు. టర్కీ ఒక జూనియర్ అధికారిని పంపాలని భావించింది, కానీ భారత్ అలాంటి తక్కువ స్థాయి ప్రాతినిధ్యాన్ని అంగీకరించబోమని స్పష్టం చేసింది. దీని అర్థం స్పష్టం. భారత్ ఇప్పుడు దౌత్యపరంగా కూడా తన స్నేహితులు, శత్రువులు ఎవరనే విషయాన్ని నిర్ణయిస్తోంది.ఈ సమావేశంలో లెఫ్టినెంట్ జనరల్ డీఎస్ రాణా 70 దేశాల ప్రతినిధులకు ఆపరేషన్ సిందూర్ విజయాల గురించి వివరించారు. సైన్యం, వాయుసేన, నౌకాదళం, అంతరిక్షం, సైబర్, ఎలక్ట్రానిక్ యుద్ధ సామర్థ్యాలను కలిపి, ఉగ్రవాద కేంద్రాలను ఎలా నాశనం చేశారో వివరించారు. ఈ దాడి కేవలం ఉ గ్రవాదులపైనే జరిగిందనీ, పాకిస్థాన్‌లో సామాన్య పౌరులపై కాదని స్పష్టం చేశారు.పాకిస్థాన్ తప్పుడు ప్రచారాలను కూడా ఈ సమావేశంలో బట్టబయలు చేశారు. సమాచార యుద్ధంలో కూడా భారత్, పాకిస్థాన్‌ను ఎలా వెనక్కి నెట్టిందో చూపించారు. అంతర్జాతీయ వేదికపై కచ్చితమైన వాస్తవాలతో భారత్ వాదనను బలంగా ప్రదర్శించారు.ఈ ఘటనను బట్టీ.. భారత్ ఇప్పుడు సరిహద్దుల దగ్గర మాత్రమే కాకుండా, దౌత్యపరమైన అంశాల్లో కూడా తన స్థానాన్ని బలోపేతం చేస్తోందని స్పష్టం చేసింది. చైనా, టర్కీలకు ఒక రకమైన హెచ్చరికలు పంపినట్లైంది. ఈ రెండు దేశాలూ.. భారత్ దృష్టిలో ఇప్పుడు బ్యాడ్ నేమ్ తెచ్చుకున్నాయి. ఈ యుద్ధం ద్వారా భారత్‌కి రష్యా మరింత దగ్గర అవ్వగా.. చైనా, టర్కీ బుద్ధి బయటపడింది. ఆ రెండు దేశాలతో అప్రమత్తంగా ఉండాలనే విషయం స్పష్టమైంది.

### చిన్నారిని ఆశీర్వదించిన
## ఎమ్మెల్యే డా పల్లా రాజేశ్వర్ రెడ్డి



**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ :** జనగామ జిల్లా కేంద్రంలోని ఓం సాయి ఫంక్షన్ హాల్ లో బుధవారం జరిగిన తన కార్యాలయ సిబ్బంది దాసరి పల్లవి భాస్కర్ దంపతుల కుమార్తె సారి ఫంక్షన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు' కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు దొంతి వేణుగోపాల స్వామి రథోత్సవం
### పూజారి గోపాలకృష్ణ శర్మ!





**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని దొంతి గ్రామంలో అతి పురాతనమైన వేణుగోపాలస్వామి దేవాలయం ఉన్నది. ఈ దేవాలయంలోని స్వామివారికి ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాలు ఘనంగా వేణుగోపాలస్వామి పూజారి మరియు ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగా నేడు రథోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వేణుగోపాలస్వామి ప్రధాన పూజారి వేణుగోపాల్ శర్మ తెలిపారు. వేణుగోపాలస్వామి రథోత్సవం ప్రధాన వీధుల గుండా ఊరేగింపు చేపడతామని అన్నారు. వేణుగోపాల స్వామి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులను పొందగలరని వేణుగోపాలస్వామి ప్రధాన పూజారి గోపాలకృష్ణ శర్మ భక్తులకువిజ్ఞప్తి చేశారు.

## మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్‌కు స్వాగతం పలికిన వరంగల్ ఎంపీ కడియం కావ్య





**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:** వరంగల్ పర్యటనలో భాగంగా వేయిస్తంభాల ఆలయానికి బుధవారం రోజున చేరుకున్న మిస్‌వరల్డ్ పోటీదారులకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పుష్పగుచ్ఛం అందజేసి ఘనస్వాగతం పలికారు. అనంతరం 22 మందితో కూడిన సుందరీమణుల బృందం నగరంలోని వేయిస్తంభాల ఆలయ నిర్మాణం, శిల్ప వైభవాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రహదారి ప్రమాదాల నియంత్రణకు చర్యలు
### ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్




**కోదాడ మే 14 (సాక్ష్యం)** రహదారి ప్రమాదాల నియంత్రణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ అన్నారు. కోదాడ పట్టణంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ సమీపంలో వాహన చోదకులకు ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలు పలు వాటిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ.. వాహనాల రద్దీ రోజురోజుకూ పెరుగుతున్నందున ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా వాహనదారులు నిబంధనలు పాటించాలని తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. బైకులకు సైలెన్సర్లు తీసేసి వాహనం నడిపితే చర్యలు తీసుకుంటామన్నారు. సిబ్బంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు

### ఉమ్మడి జిల్లా కాంగ్రెస్
## ఓబిసి ప్రధాన కార్యదర్శిగా రమేష్ యాదవ్ ఎంపిక




**మహబూబ్ నగర్ ప్రతినిధి సాక్ష్యం మే 14:** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ ప్రధాన కార్యదర్శిగా రమేష్ యాదవ్ ఎంపికైయ్యారు.హన్వాడ మండలం, గొండ్యాల గ్రామానికి చెందిన రమేష్ యాదవ్ చాలా కాలంగా పార్టీకి విశేష సేవలు అందించారని పార్టీ గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.బుధవారం నియామాక పత్రాన్ని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో రమేష్ యాదవ్ కు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్ , టంకర కృష్ణయ్య యాదవ్, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేంధర్, అంజన్న గౌడ్, శ్రీనివాస్ యాదవ్, శేఖర్ యాదవ్, బొక్కి రాములు, గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పయనీర్‌తో అద్భుత ఫలితం
### – నవరత్నాలు విద్యార్థుల భవితకు బాటలు వేసింది



**మహబూబ్ నగర్ ప్రతినిధి సాక్ష్యం మే 14:** మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి విద్యార్థుల కోసం చేపట్టిన నవరత్నాలు కార్యక్రమం విద్యార్థుల మంచి భవిష్యత్ కు బాటలు వేసింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఏప్సెట్ ఎంట్రెన్స్ టెస్ట్ కోసం పయనీర్ పేరుతో ఎమ్మెల్యే ప్రత్యేక ఉచిత కోచింగ్ ఏర్పాటు చేయించారు ఈ ప్రత్యేక కోచింగ్ తీసుకొని ఏప్సెట్ ఎంట్రెన్స్ పరీక్షలో ఉత్తమ ర్యాంకులు సాధించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు పయనీర్ ఫలితం సాధించింది. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో నేడు గురువారం ఉదయం 11 గంటలకు ఏప్సెట్ ఎంట్రెన్స్ లో అద్భుత ప్రతిభ చాటిన విద్యార్థులకు ఎమ్మెల్యే గారిచే విద్యార్థులకు సన్మాన చేయనున్నారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు.

## వడ్డె శేఖర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయించిన ఆపద్బాంధవుడు !
### – తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!



**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని దొంతి గ్రామానికి చెందినవడ్డే శేఖర్ అకస్మాత్తుగా మరణించారు. అట్టి విషయాన్ని స్థానికులు శివంపేట మండల తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా దృష్టికి తీసుకువెళ్లారు. గ్రామస్తుల కోరిక మేరకు తక్షణమే తన సొంత నిధుల నుండి 5000 రూపాయలు ఆర్థిక సహాయం గ్రామస్తుల ద్వారా అందజేయించారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ శివంపేట మండలంలో పార్టీలకు అతీతంగా అన్ని గ్రామాలలో బీదవారు ఎవరైనా సరే ఆర్థికంగా సాయం చేయడానికి నేనున్నానని ఆపదలో ఉన్నవారు భయపడవద్దని పార్టీలకు అతీతంగా పదవి ఉన్నా లేకున్నా ప్రజాసేవే దయంగా ముందుకు సాగుతున్న పబ్బ మహేష్ గుప్త కు దొంతి గ్రామ బీఆర్ఎస్ పార్టీ తరపున వారికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని బీద ప్రజల కొరకు సహాయం చేయడంలో ముందు ఉంటున్న జడ్పిటిసి మహేష్ గుప్తా కుఅన్ని విధాల ఆ భగవంతుడు సహకరించాలని దొంతి భారత రాష్ట్ర సామితి పార్టీ తరపున వారికి ధన్యవాదాలు తెలిపారు.

# కడప జిల్లాలో తీవ్ర విషాదం
### చెరువులో గల్లంతైన ఐదుగురు చిన్నారులు

**కడప, మే14 (సాక్ష్యం):** వేసవి సెలవులకు బంధువుల ఇంటికి వచ్చిన చిన్నారులు ప్రమాదవశాత్తా చెరువులో మునిగిపోయారు. ఈతకు వెళ్లి నీళ్లలో గల్లంతయ్యారు. కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలం మల్లేపల్లెలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుందీ విషాదం. ఐదుగురు చిన్నారులలో నలుగురు బంధువుల ఇంటికి వచ్చిన వారే కావడం గమనార్హం. ఆడుకోవడానికి వెళ్లిన బాలురు చీకటి పడుతున్నా తిరిగి రాకపోవడంతో మల్లేపల్లెలో కలకలం రేగిం. వారిని వెతుక్కుంటూ వెళ్లిన కుటుంబ సభ్యులు, బంధువులకు చెరువు ఒడ్డున పిల్లల బట్టలు కనిపించాయి. దీంతో వెంటనే అధికారులకు సమచారం అంంచగా.. హుటాహుటిన అక్కడికి చేరుకున్న అధికారులు గజ ఈతగాళ్లను పిలిపించి చెరువులో గాంపు చేపట్టారు. రాత్రి వరకు నాలుగు మృతదేహాలు బయటపడగా.. మరో బాలుడి ఆచూకీ కోసం గాలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ దుర్ఘటనలో చనిపోయిన వారిని దీక్షిత్, తరుణ్, పార్థు, చరణ్ గా గుర్తించారు. మరో బాలుడు హర్ష ఆచూకీ ఇంకా దొరకలేదని వివరించారు. చనిపోయిన పిల్లలంతా పన్నెండేళ్లలోపు చిన్నారులేనని తెలిపారు. కాగా, మృతదేహాలు బయటపడడంతో చిన్నారుల తల్లదండ్రులు, బంధువుల రోదనలు మిన్నంటాయి. చెరువులో ఈత కోసం మొత్తం ఏడుగురు బాలురు వెళ్లారని గ్రామస్థులు తెలిపారు. అయితే, మార్గమద్యలో ఓ బాలుడు ఏడ్వడం మొదలుపెట్టాడు. దీంతో ఏడుస్తున్న ఆ బాలుడిని తీసుకుని మరొక బాలుడు వెనుతిరిగారు. దీంతో వారిద్దరు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు.

## కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిలో పులిహోర, మజ్జిగ పంపిణీ

**కోదాడ మే 14 (సాక్ష్యం)** పోలిశెట్టి ప్రసాద్ 3 వ వర్ధంతి సందర్భంగా కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిలో 200 మందికి పైగా రోగులకు పులిహోర, మజ్జిగ పంపిణీ చేశారు. దాతలను వాసవి క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాస రావు అభినందించారు. వాసవి క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాస రావు,సెక్రటరీ పత్తి నరేందర్ కోశాధికారి వెంపటి ప్రసాద్,ఆర్ సి బేలీదె భరత్ కుమార్, ఐపీసి వంగవీటి లోకేష్, డి పి వో లు ఇమ్మడి సతీష్ బాబు, బండారు శ్రీనివాస రావు, యాదా రాణి,ఉపాధ్యక్షులు గుడు గుంట్ల సాయి, గౌరవ సలహాదారులు దేవరశెట్టి శంకర్రావు కుటుంబ సభ్యులు పోలిశెట్టి కనకయ్య, రాజ్యలక్ష్మి, పోలిశెట్టి ఇందిర , పోలిశెట్టి హరి సాయి తదితరులు పాల్గొన్నారు.



## చదువులో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి
### – ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ ప్రతినిధి సాక్ష్యం మే 14:** విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.బుధవారం ఎంసెట్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అభినందించారు . మహబూబ్ నగర్ పట్టణానికి చెందిన రిషి జూనియర్ కళాశాల విద్యార్థులు ఎంసెట్ అగ్రికల్చర్ , ఇంజనీరింగ్ విభాగంలలో అద్భుతమైన ఫలితాలు సాధించటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళాశాల డైరెక్టర్లు, విద్యార్థులు,తల్లిదండ్రులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో అగ్రికల్చర్ విభాగంలో 73వ ర్యాంకు సాధించిన స్వర్ణకుమారిని, ఇంజనీరింగ్ విభాగంలో 1521 వ ర్యాంకు సాధించిన ప్రనీత్ కుమార్ రెడ్డిని ఎమ్మెల్యే ఘనంగా సన్మానించి అభినందించారు. అనంతరం మౌంట్ బేసిల్ పాఠశాల కు చెందిన విద్యార్థులు సిబిఎస్ఇ ఫలితాలలో 500 మార్కులకు గాను 492 మార్కులు సాధించిన ఎన్ సాయి శ్రీ చరణ్, 484 మార్కులు సాధించిన పి చేతన్ లను ఆయన ఘనంగా సన్మానించారు . వీరితో పాటుగా పదవ తరగతి లో (సిబిఎస్ఇ ) ఉత్తమ ఫలితాలు సాధించిన పలువురు విద్యార్థినీ విద్యార్థులను ఆయన ఈ సందర్భంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ చంద్రకళ వెంకటయ్య, డైరెక్టర్లు, శిరీష ప్రవీణ్ కుమార్, పూజిత మోహన్ రెడ్డి, సుశాంత్ కృష్ణ, ప్రిన్సిపాల్స్ భూపాల్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయ ఆర్చ్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**నర్సంపేట మే14(సాక్ష్యం న్యూస్ ) :** ఖానాపురం మండలం బుధరావుపేట గ్రామంలో భూనీలా సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ ముఖద్వారా (ఆర్చ్) ను సొంత ఖర్చుతో నిర్మించి తన చేతుల మీదుగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ప్రారంభించారు. అనంతరం వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రజక కుల దైవం మడేలేశ్వర స్వామి ని దర్శించుకున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ మహాలక్ష్మి వెంకట నరసయ్య, వైస్ చైర్మన్ గిరగాని నరసయ్య, సహాయ కార్యదర్శి చెడుపాక ఉపేందర్ ఆలయ కమిటీ సభ్యులు, మార్కెట్ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎస్కే లాల్ పాషా, గుండు సాంబయ్య, ఎల్లా గౌడ్, కాంగ్రెస్ పార్టీ పీసీసీ నెంబర్ పెండం రామానంద్, సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, వేముల సాంబయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేకు పలుసమస్యలను
## విన్నవించిన సుభాష్ నగర్ బస్తీవాసులు



**బోయిన్ పల్లి మే 14 (సాక్ష్యం న్యూస్)** అల్వాల్ సర్కిల్ వెంకటాపురం డివిజన్ లోని సుభాష్ నగర్ బస్తీ వాసులు యు జి డి రిమోల్డింగ్ చేయాలని, కోరుతూ పలు సమస్యలపైన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో కలిసి విన్నవించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, బస్తీ వాసులు ప్రసాద్, ఆనందరావు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. స్పందించిన ఎమ్మెల్యే సాధ్యమైనంత త్వరలో బస్తీలో పర్యటించి, అవసరమైన పనులకు నిధుల మంజూరు చేయడం ద్వారా అనేక ఇతర పనులకు నిధుల మంజూరు చేయిస్తానని చెప్పారు.

### నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్
## సిబిఎస్‌సి 10,12 ఫలితాల్లో వందకు వందశాతం ఉత్తీర్ణత
### చైర్మన్ మల్కా కొమురయ్య






**సికింద్రాబాద్, సాక్ష్యం...** నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ 10 ,12 %ష్ట్ర% సిబిఎస్సి సిలబస్ లో 100 శాతం ఉత్తీర్ణత సాధించారాని ఛైర్మెన్ మల్కా కొమరయ్య తెలిపారు. ఈ మేరకు ఆయన నాచారం డిపిఎస్ స్కూల్లో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులను అభినందించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన టాప్ 10 విద్యార్థులను ఆయన ప్రశంసించారు. 12 వ తరగతి ఫలితాల్లో హర్షవర్ధన్, రవిచందర్ 97.4 శాతం ఉత్తీర్ణత పొంది టాపర్గా నిలిచారు. పదవ తరగతి ఫలితాల్లో దియా ప్రకాష్ 99.4%, చైతన్య సందీప్ 99.2% ఉత్తీర్ణతతో టాపర్స్ గా నిలిచారు. ఈ సందర్భంగా ఛైర్మెన్ కొమురయ్య మాట్లాడుతూ ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో విద్యతో పాటు స్పోర్ట్స్ కు, ఎక్స్ట్రా కరికులం ఆక్టివిటీస్ కు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ అత్యుత్తమ ఫలితాలు అందించడంలో కృషిచేసిన ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బక్రీద్ సందర్భంగా చెక్ పోస్ట్ ప్రారంభించిన మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 14 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లాకురవి మండలంలో కురవి 365 నేషనల్ రోడ్డుపైచెక్ పోస్ట్ ప్రారంభించిన మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య. అనంతరం మహబూబాబాద్ సిఐ సర్వయ్య మాట్లాడుతూజూన్ 6 న బక్రీద్ పండగ సందర్భంగా అక్రమంగా పశువుల రవాణా జరగకుండా ఉండుటకు కురవిలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్ద కురవి పోలీస్ ఆధ్వర్యం లో చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కురవి ఎస్ఐ గంద్రాతి సతీష్, పిఎస్ఐ కృష్ణారెడ్డి, ఏఎస్ఐ వెంకన్న, హెచ్ సి జానీమియా, కానిస్టేబుల్ లు కాశీరం, హరిబాబు పాల్గొన్నారు.

## ప్రతి ఉపాధ్యాయుడు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్



**కల్వకుర్తి, మే14 సాక్ష్యం న్యూస్ :** విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలనుఎదురవుతున్న పెంపొందించడంలో అవరోధాలను అధిగమించేందుకు తెలంగాణ విద్యాశాఖ ఉపాధ్యాయులకు వేసవి సెలవుల్లో ఐదు రోజుల వృత్యంత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ప్రతి ఉపాధ్యాయుడు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ అన్నారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను ఎదురవుతున్న పెంపొందించడంలో అవరోధాలను అధిగమించేందుకు తెలంగాణ విద్యాశాఖ ఉపాధ్యాయులకు వేసవి సెలవుల్లో ఐదు రోజుల వృత్యంత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ప్రతి ఉపాధ్యాయుడు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ అన్నారు. జిల్లాలోని ప్రతి మండలం నుంచి ఎంపిక చేసిన 160 మంది రిసోర్స్ పర్సన్ లకు కల్వకుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఉపాధ్యాయ శిక్షణ తరగతులను ఆయన సందర్శించిమాట్లాడారు. ఉపాధ్యాయులకు తెలుగు మౌఖిక భాషాభివృద్ధిపై గణితంలో చతుర్విధ ప్రక్రియలు సాధించడం కోసం, ప్రతి విద్యార్థి సొంతంగా చదవడం, రాయడం కోసం,స్కూల్ లీడర్షిప్ మేనేజ్మెంట్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డిజిటల్ పద్ధతిలో 3 ద్యబోధన మొదలగు పైన ృత్యంతర శిక్షణ అందిస్తున్నామని జూన్13 విద్యాబోధన మొదలగు అంశాల పైన వృత్యంతర శిక్షణ అందిస్తున్నామని జూన్ నుంచి ప్రారంభమయ్యే ఉపాధ్యాయులు పాఠశాలల్లో మరింత అర్థవంతంగా బోధన చేసి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అందరం కృషి చేయాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలల్లో కన్నా ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య దొరుకుతుందని ఈసారి పదవ తరగతి పరీక్షల ఫలితాల్లోఅదినిరూపితమైందని అన్నారు. జిల్లా 23 స్థానం నుంచి 132 స్థానం లో నిలవడం గర్వకారణంగా ఉందని పేర్కొన్నారు.. రాబోయే రోజుల్లో ఉపాధ్యాయులు మరింత అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మండల విద్యాధికారి శంకర్, జిల్లా రిసోర్స్ పర్సన్ లు రఘురాం, మణికంఠ రాజేందర్, నెహ్రూ ప్రసాద్, శోభన్ బాబు, రాజేందర్, కృష్ణ ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి లతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలంగాణ నూతన సిఎస్ కె రామకృష్ణ రావును

### మర్యాదపూర్వకంగా కలిసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రెడ్డి



**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర కొత్త చీఫ్ సెక్రటరీగా నియమితులైన శ్రీ కె. రామకృష్ణ రావు గారిని పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి బుధవారం రోజున మర్యాదపూర్వకంగా కలిశారు. వారితో పాటు పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి కూడా ఉన్నారు. ఈ సందర్భంగా వారు శ్రీ కె. రామకృష్ణ రావు గారికి మిఠాయి అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధిలో ఆయన పాత్ర మరింత విశిష్టంగా ఉండాలని ఆకాంక్షించారు. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి పట్ల తమ ఆశయాలను కూడా వారు తెలియజేశారు. కె. రామకృష్ణ రావు తమకు అందించిన ఆదరణకు కృతజ్ఞతలు తెలిపారు. మరియు అభివృద్ధికి తమ పూర్ణ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ :** చేర్యాల పట్టణం : చేర్యాల మండల కొత్త దొమ్మాట గ్రామంలో చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాండ్ర లక్ష్మయ్య కుమార్తె శోభారాణి మహేంద్రల వివాహ వేడుకలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ :** జనగామ జిల్లా నర్మెట్ట మండలం కన్నెబోయినగూడెం గ్రామంలో బోడికే ఎల్లా స్వామి కుమారుని వివాహ వేడుకలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ :** జనగామ జిల్లా తరిగొప్పుల మండలం బొత్తలపర్రే గ్రామంలో ముందావర్ శ్రీరాములు కుమార్తె నీలా వివాహ వేడుకలో బుధవారం రోజున హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ వేణుగోపాల స్వామి వారి

## రథోత్సవానికి వచ్చే భక్తులకు వాటర్ బాటిల్ పంపిణీ.!

### తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా.!

**సాక్ష్యం న్యూస్, శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని దొంతి గ్రామంలో జరిగే శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవా రథోత్సవ కార్యక్రమానికి వచ్చే భక్తులకు. వేసవిని దృష్టిలో ఉంచుకొని భక్తులకు వాటర్ బాటిల్ పంపిణీ కార్యక్రమం చేపడుతున్నారని పి ఎం జి యువసేన సభ్యులు తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని పీఎం యువసేన సభ్యులు విజ్ఞప్తి చేశారు.

### పేద ఆడ పరుచు వివాహానికి

## ఖేడ్ ముస్లిం కమిటీ ఆర్థిక సహాయం




**నారాయణఖేడ్ మే 14 ( సాక్ష్యం న్యూస్ ).**నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నారాయణఖేడ్ ముస్లిం కమిటీ అధ్యారంలో నీరు పేద నారాయణఖేడ్ గ్రామానికి చెందిన కాజా మియా కూతురి వివాహానికి క్వింటల్ బియ్యం మరియు 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. కమిటీ యొక్క ఉద్దేశం నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయడమే మా యొక్క కమిటీ ఉద్దేశం అని కమిటీ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వసీం కతీబ్, హాశం సబ్, నౌమాన్, మెహెరాజ్, ముక్రమ్ ఖాన్, ఇషాక్, యూసఫ్, అక్బర్ ఖాన్, ఇమ్రాన్ కతీబ్ తదితరులు పాల్గొన్నారు..

## ఏపీ గురుకుల ఫలితాలు విడుదల

### 2025 ఫలితాలను విడుదల చేసిన మంత్రి లోకేశ్

**అమరావతి, మే14 (సాక్ష్యం):** రాష్ట్రంలో ఏపీఆర్ఎస్ క్యాట్, ఏపీఆర్జేసీ, ఏపీఆర్డీసీ సెట్ - 2025 ఫలితాలను వెల్లడించారు. ఈ మేరకు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వీటిని విడుదల చేశారు. %ఖుజూతీం.ఖజూఎటంం.అఅ% సైట్‌లో ఫలితాలు చూసుకోవచ్చని పేర్కొన్నారు. టాపర్లకు, అర్హత సాధించిన విద్యార్థులకు మంత్రి అభినందనలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యా వ్యవస్థపై పెరుగుతున్న నమ్మకానికి ఇది నిదర్శనమని వ్యాఖ్యానించారు.అందరికీ నాణ్యమైన విద్య పట్ల నిబద్ధతను తాము చాటుతున్నామని లోకేశ్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. మొత్తం ఈ పరీక్షలకు 73,993 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 62,047 మంది పరీక్షకు హాజరయ్యారు. గురుకుల సంస్థలలో ఐదో తరగతి నుంచి ఎనిమిదో తరగతి, ఇంటర్, డిగ్రీలో కలిపి 7190 సీట్లు ఉన్నాయి.

## సీఎం చంద్రబాబు పాలన బాగుంది

### సుప్రీం మాజీ న్యాయమూర్తి గోపాలగౌడ కితాబు

**అమరావతి, మే14 (సాక్ష్యం):** సీఎం చంద్రబాబు పాలన బాగుందని సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ వెంకట గోపాలగౌడ ప్రశంసించారు. ఆయన విజన్ ఉన్న నాయకుడని, రానున్న రోజుల్లో రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. స్వగ్రామమైన అన్నమయ్య జిల్లా చీకలబైలులో గంగమ్మ జాతరలో పాల్గొనడానికి వచ్చిన జస్టిస్ వెంకట గోపాలగౌడ మీడియా సమావేశంలో మాట్లాడారు. రాజధానిగా అమరావతికి తాను గతంలోనే వ్యక్తిగతంగా మద్దతిచ్చినట్లు గుర్తు చేశారు.అమరావతి రైతుల ఆందోళన చరిత్రలో నిలిచిపోయిందని, ఇప్పుడు వారికి న్యాయం చేస్తూ పనులను శరవేగంగా ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. వైఎస్సార్సీపీ హయాంలో అక్రమాలకు పాల్పడిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై విచారణ చేపట్టి శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని అభిప్రాయపడ్డారు. అధికారం ఉందని అరాచకాలకు పాల్పడే వారికి తగిన శిక్ష వేసినప్పుడే అది నిజమైన ప్రజాస్వామ్యం అవుతుంది అని జస్టిస్ గోపాలగౌడ పేర్కొన్నారు.

## వైసీపీకి మరో బిగ్ షాక్..!

### మండలి డిప్యూటీ ఛైర్‌పర్సన్ రాజీనామా

**రాయచోటి, మే14 (సాక్ష్యం):** వైఎస్ఆర్ సీపీకి మరో ఎదురుదెబ్బ తగిలిం. ఏపీలో ఇదివరకే ఐదుగురు వైసీపీ ఎమ్మెల్సీలు ఇదివరకే పార్టీని వీడారు. తాజాగా వైసీపీకి మరో ఎమ్మెల్సీ రాజీనామా చేశారు. ఏపీ శాసనమండలి డిప్యూటీ చైర్ పర్సన్ జకియా ఖానం వైఎస్ఆర్సిపి కి రాజీనామా చేశారు. మరోవైపు ఎమ్మెల్సీ పదవికి సైతం ఆమె రాజీనామా చేశారు, ఈ మేరకు మండలి చైర్మన్ కు లేఖ సైతం రాశారు. వ్యక్తిగత సిబ్బం ద్వారా తన రాజీనామా లేఖను మండలి చైర్మన్ కు ఆమె పంపినట్లు సమాచారం. ఏపీ శాసనమండలి డిప్యూటీ చైర్ పర్సన్ జకియా ఖానం వైఎస్ఆర్సిపి కి రాజీనామా చేశారు. మరోవైపు ఎమ్మెల్సీ పదవికి సైతం ఆమె రాజీనామా చేశారు, ఈ మేరకు మండలి చైర్మన్ కు లేఖ సైతం రాశారు. వ్యక్తిగత సిబ్బం ద్వారా తన రాజీనామా లేఖను మండలి చైర్మన్ కు ఆమె పంపినట్లు సమాచారం.గత ప్రభుత్వ హయాంలో 2020 జూలైలో ఎమ్మెల్సీగా జాతీయ ప్రాణం ను గవర్నర్ నామినేట్ చేశారని తెలిసిం. రాయలసీమలోని అన్నమయ్య జిల్లా రాయచోటికి చెందిన జకియాఖానం గత కొంతకాలం నుంచి వైసీపీలో అసంతృప్తిగా ఉన్నారు. ఇదివరకే ఐదుగురు వైసీపీ ఎమ్మెల్సీలు పోతుల సునీత, కర్రి పద్మశ్రీ, కళ్యాణ్ చక్రవర్తి, మర్రి రాజశేఖర్, జయ మంగళ వెంకటరమణ రాజీనామా చేశారు. తాజాగా జకియా ఖానం సైతం రిజైన్ చేయడంతో రాజీనామా చేసిన వైసీపీ ఎమ్మెల్సీల సంఖ్య ఆరుకు చేరిం.

## ఖిలా వరంగల్ కోటను సందర్శించిన వివిధ దేశాల సుందరీమణుల పోటీదారుల బృందం

### - కాకతీయ కళాతోరణం వద్ద ఫోటోలు దిగిన వివిధ దేశాల సుందరీమణులు







**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ :** కాకతీయ చారిత్రక కట్టడాలను తిలకించి, సౌండ్ అండ్ లైట్, ఫ్లియా మార్కెట్, సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించిన సుందరిమణులకు ఈ సందర్భంగా మిస్ అర్జెంటీనా, మిస్ కెనడా, మిస్ పనామా, యునైటెడ్ స్టేట్స్, పరాగ్వే తదితరులు తెలంగాణ సాంప్రదాయం, సంస్కృతి అద్భుతమైనదని కొనియాడారు. ప్రపంచ సుందరీమణుల పోటీల్లో భాగంగా ఓరుగల్లు సందర్శించిన సుందరిమణులకు వరంగల్ కోటలో రాష్ట్ర మంత్రివర్యులు శ్రీమతి కొండ సురేఖ, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ , ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,కుడా ఛైర్మన్ వెంకట్రామిరెడ్డి, జిడబ్ల్యు ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖడే, చేతుల మీదుగా వరంగల్ ప్రఖ్యాతిగాంచిన చేనేత కలంకారి డర్టీస్, చపాట మిర్చి, పాకాల, కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ద్వారా రూపొందించిన సావనీర్ లో కూడిన బహుమతులను సుందరీమణులకు అందించే కార్యక్రమంలో పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు. ఈ కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డిసిపి అంకిత్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## టెస్టు ర్యాంకింగ్స్‌లో టాప్ పొజిషన్..

# చరిత్ర సృష్టించిన జడేజా

టీమ్‌ఇండియా ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా నయా చరిత్ర సృష్టించాడు. వరల్డ్ క్రికెట్‌లో ఇప్పటివరకు ఎవరికీ సాధ్యం కాని రికార్డు తన పేరిట లిఖించుకున్నాడు. బుధవారం అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ విడుదల చేసిన టెస్టు ర్యాంకింగ్స్‌లో టాప్ పొజిషన్ పదిలం చేసుకున్నాడు. ప్రస్తుతం జడ్డూ 400 రేటింగ్స్‌తో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.ఈ క్రమంలోనే జడేజా టెస్టు చరిత్రలోనే అరుదైన రికార్డ్ సాధించాడు. టెస్టు ర్యాంకింగ్స్‌లో ఆల్‌రౌండర్ విభాగంలో అత్యధిక రోజులు టాప్ ప్లేస్ లో ఉన్న ప్లేయర్‌గా ఘనత సాధించాడు. గత 1151 రోజుల నుంచి జడేజానే టెస్టు ఆల్ రౌండర్ల విభాగంలో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. టెస్టు చరిత్రలో టాప్ ప్లేస్‌లో కొనసాగడం ఇదే అత్యధికం. కాగా, 2022లో రవీంద్ర జడేజా టెస్టు ఆల్‌రౌండర్ల లిస్ట్‌లో అగ్ర స్థానంలోకి దూసుకొచ్చాడు. అప్పుడు వెస్టిండీస్ మాజీ కెప్టెన్ జేసన్ హోల్డర్‌ను వెనక్కినెట్టి జడ్డూ టాప్‌లో స్థిరపడ్డాడు. అప్పట్నుంచి మూడేళ్లకుపైగా ఆ స్థానాన్ని పదిలం చేసుకుంటూ వస్తున్నాడు. గతేడాది అద్భుతమైన గణాంకాలతో జడ్డూ ఆకట్టుకున్నాడు. 2024లో 29.27 యావరేజ్‌తో 527 పరుగులు బాదాడు. అలాగే బౌలింగ్‌లోనూ రాణించిన జడేజా 24.29 సగటుతో 48 వికెట్లు నేలకూల్చాడు. ఈ క్రమంలోనే 2024 ఐసీసీ టెస్టు టీమ్ ఆఫ్ ది ఇయర్‌లో చోటు దక్కించుకున్నాడు. ఈ జట్టులో భారత్ నుంచి యశస్వీ జైస్వాల్, జడేజా, జస్ప్రీత్ బుమ్రా ముగ్గురికే చోటు దక్కింది.2012లో టెస్టుల్లో అరంగేట్రం చేసిన జడేజా టీమ్‌ఇండియాకు ఇప్పటిదాకా 80 మ్యాచ్‌ల్లో ప్రాతినిధ్యం వహించాడు. ముఖ్యంగా భారత్ పిచ్‌లపై బంతిని గింగిరాలు తిప్పుతూ ప్రత్యర్థుల వికెట్లు నేలకూల్చుతాడు. ఇప్పటివరకు జడ్డూ 3370 పరుగులు బాదాడు. ఇందులో 4 సెంచరీలు, 22 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అటు బంతితోనూ అదరగొట్టి 323 వికెట్లు నేలకూల్చాడు. ఇందులో మూడుసార్లు 10 వికెట్లు, 15సార్లు 5 వికెట్లు ప్రదర్శనలు ఉన్నాయి.

# బుమ్రాకు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించే అవకాశం?

రోహిత్ శర్మ భారతీయ టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. దీని తర్వాత విరాట్ కోహ్లీ కూడా అదే బాటలో పయనించి టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు చెప్పాడు. భారతీయ క్రికెట్ జట్టులోని ఈ ఇద్దరు గొప్ప ఆటగాళ్ళు టెస్ట్ మ్యాచ్‌ల నుంచి రిటైర్ అవ్వడంతో భారతీయ క్రికెట్ బోర్డుకు అతి పెద్ద సవాల్‌గా మారింది. వారి తర్వాత ఆటగాళ్లను భర్తీ చేసుకోవడంతోపాటు కెప్టెన్‌ను నియమించడం కూడా టఫ్ టాస్క్ అని చెప్పాలి. ఇప్పుడు జట్టు నాయకత్వాన్ని ఎవరికి అప్పగించాలి అనే చర్చ అటు బోర్డులో ఇటు సోషల్ మీడియా, మిగతా ప్లాట్‌ఫామ్స్‌లో నడుస్తోంది. అలాంటి సమయంలో భారతీయ క్రికెట్ జట్టు ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా పేరు ఎక్కువగా వినిపిస్తోంది.జస్ప్రీత్ బుమ్రా ప్రమాదకర బౌలింగ్ ప్రత్యర్థి జట్టు ఆటగాళ్లలో భయాన్ని రేపుతుంది. బుమ్రా భారతదేశంలో మాత్రమే కాదు, విదేశీ గ్రౌండ్‌పై కూడా అద్భుతమైన బౌలింగ్ చేస్తాడు. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ నుంచి దక్షిణాఫ్రికా వరకు బుమ్రా తన బౌలింగ్‌తో తన సత్తా చాటుకున్నాడు. బుమ్రా వికెట్లు తీయడంతోపాటు రన్స్ ఇవ్వకుండా చాలా పొదుపుగా బౌలింగ్ చేసే జాగ్రత్తలు తీసుకుంటాడు. ప్రత్యర్థి జట్టుకు అతని బంతులను ఆడటం సులభం కాదు. బుమ్రా భారతదేశం మాత్రమే కాదు, ప్రపంచంలోని ఉత్తమ బౌలర్లలో ఒకడు.జస్ప్రీత్ బుమ్రాను భారతీయ టెస్ట్ క్రికెట్ జట్టు కెప్టెన్‌గా చేయడానికి అతని మానసిక స్థితి ఒక పెద్ద కారణం. బుమ్రా కెప్టెన్‌గా ఉంటూ జట్టును చక్కగా నిర్వహిస్తాడు. బుమ్రా 2024 బార్డర్-గావస్కర్ ట్రోఫీ మొదటి మ్యాచ్‌లో భారత జట్టుకు కెప్టెన్సీ చేశాడు. ఆస్ట్రేలియాలోని పెర్త్ మైదానంలో జరిగిన ఈ మ్యాచ్‌లో భారతదేశం 295 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో బుమ్రా కెప్టెన్‌గా 8 వికెట్లు తీశాడు. మొదటి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు తీసుకుని ఆస్ట్రేలియాలో తన ముద్ర వేశాడు.జస్ప్రీత్ బుమ్రా చాలావరకు చాలా కూల్‌గా ఉన్నట్టు కనిపిస్తాడు, కానీ ప్రత్యర్థి జట్టుతో సమానంగా పోటీ పడే మ్యాచ్‌లలో బుమ్రా అగ్రెసివ్‌నెస్ కూడా కనిపిస్తుంది. విరాట్, రోహిత్ కెప్టెన్సీలో కనిపించే వాడివేడీ బుమ్రా కెప్టెన్సీలో కూడా కనిపించవచ్చు. కానీ ఇంకా బుమ్రా కెప్టెన్ అవ్వడం గురించి బీసీసీఐ నుంచి ఎలాంటి సమాచారం రాలేదు. టెస్ట్ జట్టు కెప్టెన్ పోటీలో శుభ్‌మన్ గిల్ పేరు కూడా ఉంది.బుమ్రాకు తరచూ ఫిట్‌నెస్ ఇష్యూలు ఇబ్బంది పెడుతుంటాయి. ఇది మైనస్ అయ్యే ప్రమాదం కూడా లేకపోలేదు. సిరీస్ అంతటా నిలకడగా ఆడగల వ్యక్తిని సెలెక్టర్లు నియమించే అవకాశం ఉంది. అందుకే శుభ్‌మన్ గిల్, రిషబ్ పంత్ పేర్లు కూడా పరిశీలనలో ఉన్నాయి. సెలెక్టర్లు త్వరలోనే నిర్ణయాన్ని ఖరారు చేస్తారని భావిస్తున్నారు,



# ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులోకి ముస్తాఫిజుర్ రెహ్మాన్

ఐపీఎల్ 2025 సీజన్ పున:ప్రారంభానికి ముందు ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో కీలక మార్పు చోటు చేసుకుంది. విధ్వంసకర ఓపెనర్ జేక్ ఫ్రెజర్ మెక్‌గర్క్ స్థానంలో బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను తీసుకుంది. ఐపీఎల్ 2025 సీజన్‌లోని మిగిలిన మ్యాచ్‌లను ఆడేందుకు జేక్ ఫ్రెజర్ మెక్‌గర్క్ ఇండియాకు వచ్చేందుకు నిరాకరించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే అతని స్థానాన్ని ముస్తాఫిజుర్ రెహ్మాన్‌తో ఢిల్లీ క్యాపిటల్స్ భర్తీ చేసింది. ఈ మేరకు ఐపీఎల్ నిర్వాహకులు బుధవారం ఓ ప్రకటనను విడుదల చేశారు. ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను రూ. 6 కోట్లకు ఢిల్లీ క్యాపిటల్స్ తీసుకుంది. ఓపెనర్ స్థానంలో పేసర్‌ను ఎంచుకోవడంపై అభిమానులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.అయితే ఈ సీజన్‌లో జేక్ ఫ్రెజర్-మెక్‌గర్క్ దారుణంగా విఫలమయ్యాడు. 6 మ్యాచ్‌ల్లో 9.17 సగటుతో 55 పరుగులే చేసి తీవ్రంగా నిరాశపరిచాడు. పేలవ ప్రదర్శనతో తుది జట్టులో



చోటు కూడా కోల్పోయాడు. గత సీజన్‌లో జేక్ ఫ్రెజర్ మెక్ గర్క్ మెరుగైన ప్రదర్శన చేశాడు. 234.04 స్ట్రైక్‌రేట్‌తో 330 పరుగులు కొట్టాడు. దాంతో అతన్ని మెగా వేలంలో రైట్ టూ మ్యాచ్ కార్డ్ వాడి మరి ఢిల్లీ కొనుగోలు చేసింది. కానీ అతను మాత్రం అంచనాలను అందుకోలేకపోయాడు.ముస్తాఫిజుర్ రెహ్మాన్ ఇప్పటి వరకు 57 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడి 61 వికెట్లు తీసాడు. అతను ఇప్పటి వరకు సీఎస్‌కే, రాజస్థాన్ రాయల్స్, ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ప్రాతినిధ్యం వహించాడు. కీలక ప్లే ఆఫ్స్ ముంగిట బలహీనంగా మారిన బౌలింగ్ విభాగాన్ని బలోపేతం చేసేందుకు ముస్తాఫిజుర్‌ను తీసుకున్నట్లు తెలుస్తోంది.భారత్, పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా ఐపీఎల్ 2025 సీజన్‌ను వారం పాటు వాయిదా వేసిన సంగతి తెలిసిందే. ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరగడంతో ఐపీఎల్ 2025 సీజన్‌ను రీస్టార్ట్ చేసేందుకు బీసీసీఐ సిద్ధమైంది. శనివారం నుంచి ఐపీఎల్ 2025 సీజన్ పున:ప్రారంభం కానుంది. ఇప్పటికే రివైజ్డ్ షెడ్యూల్‌ను బీసీసీఐ ప్రకటించింది. ప్రస్తుతం ఢిల్లీ క్యాపిటల్స్ 11 మ్యాచ్‌ల్లో 6 విజయాలతో ఐదో స్థానంలో కొనసాగుతోంది. ప్లే ఆఫ్స్ చేరాలంటే మరో 3 మ్యాచ్‌ల్లో రెండు గెలవాలి. రివైజ్డ్ షెడ్యూల్ ప్రకారం ఢిల్లీ క్యాపిటల్స్.. ఆదివారం గుజరాత్ టైటాన్స్‌తో తలపడనుంది.

## రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల జీతాల్లో కోత పెడుతుందా?

భారత క్రికెట్ జట్టులోని ఇద్దరు దిగ్గజాలు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఇటీవల టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించారు. టీమిండియా కెప్టెన్లుగా సేవలు అందించిన ఈ స్టార్ బ్యాట్స్‌మెన్ గత ఏడాది టీ20 వరల్డ్ కప్ నెగ్గిన తరువాత టీ20 ఇంటర్నేషనల్ నుంచి తప్పుకున్నారు. అంటే వారు టీ20, టెస్టుల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించరు. కేవలం వన్డేల్లో మాత్రమే విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఆడతారు. దాంతో వారిద్దరికి బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ కేటగిరీ మారుతుందా? అనే చర్చ జరుగుతోంది. ఇటీవల బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితాను విడుదల చేసింది. అందులో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మను %ూ% కేటగిరీలో ఉన్నారు. ఇప్పుడు వారు టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించారు. కేవలం వన్డేల్లో మాత్రమే అడతారు.



అలాంటప్పుడు బీసీసీఐ వారిద్దరి జీతాలను తగ్గిస్తుందా లేదా అని వారి అభిమానులు ఆలోచిస్తున్నారు. బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా విరాట్ కోహ్లీ, రోహిత్ సెంట్రల్ కాంట్రాక్ట్ కేటగిరీపై పెద్ద అప్‌డేట్ ఇచ్చారు. బీసీసీఐ కార్యదర్శి మాట్లాడుతూ.. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్‌లోని %ూ% కేటగిరీలోనే ఉంటారని చెప్పారు. ఇప్పుడు వారి జీతాలలో ఎలాంటి మార్పు ఉండదని స్పష్టమవుతోంది. వారిద్దరికీ బీసీసీఐ ఏడాదికి ఏడు కోట్ల రూపాయలు ఇస్తుంది. తరువాత కాంట్రాక్ట్ ఇచ్చే సమయంలో వారి కాంట్రాక్ట్ మారే అవకాశం ఉంది. కనీసం 3 టెస్ట్‌లు, 8 వన్డేలు లేదా 10 టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు ఒక సంవత్సరంలో ఆడిన ఆటగాళ్లను బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితాలో చేర్చుతుంది. ఒక ఆటగాడు టెస్ట్ ఆడకపోయినా, వన్డే, టీ20 ఆడితే, అతన్ని సెంట్రల్ కాంట్రాక్ట్‌లో చేర్చుతారు.

# చాలా అద్భుతం మహారాజా..

- మీ ఉద్యోగం రోజులను లెక్కించుకోండి
- రిటైర్మెంట్‌కు ఇంకా ఎంత సమయం ఉంది
- ఆ తర్వాత మా గురించి ఆలోచించండి
- మీలాంటి వారు నా కెరీర్ నాశనం చేశారు
- కొంచెం మంచి విషయాలు ప్రజలకు చెప్పండి
- రిటైర్మెంట్ కథనాలపై మహ్మద్ షమీ ఆగ్రహం

భారత క్రికెట్ జట్టు త్వరలో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. కానీ ఐపీఎల్ 2025 కొనసాగుతుండగానే స్టార్ట్ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టెస్టులకు వీడ్కోలు పలికారు. వారం రోజుల వ్యవధిలో దశాబ్దానికి పైగా జట్టుకు ప్రాతినిధ్యం వహించిన ఇద్దరు క్రికెటర్లు టెస్టు ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించడాన్ని అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. జూన్ 20న 5 టెస్టు మ్యాచ్‌ల సిరీస్ ప్రారంభం కానుంది. కీలకమైన ఇంగ్లాంట్ టూర్‌కు ముందు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టెస్ట్ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించగా.. తాజాగా మరో స్టార్ క్రికెటర్ సైతం రిటైర్మెంట్ ప్రకటించారని ప్రచారం జరిగింది. స్టార్ పేసర్ మహ్మద్ షమీ సైతం టెస్టులకు వీడ్కోలు పలికేందుకు సిద్ధంగా ఉన్నారని, అందుకే రిటైర్మెంట్ ప్రకటించనున్నాడని సోషల్ మీడియాలో పోస్టులు కనిపించాయి. ఇది నిజమని కొన్ని మీడియాలు సైతం పేసర్ షమీ రిటైర్మెంట్ కు సిద్ధమని, ప్రకటన చేసేందుకు సిద్ధంగా ఉన్నాడని వచ్చిన కథనాలపై భారత ఫాస్ట్ బౌలర్ మహ్మద్ కోపంగా ఉన్నాడు. తన కెరీర్ నాశనం చేసేందుకు కొందరు ఇలాంటి పనులు చేస్తున్నారని ఆరోపించాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ తర్వాత ఇప్పుడు మహ్మద్ షమీ కూడా టెస్ట్ క్రికెట్ నుండి రిటైర్మెంట్ తీసుకోబోతున్నాడని ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ గురించి ఒక వెబ్‌సైట్ కథనం రాసింది. సోషల్ మీడియాలోనూ షమీ రిటైర్మెంట్ అంశం



తెరమీదకు వచ్చింది. ఆ విషయంపై షమీ స్పందించాడు. అవన్నీ కట్టుకథలేనని, తాను రిటైర్మెంట్ పై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశాడు. రిటైర్మెంట్ గురించి కనీసం ఆలోచించలేదని.. సోషల్ మీడియాలో తన కోపాన్ని వెళ్లగక్కాడు. తప్పుడు రాతలు రాసి కెరీర్ నాశనం చేయొద్దు అన్నాడు.తన రిటైర్మెంట్ గురించి వచ్చిన వార్త స్క్రీన్‌షాట్‌ను మహ్మద్ షమీ షేర్ చేస్తూ ఇలా రాసుకొచ్చాడు. “చాలా అద్భుతం మహారాజా, మీ ఉద్యోగం రోజులను లెక్కించుకోండి. రిటైర్మెంట్‌కు ఇంకా ఎంత సమయం ఉంది. ఆ తర్వాత మా గురించి ఆలోచించండి. మీలాంటి వారు నా కెరీర్ నాశనం చేశారు. కొంచెం మంచి విషయాలు ప్రజలకు చెప్పండి. సారీ.. నేటి అత్యంత చెత్త కథనం.” అని షమీ పేర్కొన్నాడు.ఐపీఎల్ తాజా సీజన్ జూన్ 3న ముగుస్తుంది. కొంచెం గ్యాప్ తీసుకుని భారత క్రికెట్ జట్టు ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడనుంది. ఇటీవల రోహిత్ శర్మ రిటైర్మెంట్ తర్వాత బీసీసీఐ కొత్త కెప్టెన్‌ను ప్రకటించలేదు. రేసులో శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్, జస్ప్రీత్ బుమ్రా ఉన్నారు. రోహిత్, కోహ్లీల రిటైర్మెంట్ తో జట్టు సమీకరణాలు మారిపోతున్నాయి. అయితే గిల్ పేరును కెప్టెన్‌గా ప్రకటించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఈ టెస్ట్ సిరీస్ కు మహ్మద్ షమీ సెలెక్ట్ అవుతాడని అంతా భావిస్తున్నారు. కీలక పేసర్ ఆడటం జట్టుకు కలిసి రానుంది. 34 ఏళ్ల మహ్మద్ షమీ 64 టెస్ట్ మ్యాచ్‌లాడగా 122 ఇన్నింగ్స్‌లలో 229 వికెట్లు పడగొట్టాడు. అతని ఎకానమీ 3.30 ఉంది. ఈ ఫార్మాట్‌లో అతను 6 సార్లు 5 వికెట్ల ఇన్నింగ్స్ తో సత్తా చాటాడు. 2013లో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన పేసర్ షమీ 108 వన్డేలు, 25 టి20 మ్యాచ్‌లలో వరుసగా 206 వికెట్లు, 27 వికెట్లు తీశాడు.

## ఐపీఎల్ లో ఆయా జట్లను వీడనున్న ఆటగాళ్లు

చిన్న విరామం తర్వాత ఐపీఎల్ ఈనెల 17 నుంచి ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. అయితే వివిధ జట్లలో ఆడుతున్న ఇంగ్లాండ్ ఆటగాళ్లు టోర్నీ మొత్తానికి అందుబాటులో ఉండే అవకాశం లేదు. అంతర్జాతీయ సిరీస్ లు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు.. తాజాగా టెస్టు, వన్డే, టీ20 ఫార్మాట్లకు సంబంధించిన జట్లను ప్రకటించింది. ఈ మూడు జట్లకు హారీ బ్రూక్ నాయకత్వం వహిస్తున్నాడు. గత కొంతకాలంగా నిరాశజనక ప్రదర్శన చేస్తున్న ఇంగ్లాండ్.. కొత్త సారథి నాయకత్వంలో పుంజుకోవాలని ఆ జట్టు యాజమాన్యం ఆశిస్తోంది. అయితే జోస్ బట్లర్ (గుజరాత్ టైటాన్స్), జోఫ్రా ఆర్చర్ (రాజస్థాన్ రాయల్స్), విల్ జాక్స్ (ముంబై ఇండియన్స్), జాకబ్ బెతెల్ (రాయల్ చాలెంజర్స్ బెంగళూరు) మాత్రం సీజన్ చివర్లో అందుబాటులో ఉండే అవకాశం లేదు. ఈనెల 21 నుంచి జింబాబ్వేతో ఏకైక టెస్టును ఇంగ్లాండ్ ఆడుతుంది. ఆ తర్వాత వెస్టిండీస్ తో మూడేసి చొప్పున వన్డేలు, టీ20లు ఆడనుంది. ఈ సిరీస్ లకు పై నలుగురు ప్లేయర్లు ఎంపిక కావడంతో ఆయా ఐపీఎల్ జట్లు తల పట్టుకుంటున్నాయి. అయితే టీ20 జట్టుకు మాత్రమే ఎంపికైన ఫిల్ సాల్ట్ మాత్రం సీజన్ మొత్తం ఆడనున్నాడు. కేవలం టీ20లు మాత్రమే ఆడే సాల్ట్.. జూన్ 3న ఫైనల్ ముగిశాక, అదేనెల ఆరు నుంచి విండీస్ తో ప్రారంభమయ్యే టీ20 సిరీస్ కు అందుబాటులో ఉంటాడు. దీంతో ఆర్సీబీకి ఊరట దక్కింది. అయితే జోస్ బట్లర్, విల్ జాక్స్, జాకబ్ బెతెల్ మాత్రం సీజన్ మొత్తానికి అందుబాటులో ఉండే



అవకాశంలేదు. ఇక ఇప్పటికే ప్లే ఆఫ్ రేసు నుంచి రాజస్థాన్ నిష్క్రమించడంతో ఆర్చర్ కు ఎలాంటి ఇబ్బంది లేదు. అతను మినహా మిగతా ఆటగాళ్లు వన్డే సిరీస్ ప్రారంభం కావడంతో ఆయా జట్లను వీడనున్నట్లు తెలుస్తోంది. భారత్, పాకిస్థాన్‌ల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో గతంలో వాయిదా పడిన ఐపీఎల్‌ను మే 17 నుంచి పునఃప్రారంభించాలని బీసీసీఐ నిర్ణయించింది.. లీగ్ దశ మ్యాచ్‌లు బెంగళూరు, జైపూర్, ఢిల్లీ, లక్నో, అహ్మదాబాద్, ముంబయి వంటి ఆరు వేదికల్లో నిర్వహించనున్నారు. టోర్నమెంట్ ఫైనల్ జూన్ 3న జరుగుతుంది. ప్లే ఆఫ్స్ మ్యాచ్‌ల వేదికలను బీసీసీఐ త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తుంది. ఏప్రిల్ 29న క్వాలిఫయర్-1, ఏప్రిల్ 30న ఎలిమినేటర్, జూన్ 1న క్వాలిఫయర్-2 మ్యాచ్‌లు నిర్వహించేందుకు షెడ్యూల్ ఖరారైంది. అయితే, ఈ కీలక మ్యాచ్‌ల వేదికలను ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. ప్లే ఆఫ్ మ్యాచ్‌లలో ఒకటి ముంబైలో, ఫైనల్ మ్యాచ్ అహ్మదాబాద్‌లో నిర్వహించే అవకాశాలు ఉన్నాయని సమాచారం.

## మహారాష్ట్ర సీఎంతో రోహిత్ భేటీ

టీమ్‌ఇండియా స్టార్ క్రికెటర్ రోహిత్ శర్మ మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్‌తో మర్యాదపూర్వకంగా కలిశాడు. మంగళవారం ముఖ్యమంత్రి అధికారిక నివాసం ‘వర్ష’లో సీఎంతో రోహిత్ ముచ్చటించాడు. అయితే రోహిత్ టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన వారంలోనే ముఖ్యమంత్రిని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది.సీఎం ఫడణవీస్ క్రికెటర్ హిట్‌మ్యాన్‌కు బొకే ఇచ్చి స్వాగతం పలికారు. రోహిత్‌ను ఆయన శాలువాతో సత్కరించారు. తర్వాత కాసేపు ఇద్దరు సరదాగా మాట్లాడుకున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలను సీఎం ఫడణవీస్ తన అఫీషియల్ ఎక్స్ అకౌంట్‌లో పోస్ట్ చేశారు. ‘భారత క్రికెటర్ రోహిత్ శర్మను నా అధికారిక నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశాను. టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ఇచ్చిన సందర్భంగా అతడికి నా అభినందనలు. అలాగే ఫ్యూచర్ కెరీర్‌కు ఆల్ ది బెస్ట్’ అని ఫడణవీస్ రాసుకొచ్చారు.సీఎంతో రోహిత్ భేటీ అయిన ఫొటోలు సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అయ్యాయి. టెస్టుల్లోంచి రిటైర్ అయ్యాక వారంలోనే ముఖ్యమంత్రిని కలువడం వల్ల రోహిత్ రాజకీయంలోకి చేరబోతున్నాడా? అంటూ నెటిజన్లు చర్చించుకుంటున్నారు. అయితే అలాంటిది ఏమీ లేదని తెలుస్తోంది. ఈ భేటీలో కేవలం రోహిత్ ప్రొఫెషనల్ కెరీర్ గురించి మాట్లాడుకున్నట్లు సమాచారం.



# 2025 ఐపీఎల్ టైటిల్ ఆర్‌సీబీదే..

## టీమిండియా మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్

ఐపీఎల్ 2025 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) విజేతగా నిలుస్తుందని టీమిండియా మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ జోస్యం చెప్పాడు. ఈ సీజన్‌లో ఆ జట్టు అద్భుతంగా రాణిస్తుందని తెలిపాడు. భారత్-పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా ఐపీఎల్ 2025 సీజన్‌ను వాయిదా వేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య పరిస్థితులు చక్కబడటంతో శనివారం నుంచి ఐపీఎల్ పున:ప్రారంభం కానుంది.శనివారం జరిగే తొలి మ్యాచ్‌లో ఆర్‌సీబీ, కేకేఆర్ బెంగళూరు వేదికగా తలపడనున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సీజన్‌లో ఆర్‌సీబీ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకుంది. 11 మ్యాచ్‌ల్లో 8 విజయాలు సాధించి పాయింట్స్ టేబుల్‌లో రెండో స్థానంలో కొనసాగుతోంది. ఈ క్రమంలోనే ఆర్‌సీబీకి టైటిల్ గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, ఫ్యాన్స్, మాజీ క్రికెటర్లు కామెంట్ చేస్తున్నారు.తాజాగా ఆర్‌సీబీ ప్రదర్శన గురించి మాట్లాడిన మహమ్మద్ కైఫ్.. ఆ జట్టుపై ప్రశంసల జల్లు కురిపించాడు.య ‘ఆర్‌సీబీ ఈసారి చాలా అద్భుతంగా ఆడుతోంది. సమష్టిగా రాణిస్తోంది. గతంలో ఆర్‌సీబీ బ్యాటింగ్ విభాగంపైనే ఎక్కువగా ఆధారపడేది. కానీ ఈసారి బౌలర్లు కూడా అద్భుతంగా రాణిస్తున్నారు. రజత్ పటీదార్ తన బౌలర్లను అద్భుతంగా ఉపయోగించుకుంటున్నాడు. ప్రత్యర్థులను తక్కువ స్కోరుకే కట్టడి చేస్తున్నాడు.
కోహ్లీ ఎప్పటిలాగే బ్యాట్‌తో నిలకడగా రాణిస్తున్నాడు. కానీ ఈ సారి బౌలర్లు కూడా తమ వంతు ప్రదర్శన చేస్తూ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. టైటిల్ గెలవగలమనే నమ్మకాన్ని ఇచ్చారు. బౌలింగ్, బ్యాటింగ్ రెండింటిలోనూ సమతూకంగా ఉన్న జట్టుకే విజయం సాధించే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ఈ సీజన్‌లో ఆర్‌సీబీ విజేతగా నిలుస్తుందని నేను బలంగా నమ్ముతున్నాను.’అని కైఫ్ చెప్పుకొచ్చాడు.ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత ప్రజాదరణ పొందిన జట్లలో ఆర్‌సీబీ ఒకటి. స్టార్ ఆటగాళ్లతో కూడిన ఈ జట్టు.. ఇప్పటి వరకు ఒక్క టైటిల్ గెలవలేదు. 2009, 2011, 2016 సీజన్లలో ఫైనల్ చేరిన ఆ జట్టు తృటిలో టైటిల్ చేజార్చుకుంది. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక సార్లు ప్లే ఆఫ్స్ చేరిన మూడో జట్టుగాను ఆర్‌సీబీ చరిత్రకెక్కింది. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో 9 సార్లు ఆర్‌సీబీ ప్లే ఆఫ్స్ చేరింది. చెన్నై సూపర్ కింగ్స్ 12 సార్లు ప్లే ఆఫ్స్ చేరి టాప్‌లో ఉండగా.. ముంబై 10 సార్లు ప్లే ఆఫ్స్ చేరి ఆర్‌సీబీ కంటే ముందుంది. ఈ రెండు జట్లు ఐదేసి టైటిళ్లు సొంతం చేసుకున్నాయి.



## జూలై 4న విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' చిత్రం విడుదల

విజయ్ దేవరకొండ కథానాయకుడిగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'కింగ్‌డమ్'. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. మే 30వ తేదీన విడుదల కావాల్సిన ఈ చిత్రం, జూలై 4వ తేదీకి వాయిదా పడింది. ఈ విషయాన్ని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది.

"మా ప్రియమైన ప్రేక్షకులకు,మే 30న విడుదల కావాల్సిన మా 'కింగ్‌డమ్' సినిమాను జూలై 4న విడుదల చేయనున్నామని తెలియజేస్తున్నాము. ముందుగా అనుకున్నట్టుగా మే 30వ తేదీకే సినిమాని తీసుకురావాలని ఎంతగానో ప్రయత్నించాము. కానీ, మన దేశంలో ఇటీవల ఊహించని సంఘటనలు జరిగాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రమోషన్‌లు, వేడుకలు నిర్వహించడం కష్టతరమని భావించి, ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ నిర్ణయం 'కింగ్‌డమ్'కి మరిన్ని మెరుగులు దిద్ది, సాధ్యమైనంత ఉత్తమంగా మలచడానికి సహాయపడుతుందని మేము విశ్వసిస్తున్నాము. కాస్త ఆలస్యంగా వచ్చినా 'కింగ్‌డమ్' చిత్రం అభిమానులు, ప్రేక్షకుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఉంటుంది. జూలై 4న థియేటర్లలో అడుగుపెడుతున్న ఈ చిత్రం, మీ ప్రేమను పొందుతుందని ఆశిస్తున్నాము. విడుదల తేదీ మార్పు విషయంలో తమ మద్దతు ఇచ్చినందుకు దిల్ రాజు గారికి, నితిన్ గారికి మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము." అని చిత్ర బృందం పేర్కొంది.

విజయ్ దేవరకొండ తన కెరీర్‌లో అత్యంత శక్తివంతమైన పాత్రను పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాల్లో ఆయన కనిపించిన తీరు అందరినీ కట్టిపడేసింది. విజయ్ కి జోడిగా భాగ్యశ్రీ బోర్సే ఒక ఆసక్తికరమైన పాత్రలో కనిపించనున్నారు.

ప్రతిభగల దర్శకుడు గౌతమ్ తిన్ననూరి 'కింగ్‌డమ్' కోసం అద్భుతమైన కథను ఎంచుకున్నారు. ఆ అద్భుతమైన కథను, అంతే అద్భుతంగా తెరపైకి తీసుకొచ్చి ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించడానికి సిద్ధమవుతున్నారు. జోమోన్ టి. జాన్ మరియు గిరీష్ గంగాధరన్ ఛాయాగ్రహణం అత్యున్నత స్థాయిలో ఉండనుంది. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఈ చిత్ర ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.అనిరుధ్ రవిచందర్ సంగీతం సమకూరుస్తున్నారు. ఇప్పటికే విడుదలైన మొదటి గీతం 'హృదయం లోపల' ప్రేక్షకుల హృదయాలను గెలుచుకొని సినిమాపై అంచనాలను మరింత పెంచింది.శ్రీకరా స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్ఠాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. బాక్సాఫీస్ ను రూల్ చేయడానికి, జూలై 4న 'కింగ్‌డమ్' థియేటర్లలో అడుగుపెట్టనుంది.

## మర్డర్ మిస్టరీ-క్రైమ్ థ్రిల్లర్ 'మార్గన్'.. పాన్ ఇండియా వైడ్‌గా విడుదలకు సిద్ధం

ఫేమస్ నటుడు విజయ్ ఆంటోని నటిస్తున్న కొత్త సినిమా 'మార్గన్'. లియో జాన్ పాల్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని విజయ్ ఆంటోని ఫిలింస్ కార్పొరేషన్ నిర్మిస్తుండగా, మీరా విజయ్ ఆంటోని సగర్వంగా సమర్పిస్తున్నారు. మర్డర్ మిస్టరీ-క్రైమ్ థ్రిల్లర్



గా రాబోతున్న ఈ సినిమా నుంచి ఇప్పటికే రిలీజ్ చేసిన విజయ్ ఆంటోనీ ఫస్ట్‌లుక్ పోస్టర్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది.

ఈ సినిమా ద్వారా విజయ్ ఆంటోని మేనల్లుడు అజయ్ ధీషన్‌ను విలన్‌గా పరిచయం చేస్తుండటం విశేషం. యాక్షన్-ప్యాక్డ్ పోస్టర్‌ను చూస్తుంటే విజయ్ ఆంటోనీ, అజయ్ మధ్య భారీ యాక్షన్ సీక్వెన్స్‌లు ఉండేలా కనిపిస్తోంది. ఈ రెండు పాత్రలు తలపడే సీన్లు ప్రేక్షకులకు ఆడ్రినలిన్ రష్ ఇచ్చేలా ఉంది. ఇందులో సముద్రఖని, మహానటి శంకర్, ప్రితిక, బ్రిగిడా, వినోద్ సాగర్, అజయ్ ధీషన్, దీప్శిఖ, కలక్క పోవదు యారు అర్చన, కనిమొళి, అంతగారం నటరాజన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

కాగా, ఇప్పటికే మేజర్ పార్ట్ పనులు పూర్తి చేసుకున్న ఈ సినిమాను జూన్ 27న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ అధికారిక ప్రకటన చేశారు. ఈ మేరకు వదిలిన కొత్త పోస్టర్ సినిమాపై మరింత క్యూరియాసిటీ పెంచేస్తోంది. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే హృద్యమైన కుటుంబ చిత్రంగా రానున్న ఈ చిత్రానికి యువ.ఎస్ సినిమాటోగ్రఫర్‌గా, విజయ్ ఆంటోని స్వయంగా సంగీతం సమకూర్చుతుండగా.. రాజా.ఎ ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు.

## క్రికెటర్ తో ప్రేమలో తమన్నా!!

తమన్నా గురించి సౌత్ ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. తన అందం, అభినయంతో తనకంటూ ప్రత్యేక పేరు సంపాదించుకుంది. ఈ క్రమంలో గతంలో ఈ హీరోయిన్ గురించి వైరల్ అయిన ఒక వార్త ఇప్పుడు మరోసారి సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. సౌత్ ఇండియాలో అన్ని భాషల్లో నటించింది హీరోయిన్ తమన్నా. ఇక సౌత్ లోనే కాకుండా నార్త్ లో కూడా తనకంటూ మంచి పేరు సంపాదించుకుంది. ముఖ్యంగా తమిళ, తెలుగు ఇండస్ట్రీలో ఎంతోమంది అభిమానులను సంపాదించుకుంది ఈ



హీరోయిన్. ప్రస్తుతం సినిమాలతోనే కాకుండా డిజిటల్ శ్రీను ఏరియాలో కూడా వెబ్ సిరీస్ తో తన హవా కొనసాగిస్తుంది%ా%ఇక తమన్నా గత కొద్దిరోజులు నుంచి విజయవర్మతో ప్రేమలో ఉన్న సంగతి తెలిసిందే. వీరిద్దరూ తమ ప్రేమని అధికారికంగా వెల్లడించడమే కాకుండా ఎన్నో ఈవెంట్స్ లో కలిసి కనిపించి మీడియా ముందర హల్చల్ చేశారు. కానీ ఏమైందో ఏమో తెలియదు కానీ కొద్దిరోజుల నుంచి మాత్రం వీరిద్దరూ బ్రేకప్ అయ్యారు అనే వార్త తెగ వైరల్ అవుతుంది. అయితే తమన్నా గురించి రూమర్స్ కొట్టేమీ కాదు. గతంలో కూడా ఒక పెద్ద రూమర్ తెగ వైరల్ అయింది. అదేమిటి అంటే స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ.. తమన్నా అప్పట్లో ప్రేమించుకున్నారు అని తెగ వినిపించింది. అయితే వీరిద్దరూ కూడా ఈ విషయం గురించి ఎప్పుడూ అధికారికంగా వెల్లదించలేదు. ఇక ఆ తరువాత కొన్ని విభేదాలు వల్ల విరిపోయారని అప్పుడే విరాట్ కోహ్లీ అనుష్క శర్మతో ప్రేమలో పడి పెళ్లి చేసుకున్నారు అన్న వార్తలు వచ్చాయి.. టిల్లో నిజం ఎంతుందో తెలియదు కానీ ఈ మధ్య విరాట్ కోహ్లీ పేరు సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతున్న సమయంలో.. ఈ రూమర్ కూడా మరోసారి వినిపిస్తోంది.

## లెవన్' చూసిన ఆడియన్స్ స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చారు. ఇప్పటివరకూ ఏ థ్రిల్లర్ లో చూడని డిఫరెంట్ కాన్సెప్ట్ ఇందులో వుంది

### ట్విస్ట్ లు మైండ్ బ్లోయింగ్ గా వుంటాయి: హీరో నవీన్ చంద్ర

నవీన్ చంద్ర హీరోగా నటించిన బైలింగ్వల్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ ఎలెవెన్. సుందర్ సి వద్ద కలకలప్పు 2, వంద రాజవతాన్ వరువేన్, యాక్షన్ వంటి చిత్రాలకు అసోసియేట్ డైరెక్టర్‌గా పనిచేసిన లోకేశ్ అజ్ల్స్ దర్శకత్వం వహించారు. AR ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అజ్మల్ ఖాన్, రేయా హరి నిర్మించిన లెవెన్, విమర్శకుల ప్రశంసలు పొందిన సిలా నేరంగలిల్ సిలా మణిధర్గల్, సెంబి చిత్రాల విజయం తర్వాత వారి మూడవ వెంచర్. ఈ చిత్రం ఈ వేసవిలో అద్భుతమైన సినిమా ఎక్స్ పీరియన్స్ ని అందించడానికి సిద్ధంగా ఉంది. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. రుచిర ఎంటర్టైన్మెంట్స్ ప్రముఖ డిస్ట్రిబ్యూటర్ ఎన్ సుధాకర్ రెడ్డి ఈ సినిమా థియేట్రికల్ హక్కులను సొంతం చేసుకున్నారు. మే 16న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో నవీన్ చంద్ర విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**సినిమాకి లెవన్ అనే టైటిల్ పెట్టడానికి కారణం?**

-అది కథ నుంచి వచ్చిన టైటిల్. సినిమా చూసినప్పుడు మీకే తెలుస్తుంది. సినిమాపై చాలా కాన్ఫిడెంట్ గా వున్నాను. తమిళ్ లో షోస్ జరిగాయి. యునానిమస్ గా సూపర్ రెస్పాన్స్. చూసిన ఆడియన్స్ స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చారు. మేము అనుకున్న ట్విస్ట్ లు, టర్న్స్, అడ్రినల్ రష్ మూమెంట్స్ ప్రేక్షకులని ఎక్సయిట్ చేశాయి. ఆడియన్స్ రెస్పాన్స్ పట్ల చాలా హ్యాపీగా వున్నాను. చాలా సంవత్సరాల తర్వాత మంచి థియేట్రికల్ ఎక్స్ పీరియన్స్ దొరికింది.

**ఈ థ్రిల్లర్ ఎంత కొత్తగా వుండబోతోంది?**

-ఇప్పటివరకూ ఏ థ్రిల్లర్ లో రాని ఒక డిఫరెంట్ ఎమోషనల్ కాన్సెప్ట్ ఈ సినిమాలో వుంది. ఆడియన్స్ కి చాలా కొత్త ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది. ఇందులో ప్రతిదానికి లాజిక్ వుంటుంది. ఇందులో ట్విస్ట్ లని ముందుగా డీకోడ్ చేయడం కష్టం.

**స్క్రీన్ ప్లే ఎలా వుండబోతోంది? డైరెక్టర్ లోకేష్ గురించి ?**

-మంచి రైటింగ్ బలం వున్న సినిమా. తెలుగు తమిళ్ రెండు భాషల్లో సినిమా చేయడానికి దాదాపు ఆరు నెలలు సినిమా ప్రీప్రొడక్షన్ చేశాం. లెవన్ చూస్తున్నపుడు విజువల్ గా ఓ కమర్షియల్ సినిమా చూస్తున్న ఫీలింగ్ కలిగిస్తుంది. నిర్మాతలు చాలా ఖర్చు చేశారు. ఇది డైరెక్టర్, టెక్నికల్ ఫిల్మ్. లోకేష్ సినిమాని చాలా అద్భుతంగా తీశాడు. సినిమా చూసిన వారంతా డైరెక్టర్ గురించి, రైటింగ్ గురించి ప్రత్యేకంగా చెబుతున్నారు. ఈ సినిమా ఫస్ట్ హాఫ్ ఎంగేజ్ చేస్తుంది. సెకండ్ హాఫ్ మైండ్ బ్లోయింగ్ గా వుంటుంది.

**రెండు భాషల్లో సినిమాని షూట్ చేశారా?**

-అవును. రెండు భాషల్లో డిఫరెంట్ డిఫరెంట్ షాట్స్ తీశాం. స్క్రిప్ట్ ని కూడా ట్రాన్స్ లేట్ చేయలేదు. తెలుగు నుంచి ప్రత్యేకంగా రైటర్ తో రాయించి తెలుగు స్క్రిప్ట్ తో షూట్ చేశాం. నిర్మాతలు ఎక్కడ రాజీపడకుండా ఖర్చు చేశారు.

-తెలుగు తమిళ్ బైలింగ్వల్ చేయడం ఇప్పుడు అడ్వాంటేజ్ గానే భావిస్తున్నాను. ఈ సినిమాకి తమిళ్ డబ్బింగ్ నేనే చెప్పాను. నాకు ఎనిమిది



భాషలు వచ్చు. నా అన్ని సినిమాలకి ప్రతి భాషలో నేనే డబ్బింగ్ చెప్పడానికి ప్రాధాన్యత ఇస్తుంటాను.

**ఒక క్యారెక్టర్ నుంచి బయటికి రావడానికి ఎలాంటి ప్రాక్టీస్ చేస్తుంటారు?**

-బిగినింగ్ డేస్ లో ఒక క్యారెక్టర్ నుంచి బయటపడటం నాకూ కొంచెం సమస్యగానే వుండేది. షూటింగ్ తర్వాత కూడా ఆ క్యారెక్టర్ ని ఇంటి వరకూ తీసుకెళ్ళే వాడిని. అయితే పెళ్లి తర్వాత దాన్ని మెల్లమెల్లగా మానుకున్నాను. షూటింగ్ లో ఉన్నంత వరకే డైరెక్టర్ డిజైన్ చేసే క్యారెక్టర్ లో వుంటాను. తర్వాత స్విచ్ అఫ్ చేసేస్తాను.

**మాస్ జాతర లో మీ క్యారెక్టర్ ఎలా వుండబోతోంది?**

-రవితేజ గారికి విలన్ గా చేయాలని సితార నుంచి కాల్ వచ్చింది. రిఫర్ చేసింది కూడా రవితేజ గారే. అరవింద్ సమేతలో నా క్యారెక్టర్ ని ఎలా యూనిక్ గా ఫీల్ అయ్యారో.. అంతే యూనిక్ గా ఈ సినిమాలో వుంటుంది. నా లుక్ కూడా చాలా వెరైటీగా వుంటుంది.

-నా ప్రతి సినిమాకి పది మంది ఆడియన్స్ అయినా పెరగాలనే ఉద్దేశంతో అన్ని రకాల పాత్రలు చేస్తున్నాను.

**కరుణ్ కుమార్ తో చేస్తున్న సినిమా గురించి?**

హానీ అనే సినిమా జరుగుతోంది. చాలా డార్క్ సినిమా అది. చాలా కొత్తగా వుంటుంది.

-అలాగే కాళీ అనే యాక్షన్ సినిమా చేస్తున్నాను. అలాగే తమిళ్ లో ఓ సినిమా జరుగుతోంది. అలాగే హరి అనే దర్శకుడితో ఓ సినిమా చేస్తున్నాను. అది కామెడీ ఫిలిం. ఫస్ట్ టైం కామెడీ చేయడం చాలా మంచి ఎక్స్ పీరియన్స్.

## 'వర్జిన్ బాయ్స్ టీజర్ ': యూత్‌ఫుల్ రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్!

'వర్జిన్ బాయ్స్' టీజర్ రిలీజై, యూత్‌లో హాట్ టాపిక్‌గా మారింది! గీతానంద్, మిత్రా శర్మ హీరో హీరోయిన్లుగా, శ్రీహాన్, రోనీత్, జెన్నిఫర్, అన్షుల, సుజిత్ కుమార్, అభిలాష్‌లతో రూపొందిన ఈ రొమాంటిక్ కామెడీ, దయానంద్ దర్శకత్వంలో రాజా దరపునేని నిర్మాణంలో రాజ్‌గురు ఫిల్మ్స్ బ్యానర్‌పై తెరకెక్కింది.

తాజాగా విడుదల అయిన టీజర్‌లో యూత్‌ఫుల్ వైబ్స్, కలర్‌ఫుల్ విజువల్స్ ఆకట్టుకుంటున్నాయి.స్మరణ్ సాయి సంగీతం టీజర్‌కు జోష్‌ని జోడించగా, వెంకట ప్రసాద్ సినిమాటోగ్రఫీ ఫ్రెష్‌గా, ఎనర్జిటిక్‌గా కనిపిస్తోంది. మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటింగ్ టీజర్‌ను క్రిస్పీగా మలిచింది. టీజర్‌లో గీతానంద్, మిత్రా శర్మ కెమిస్ట్రీ ఆకట్టుకుంటుంది. హాస్యం, రొమాన్స్, ఎమోషన్స్‌తో కూడిన ఈ కథ, ఆధునిక రిలేషన్‌షిప్స్‌ను తమదైన స్టైల్‌లో చూపించనుందని



తెలుస్తోంది. బిగ్ బాస్ ఫేమ్ శ్రీహాన్ క్యారెక్టర్ & కామెడీ టైమింగ్ కి రెస్పాన్స్ బాగా వస్తుంది. చిత్రంలో శ్రీహాన్ నుండి మరింత కామెడీని ఆశించవచ్చు అనిపిస్తుంది. టీజర్‌లోని డైలాగ్స్, సీన్స్ ఫన్ ఎలిమెంట్స్‌ను హైలైట్ చేస్తున్నాయి. ఈ సమ్మర్‌లో 'వర్జిన్ బాయ్స్' యూత్‌ను థియేటర్స్‌కు రప్పించే ఫుల్ ఎంటర్‌టైనర్‌గా కనిపిస్తోంది. ఈ సినిమా కచ్చితంగా యూత్ కి బాగా కనెక్ట్ అవుతుందని మేకర్స్ భావిస్తున్నారు.

నిర్మాత రాజా దరపునేని మాట్లాడుతూ.. "ఈ సినిమా యూత్ కి కనెక్ట్ అయ్యేలా తీర్చిదిద్దాం అన్నారు. గతంలో ఎన్నో మంచి యూత్ ఫుల్ ఎంటర్టైనర్ లు వచ్చాయి. కానీ వాటిని మైమరిపించేలా ఈ సినిమా ఉంటుందని అన్నారు. రొటీన్ కి భిన్నంగా ఈ సినిమా ఉంటుందన్నారు.ఈ సినిమా కచ్చితంగా యూత్ కి బాగా కనెక్ట్ అవుతుందని భావిస్తున్నాను" అన్నారు.

## ZEE5లో రికార్డులు బద్దలు కొట్టిన 'అయ్యనా మానే' వెబ్ సిరీస్.. మే 16 నుంచి తెలుగులో స్ట్రీమింగ్

ZEE5 కన్నడ ఒరిజినల్ సిరీస్ 'అయ్యనా మానే' రికార్డుల్ని క్రియేట్ చేసింది. IMDbలో 8.6 రేటింగ్‌తో ఈ వెబ్ సిరీస్ దూసుకుపోతోంది. కుషీ రవి, అక్షయ నాయక్, మానసి సుధీర్ ప్రధాన పాత్రలుగా రమేష్ ఇందిర దర్శకత్వంలో ఈ వెబ్ సిరీస్ రూపొందింది. కన్నడ, హిందీ, తమిళ భాషలలో ఇప్పటికే భారీ విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ గ్రిప్పింగ్ ఫ్యామిలీ థ్రిల్లర్ ఇప్పుడు మే 16, 2025న తెలుగులో విడుదల కానుంది. దీంతో దక్షిణ భారతదేశం అంతటా 'అయ్యనా మానే' పరిధిని మరింత విస్తృతం కానుంది.

చిక్ మంగళూర్ నేపథ్యంలో ఈ కథ సాగుతుంది. ముగ్గురు కోడళ్ల రహస్య మరణాల చుట్టూ ఈ కథనం తిరుగుతుంది. ప్రతి మరణం కల దేవత కొండయ్యకు సంబంధించిన శాపం వల్లే జరుగుతుందని నమ్ముతుంటారు. జాజీ (ఖుషీ రవి) కుటుంబంలోకి ప్రవేశించినప్పుడు తన ప్రాణాలను బలిగొంటుందని ఇట్టే గ్రహిస్తుంది. నమ్మకమైన



పనిమనిషి తాయవ్వ, సిన్సియర్ ఆఫీసర్ మహేశ్ మద్దతుతో ఇంటి రహస్యాలను బయటకు తీసుకు వస్తూ ఉంటుంది. సస్పెన్స్, థ్రిల్లర్, ఫ్యామిలీ అంశాలతో తెరకెక్కించిన ఈ కథ ఓటీటీలో అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది. ఖుషీ రవి మాట్లాడుతూ .. ''అయ్యనా మానే'లో భాగం కావడం ఆనందంగా ఉంది. నా పాత్ర సవాలుతో కూడుకుని ఉంటుంది. ఇలాంటి కన్నడ కథలను ప్రాముఖ్యతను కల్పించిన ZEE5, శ్రుతి నాయుడు ప్రొడక్షన్స్‌కి కృతజ్ఞతలు తెలుపుతున్నాను.ఆడియెన్స్ మా వెబ్ సిరీస్ మీద, నా పాత్ర మీద కురిపిస్తున్న ప్రేమను చూస్తే ఎంతో సంతోషంగా ఉంటుంది. ఈ వెబ్ సిరీస్ ఇప్పుడు తెలుగులోకి రాబోతోంది. ఇది నాకు ఎంతో ఆనందం కలిగించే విషయం. ఇప్పుడు సౌత్ అంతటా కూడా మా సిరీస్ సత్తాను చాటుకుంటుంది' అని అన్నారు.

## ఓటీటీలోకి హిట్ 3..

యువ హీరో నాని లీడ్ రోల్‌లో నటించిన తాజా చిత్రం హిట్-3: ది థర్డ్ కేస్ థియేటర్లలో ఘన విజయం సాధించడంతో ఇప్పుడు ఈ సినిమా ఓటీటీ రిలీజ్‌పై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. హిట్ సిరీస్‌లో మూడో భాగంగా విడుదలైన ఈ సినిమాకు శైలేష్ కొలను దర్శకత్వం వహించారు. వాల్‌పోస్టర్ సినిమా, యూనానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లపై ప్రశాంతి త్రిపిర్నేని, నానిలు ఈ చిత్రాన్ని నిర్మించారు. రిలీజ్‌కి ముందే టీజర్స్, పోస్టర్లు, ట్రైలర్ ద్వారా భారీ అంచనాలు ఏర్పడిన ఈ సినిమా, మే 1న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలైంది. విడుదలైన తొలి షో నుంచే బ్లాక్ బస్టర్ టాక్‌తో దూసుకెళ్తున్న ఈ మూవీ, బాక్సాఫీస్ వద్ద 100 కోట్లకు పైగా వసూళు సాధించింది. కొంతమంది విమర్శకులు సినిమాలో రక్తపాతం, హింస అధికంగా ఉన్నట్లు వ్యాఖ్యానించినప్పటికీ, నాని క్రేజ్ వల్ల ప్రేక్షకులు సినిమాను ఆదరిస్తున్నారు. ప్రస్తుతం చాలా థియేటర్లలో ఈ సినిమాకు హౌస్‌ఫుల్ కలెక్షన్లు వస్తుండటంతో చిత్ర బృందం ఇటీవలే సక్సెస్ మీట్ నిర్వహించింది.ఇక ఈ సినిమా ఓటీటీలో ఎప్పుడెప్పుడు వస్తుందా అని సినీ ప్రేమికులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## 23 లాంటి సినిమా తీయడం ఫిల్మ్ మేకర్ గా వెరీ ఛాలెంజింగ్. సినిమా టార్గెట్ ఆడియన్స్ కి రీచ్ అవుతుందనే నమ్మకం వుంది: డైరెక్టర్ రాజ్ ఆర్

**మల్లేశం, 8 A.M. మెట్రో చిత్రాలతో ప్రశంసలు పొందిన దర్శకుడు రాజ్ ఆర్ నిజమైన సంఘటనల నుంచి ప్రేరణ పొందిన మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్ "23" తో వస్తున్నారు. స్టూడియో 99 నిర్మించిన ఈ చిత్రంలో తేజ, తన్మయి ప్రధాన పాత్రలు పోషించారు. వెంకట్ సిద్దారెడ్డి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ ఇప్పటికే సంచలనం సృష్టించింది. ఈ సినిమాని స్పిరిట్ మీడియా డిస్ట్రిబ్యూషన్ చేస్తుంది. సినిమా మే 16న గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు రాజ్ ఆర్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.**

**23 లాంటి కథతోనే ఎందుకు రావాలని పించింది?**

-ఇది కోఇన్సిడెంట్లుగా జరిగింది. ప్లాన్ చేసుకున్నది కాదు. 8 A.M. Metro తర్వాత బ్రేక్ తీసుకుందామని అనుకున్నాను. ఒక జర్నలిస్ట్ ఫ్రెండ్ ని కలిసినప్పుడు ఆయన చిలకలూరిపేట ఇన్సిడెంట్ గురించి చెప్పారు. ఆ సంఘటన గురించి నాకు తెలుసు. అప్పుడు నాకు 19 ఏళ్ళు. అయితే ఆ సంఘటన ఆ ఘటన గురించి ఇప్పుడు విన్న తర్వాత అందులో చాలా కథలు కనిపించాయి . అయితే చేసిన తప్పుని అప్పుడు సమర్థించడం లేదు సినిమాలో కూడా సమర్థించలేదు. కానీ అది సినిమా ఫార్మెట్ కి పనికొచ్చే కథ కాదని పించింది. అదే రాత్రి ఫ్రెండ్ కాల్ చేసి చుండూరు ఘటన గురించి చెప్పాడు. ఆ ఇన్సిడెంట్ లో కూడా సినిమాకి పనికొచ్చే కథ లేదు. అయితే ఈ రెండు కథలని కాంట్రాస్ట్ చేసి చూస్తే సినిమాకి పనికొచ్చే కథ కనిపించింది. ఈ రెండు కథలతో పాటు జూబ్లీ హిల్స్ స్టోరీ కూడా ఉంటుంది. అలాగే అమ్మాయి అబ్బాయి ప్రేమ కథ చాలా కీలకం. ఇది



చాలా సెన్సిటివ్ టాపిక్. తెలిసి చేసిన తెలియక చేసిన తప్పు తప్పే. ఆ ఘటనల వల్ల ఎన్నో జీవితాలు నాశనం అయిపోయే. చాలా కుటుంబాలు రోడ్డున పడ్డాయి.

**ఇందులో రియల్ లైఫ్ ఇన్సిడెంట్ లో ఉన్న వ్యక్తి నటించాడు కదా.. ఆయనలో ఎలాంటి మార్పు గమనించారు?**

-19 ఏళ్ల వ్యక్తికున్న ఆలోచనలు 35 ఏళ్లప్పుడు ఉండవు. మనిషి ఆలోచనలు అతను తీసుకునే నిర్ణయాలు ఎప్పుడు కూడా వయసుకు తగ్గట్టు మారుతూ ఉంటాయి. దీని వెనుక న్యూరో సైన్స్ ఉంటుంది. ఒకప్పుడు ఒఅక్తి కరెక్ట్ అని అనుకున్న వ్యక్తి ఒక 20 ఏళ్ల తర్వాత రాంగ్ అని అనిపించొచ్చు. చేసిన తప్పులపై పశ్చాత్తాపం ఉంటుంది.

**మీ గత సినిమాలు ఆహ్లాదకరంగా ఉంటాయి కదా.. ఇలాంటి సినిమా తీయడం వెనక కారణం ?**

-నేను ప్రతి కథని ఏదో ఐడెంటిపై చేసుకుని చేసిందే. మల్లేశం కథ కూడా నేను అలా ఐడెంటిపై చేసుకునే తీశాను. అయితే ఆ సినిమాని అంతమంది ఆడియన్స్ చూస్తారని నేను అనుకోలేదు. మనిషి ఫెయిల్ అయిన పరవాలేదు అనుకుని తీసిన సినిమా.

-కోవిడ్ తర్వాత అందరం కూడా మెంటల్ హెల్త్ కి గురయ్యాము.8 A.M. Metro కథ అలా వచ్చినదే. 23 సినిమా తీయడానికి కారణం నేను ఓ ఏజ్ లో కొన్ని తప్పులు చేశాను. ఇప్పటికీ కొన్ని గుచ్చుకుంటాయి. ఈ సినిమా టార్గెట్ ఆడియన్స్ కి రీచ్ అయితే హ్యాపీ.

**ఈ సంఘటనలన్నీ చాలా డీప్ సబ్జెక్టు కదా.. దాన్ని సినిమాగా చెప్పినప్పుడు ఎలా అనిపించింది?**

-నిజానికి ఇది చాలా టఫ్ సబ్జెక్టు. ప్రొడక్షన్ పరంగా రైటింగ్ పరంగా అన్నిటి పరంగా ఇది చాలా టఫ్. ఇలాంటి సబ్జెక్టు తీయడం వెరీ చాలెంజింగ్. ఇన్ని లొకేషన్స్ ఇన్ని టైం ఫ్రేమ్స్ లో రాయడం దాన్ని తీయడం దాన్ని అర్థం చేసేలా చూపించడం కూడా చాలా కష్టం. ఏకగ్రతతో చూడాల్సిన సినిమా ఇది. ఆడియన్స్ కాస్త కాన్సెంట్రేట్ చేసి చూడాలి.

**ఈ కథలో ఎలాంటి విషయాలు చర్చించారు?**

-ఇందులో మల్టిపుల్ థీమ్స్ ఉన్నాయి. అబ్బాయి అమ్మాయి లవ్ స్టోరీ 90%. ఇది స్టార్ట్ కాకముందు చుండూరు ఘటన తర్వాత జూబ్లీహిల్స్ ఘటన చూపించడం జరుగుతుంది. అయితే ఒకరికి తక్కువ శిక్ష ఎందుకు పడింది? ఒకరికి ఎక్కువ శిక్ష ఎందుకు పడింది అనేది చర్చించడం మరో థీమ్.

**నటీనటులు గురించి?**

-నిజానికి ఒక 10 ఏళ్ళు యాక్టింగ్ చేస్తే గాని ఇలాంటి రోల్స్ చేయలేరు. ఇలాంటి రూల్స్ వాళ్లకు దొరకడం లాటరీ టికెట్ అనుకోవాలి. మొదట నాకు కూడా నమ్మకం లేదు. అయితే ఫస్ట్ ఒక షెడ్యూల్ చేసి చూద్దామని భావించాను. సరిగ్గా వస్తే సినిమా చేస్తాను లేకపోతే ఆపేస్తానని ముందే చెప్పాను. అయితే నటీనటులంతా చాలా అద్భుతంగా చేశారు. అందరూ కూడా పాత్రలకు జీవం పోశారు.

**ఈ సినిమాకి సెన్సార్ కష్టాలు ఎదుర్కొన్నారా ?**

-ఒక్కటి కాదు చాలా కష్టాలు వచ్చాయి. చాలామంది ఈ సమయానికి ఈ కథ రెలవెంట్ కాదు కదా అంటారు. ఒక తప్పు జరిగితే ఒక వ్యక్తికి 24 గంటల్లో బెయిల్ వస్తుంది. అదే తప్పు చేసిన మరొకరికి రెండేళ్ళకి కూడా రాదు. ఈ సమస్య ఇప్పటికీ రెలెమెంట్ గా ఉంటుంది కదా.

-ఒక విషయాన్ని ఎంత సెన్సిటివ్ గా చెప్పాలో ఒక ఫిలిం మేకర్ గా నాకు క్లారిటీ ఉంటుంది.ఈ సినిమా వైలెన్స్ కి ఎగ్రెస్ట్ చేసింది. సెన్సార్ విషయంలో కొన్ని ఇబ్బందులుఎదుర్కొన్నాం. కొన్ని సినిమాల్లో స్వేచ్ఛగా వదిలేసిన సీన్స్, పదాల్ని ఇంకొక సినిమాల్లో సెన్సార్ చేయమని చెప్తారు. ఒక చట్టం ఒకలా ఉన్నప్పుడు అన్ని సినిమాలు కి ఒకలాగా వర్తించాలి. కానీ అలా జరగటం లేదు. దీన్ని ఎవరో ఒకరు క్వశ్చన్ చేయాలి. అలాంటి ఒక ప్రశ్నని రేకెత్తించే సినిమానే ఇది.


Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southinditimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756